# ఈ ఏడాది కేసీఆర్‌కు అనుకూలం..

## రేవంత్ రెడ్డికి పదవీగండాలు ఎక్కువ..



**హైదరాబాద్, (నినాదం):** ఈ ఏడాది రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీఆర్ఎస్‌దే విజయమని పంచాంగకర్త శ్రీ రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు. కేసీఆర్‌కు ఈ ఏడాది సానుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ ఉగాది వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా రాజేశ్వర సిద్ధాంతి పంచాంగ శ్రవణం చేశారు.

కుజుడు నీచ స్థానంలో ఉన్నాడు కాబట్టి ఈ ఏడాది రైతులను పట్టించుకునే స్థితి ఉండదు. ప్రభుత్వం ప్రకటించిన పథకాలు నామమాత్రంగానే ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంది. కుజుడు వ్యయ స్థానంలో స్తంభింపడి ఉన్నాడో.. కొద్దిరోజుల తర్వాత పోలీసు వ్యవస్థకు అధికారాలు ఎక్కువయ్యే అవకాశం ఉంది. ఈ ఏడాది చివరి వరకు కూడా ప్రభుత్వం చెప్పుచేతుల్లోనే అధికార దుర్వినయోగం అవుతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు జాగ్రత్తగా ఉండాలి.. కొత్త పెట్టుబడులు పెట్టకూడదు. సంవత్సరాంతంలో కొంత మెరుగుపడే అవకాశం ఉంటుంది.' అని రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ది కర్కాటక రాశి అని రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు. ఈ రాశికి ఆదాయం 8, వ్యయం 2, రాజపూజ్యం 7, అవమానం 3 ఉందన్నారు. ఆశ్లేష నక్షత్రం, కర్కాటక రాశిలో కేసీఆర్ జన్మించారని.. మేష లగ్నం, బృహస్పతి ద్వితీయ స్థానంలో, శనైశ్చరుడు ఉచ్ఛ స్థానంలో ఉన్నాడని చెప్పారు. బృహస్పతి వ్యయంలో ఉన్నప్పటికీ అష్టమ స్థానంలో ఉన్న శనైశ్చరుడి ఇబ్బంది పోతుందని అన్నారు. ఫలితంగా కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ ఏడాది మళ్లీ ముఖ్యమంత్రిగా పట్టం పట్టడానికి అవకాశం ఉందని అన్నారు.

బీఆర్ఎస్ పార్టీది ధనుస్సు రాశి అని చెప్పారు. ఈ ఏడాది పార్టీపై మీడియా దుష్ప్రచారం చేసే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి బీఆర్ఎస్ పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. బృహస్పతి సప్తమి స్థితిలో ఉన్నాడు కాబట్టి.. వార్డు మెంబర్ నుంచి ఎమ్మెల్యే, ఎంపీ స్థాయి వరకు ఏ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ పార్టీదే విజయమని స్పష్టం చేశారు. కానీ రాజులు ఎన్నికలు పెట్టేందుకు ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నాయన్నారు. వారి రాజ్యాధికారం కాపాడుకునేందుకే తాపత్రయ పడాల్సి వస్తుందన్నారు. కోర్టులు ముందుకొచ్చి మొట్టికాయలు వేస్తేనే ఎన్నికలు పెట్టే పరిస్థితి వస్తుందని చెప్పారు. కాబట్టి ఈ ఏడాదిలో వీలైనంత ఎక్కువగా ఎన్నికలు వాయిదా పడే అవకాశం ఉందని తెలిపారు.

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిది కన్యా రాశి అని చెప్పారు. ఈ రాశికి ఆదాయం 14, వ్యయం 2 రాజపూజ్యం 6, అవమానం 6గా ఉంటుందని తెలిపారు. అయితే ఇన్ని రోజులు మంచి స్థితిలో ఉన్న బృహస్పతి మే 14 రోజున స్థాన చలనం చెందుతాడని చెప్పారు. అప్పటి నుంచి పదవీగండాలు ఎక్కువయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.

## 50 మంది మావోలు లొంగుబాటు

వీరంతా గంగలూరు, బీజాపూర్ జిల్లాలో బాసగూడ పోలీస్ స్టేషన్ లిమిట్స్ పని చేస్తున్నారని అంటున్నారు. మావోయిస్టులకు కంచు కోటగా ఉన్న ఈ ప్రాంతంలో 50 మంది లొంగిపోవడం ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లైందని చెబుతున్నారు. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టు పార్టీని కూకటివేళ్లతో సహా పెకలించి వేస్తామని హెూంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఇందులో భాగంగా ఆపరేషన్ 'కగర్' ను తెరపైకితీసుకొచ్చారు. మావోయిస్టు ఏరివేతను కొనసాగించారు. గత ఏడాదిలో ప్రారంభమైన 'కగర్' ఆపరేషన్.. ఒరిస్సా ఎన్‌కౌంటర్‌తోనే భారీ విజయాన్ని సాధించింది. అటు ఛత్తీస్‌గడ్‌లోనూ మావోయిస్టులపై ఉక్కుపాదం మోపారు. ప్రస్తుతం వేసవి కాలం కావడం, నీటి సమస్య ఉండటంతోమావోయిస్టులను ట్రాక్ చేయడం చాలా ఈజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకే వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. భద్రతా దళాల ఎన్‌కౌంటర్లలో వరుసగా 30,20,15 మంది మావోయిస్టులు పిట్లల్లా రాలిపోతున్నారు. ఈ నేపథ్యంలో భారీగా మావోయిస్టులు లొంగిపోవడం చర్చగా మారింది.

### ఆయిల్ పామ్ రైతులకు

## మరో శుభవార్త..

### మంత్రి తుమ్మల కీలక ప్రకటన



ఖమ్మం: ఖమ్మం జిల్లాలో తొలి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ స్థాపనకు అడుగులు పడ్డాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం నాడు వేంసూర్ మండలం కల్లూరు గూడెంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పాల్గొన్నారు. ఆయిల్ పామ్ రైతులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. మంచి పనులు మొదలు పెట్టినపుడు ఆటంకాలు ఉంటాయని చెప్పారు. దశాబ్దాల వేంసూరు సాగు నీటి కలను సాకారం చేసేలా ఎన్టీఆర్ కాలువ పూర్తి చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

సాగర్ ఆయకట్టు స్థిరీకరణ కోసం రాజీవ్ కెనాల్ ప్రతిపాదన చేయగానే సీఎం రేవంత్‌రెడ్డిని అడగ్గానే ఆమోదం తెలిపారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. కొందరు అడ్డుపడ్డా సీఎం రేవంత్ పెద్ద మనస్సుతో నిధులు మంజూరు చేశారనీ తెలిపారు. భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులతో తన జీవితం ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి, ప్రజా సేవ కోసమేనని ఉద్ఘాటించారు. గత కేసీఆర్ ప్రభుత్వం అప్పులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉందని అన్నారు. రైతు రుణమాఫీ రైతు భరోసాతో సీఎం రేవంత్ చరిత్రలో నిలిచారని అన్నారు. తెలంగాణ పచ్చగా మారాలంటే ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేపట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు.

తెలంగాణ రైతాంగం తలరాత ఆయిల్ పామ్ సాగుతో మారబోతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాబోయే పదేళ్లలో ఇరవై లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుతో గ్రీన్ తెలంగాణగా మారనుందని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలు చీడ పీడలు లేకుండా తక్కువ ఖర్చుతో దీర్ఘ కాలిక లాభాలు తెచ్చే పంట ఆయిల్ పామ్ అని వివరించారు. ఆయిల్ పామ్ సాగులో సత్తుపల్లి తెలంగాణకే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ప్రైవేట్ కంపెనీలను నమ్మి రైతులు నట్టేట మునగొద్దని సూచించారు. ఆయిల్ ఫెడ్ ఉంటేనే పామాయిల్ సాగు రైతులకు భరోసా ఉంటుందని చెప్పారు. త్వరలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి ఆయిల్ పామ్ సాగుకు మినిమం గ్యారంటీ ప్రైస్ ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు రైతు కుటుంబాలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. సత్తుపల్లి నియోజక వర్గంలో గోదావరి జలాలతో పాటు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీతో ప్రగతి బాటలు పయనిస్తోందని అన్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

## నా మీద ఎన్నో కుట్రలు జరిగాయి



**హైదరాబాద్, (నినాదం):** తాను విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పటి నుంచి తనపై ఎన్నో కుట్రలు జరిగాయని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి తెలిపారు. తన జీవితంలో జరిగిన అంశాలనే ఈ సినిమాలో చూపిస్తున్నామన్నారు. శ్రీ విశ్వమస నామ ఉగాది పర్వదినం పురస్కరించుకొని బంజారాహిల్స్‌లోని నందినగర్‌లో ఆయన తన మూవీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం తూర్పు జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. తన రాజకీయ జీవిత కథను తానే రాసుకున్నానన్నారు. ఎవరో రాసిన కథల్లో హీరోలు నటిస్తారని.. పోలీసులను కొట్టినట్లు, వాళ్లతో ఫైట్ చేసినట్లు నటిస్తారని ఆయన వివరించారు.కానీ తన నిజ జీవితంలో ఇవన్నీ తాను చేశానని గుర్తు చేసుకున్నారు. ఈ సినిమాలో తన జీవితంలో కొన్ని సంఘటనలు వేరే వాళ్లతో చేస్తూ.. తాను కూడా రోల్ ప్లే చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సినిమా కార్యాలయమే ఇకపై తన అడ్డా అని స్పష్టం చేశారు. రాజకీయాల్లో తాను పోషించిన పాత్ర.. సక్సెస్ ఫుల్ ప్రయాణం సినిమాలోనూ అదే విధంగా ఉంటుందన్నారు. ఇది తన ఒరిజినల్ క్యారెక్టర్ అని ఆయన స్పష్టం చేశారు. పోలీసులను కొట్టినట్లు హీరోలు నటిస్తారని.. కానీ తనవి ఒరిజినల్‌గా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థి నేతగా, కౌన్సిలర్‌గా, మున్సిపల్ ఛైర్మన్‌గా తాను ఎదురుకొన్న కష్టాలు, బాధలు ఇవన్నీ చూపించనున్నారని తెలిపారు. తన రాజకీయ జీవిత కథను తానే రాసుకున్నానన్నారు. స్టోరీ, స్క్రీన్ ప్లే, డైరెక్టన్ అన్నీ తానే రాసుకున్నానని చెప్పారు.అయితే ఓ ఫంక్షన్‌లో ఈ సినిమా డైరెక్టర్ రామానుజం తనను కలిశాడని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. తాను కొన్ని సంవత్సరాల క్రితం ఒక కథను రాసుకున్నానని.. అందులో మీ పాత్ర ఉండాలనుకుంటున్నానని పేర్కొన్నాడని తెలిపారు. డైరెక్టర్ రామానుజం చెప్పిన పాత్ర తన నిజ జీవితానికి దగ్గరగా ఉండటంతో ఈ సినిమాలో నటించేందుకు ఒప్పుకున్నానన్నారు. ఈ సందర్భంగా ఆయన చూపించిన తన పోస్టర్ తనను అట్రాక్ట్ చేసిందని.. అప్పుడే ఈ సినిమా చేయాలని నిర్ణయం తీసుకున్నానని ఆయన వివరించారు. ఈ చిత్రానికి మూల కారకుడు డైరెక్టర్ రామానుజమని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి స్పష్టం చేశారు. జగ్గారెడ్డి ఏ వార్ ఆఫ్ లవ్ పేరుతో తెరకెక్కుతోన్న చిత్రంలో ఆయన నటిస్తున్న సంగతి తెలిసిందే.

## శ్రీమంతులే కాదు..పేదలు తినాలి

### ఉగాదిన ఈ పథకం ప్రారంభించడం సంతోషంగా ఉంది...

కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం అని ఆయన ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలోనే కూలిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.శకునం చెప్పే బల్లి.. కుడితిలో పడి చచ్చినట్లుగా బీఆర్ఎస్ పార్టీ నేతల పరిస్థితి ఉందని ఆయన విమర్శించారు. సన్న బియ్యం ఎలా ఇస్తారని వారు శాపనార్థాలు పెడుతున్నారన్నారు. కానీ తమ సంకల్పబలం చాలా గొప్పదని ఆయన పేర్కొన్నారు. అర్హులైన అందరికి ఈ సన్నబియ్యం పథకాన్ని అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రకటించారు. అలాగే రైతు రుణ మాఫీ కూడా చేశామన్నారు. తనకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నందికి పందికి ఉన్నంత తేడా ఉందన్నారు. అయినా.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. తనతో పోల్చుకోవడం ఏమిటని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు..

రెండు నియోజకవర్గాలకు రుణపడి ఉంటాం... మాకు వేరే కుటుంబం లేదు.. మీరే మా కుటుంబం.. నేను నా సతీమణి పద్మావతి జీవితాంతం కోదాడ, హుజూర్నగర్ ప్రజలకు రుణపడి ఉంటామని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. గత పదేళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలను వేధించారని హింసించారని జైలు పాలు చేశారని వారికి మిత్తితో సహా చెల్లిస్తామన్నారు. నియోజకవర్గంలోని తమ్మరం, పిక్యా నాయక్ తండాలో జరిగిన సంఘటనలు మర్చిపోలేదన్నారు. ప్రతి ఒక్కరిని గుర్తుంచుకున్నామని తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటామన్నారు.



హుజూర్ నగర్ కోదాడ రెండు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలన గత ఎంపీ ఎన్నికలలో ఒక్కొక్క నియోజకవర్గము నుండి లక్ష మెజార్టీ అందించామని గుర్తు చేశారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందంటే దానికి మీ రక్తం మీ చెమట మీ కష్టమేనని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఆహారం పెట్టేదే ఈ పథకం అని అన్నారు. దేశంలో ఎక్కడ లేని ఈ అద్భుతమైన పథకం ఇక్కడ నుండి అమలు చేయడం మన అదృష్టంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల మంత్రులు, ప్రభుత్వ ముఖ్య అధికారులు, భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధాని ఫొటోలు అంతటా పెట్టాల్సిందే



వ్యాధి ప్రబలుతుందని కూడా జ్యోతిష్య పండితులు చెబుతున్నారు. కాంగ్రెస్ పాలనను గమనిస్తే జ్యోతిష్య పండితులు చెప్పేది నిజమేనన్పిస్తోంది.ఏ శాఖలో చూసినా అవినీతి రాజ్యమేలుతోంది కాంగ్రెస్ నేతలకు 'కరప్షన్ వైరస్' సోకింది. కాంట్రాక్టుల దగ్గర నుండి పెండింగ్ బిల్లుల వరకు ప్రతి దాంట్లోనూ కమీషన్లు ఇవ్వనిదే పనిచేయడం లేదు. కాంగ్రెస్ ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని.. అక్రమాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తుంది అన్నారు బండి సంజయ్. అవినీతికి పాల్పడ్డ కేసీఆర్ కుటుంబంపై చర్య తీసుకోవాలనీ తెలంగాణ సమాజం, బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. కానీ రేవంత్ సర్కార్ మాత్రం పగ తీర్చుకోమంటూ చేస్తోన్న వ్యాఖ్యలని చూస్తే.. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ఒకే గూటికి చెందినవని జనాలకు అర్థం అవుతుందంటూ బండి సంజయ్ ఎద్దేవా చేశారు."దక్షిణాది రాష్ట్రాల పేరుతో రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. దేశ విభజనకు కుట్ర చేస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ దేశ ద్రోహ వ్యాఖ్యలు చేస్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ మతం పేరుతో దేశాన్ని విభజించింది. ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాల పేరుతో దేశ విభజకు కుట్ర చేస్తుంది. వీళ్ళను రాళ్లతో కొట్టాలి" అన్నారు బండి సంజయ్ మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు కలిసే పని చేశాయని బండి సంజయ్ ఆరోపించారు. అలానే రాబోయో నగర పాలక ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని గెలిపించడం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తుందన్నారు. తెలంగాణకు కాంగ్రెస్ అవినీతి వైరస్ సోకించిందని.. అయితే దానికి తమ పార్టీ వ్యాక్సిన్ కనుకుందన్నారు బండి సంజయ్. బడా నాయకుడి నుంచి చోటా నాయకుడి వరకు అవినీతి సోకిందని.. దానికి వ్యతిరేకంగా బీజేపీ పార్టీ.. ప్రజా ఆందోళన అనే వాక్సిన్ ద్వారా కాంగ్రెస్‌పై పోరాడుతాం అని బండి స్పష్టం చేశారు.

### జీవితం కష్టసుఖాల సమ్మేళనం

**అమరావతి, (నినాధం):** తెలుగు ప్రజలకు జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ఉ గాది పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రకటన విడుదల చేశారు. 'పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, కళలు.. జాతిని సజీవంగా నిలుపుతాయి. మన ముంగిళ్లకు వచ్చిన 'ఉగాది' తెలుగువారి వారసత్వపు పండుగ. విశ్వావసు అనే గంధర్వుడు పేరుతో వచ్చిన ఈ ఉగాది పండుగ తరుణాన తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. జీవితం కష్టసుఖాల సమ్మేళనం. మన ఉగాది పచ్చడిని అందుకు సంకేతంగా భావిస్తాము. గత ప్రభుత్వ పాలన కష్టాలమయమైపోగా ఇప్పుడు ప్రజలకు సుఖాలను అందించే మంచి పాలన ఆంధ్రప్రదేశ్ లో ప్రజల ముంగిటకు వచ్చింది. చైత్ర మాసపు శోభతో వసంతాన్ని మోసుకువచ్చిన శ్రీ విశ్వావసు నామ ఉగాది... తెలుగు లోగిళ్ళను సిరిసంపదలతో పచ్చగా ఉంచాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను' అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

### యోగి రికార్డు.. యూపీలో 85 శాతం తగ్గిన

## హత్యలు, అత్యాచారాలు



ఘోరాలకు, పాల్పడేవారిని, శాంతి భద్రతలను దెబ్బతీసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం

**లక్నో:** యోగి ఆదిత్యనాథ్ సారథ్యంలోని ఉత్తరప్రదేశ్ లో గత ఎనిమిదేళ్లలో శాంతి భద్రతల పరిస్థితి మెరుగైంది. దోపిడీలు, దొంగతనాలు, అల్లర్లు, హత్యలు, అపహరణలు, అత్యాచారాల వంటి ఘోరనేరాలు 85 శాతం తగ్గాయి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆదివారంనాడు ఒక ప్రకటనలో ఈ వివరాలు తెలిపింది.

పోలీసు రికార్డుల ప్రకారం యూపీలో 2016తో పోలిస్తే గత ఎనిమిదేళ్లలో దొంగతనాల ఘటనలు 84.41 శాతం తగ్గాయి. లూటీలు 77.43 శాతం తగ్గాయి. కిడ్నాప్‌లు, కట్నాలకు సంబంధించిన హత్యలు, అత్యాచారాలు సైతం ఇదే శాతంలో తగ్గాయి. నేరాలు, ఉక్కుపాదం మోపడం, సీసీటీవీల ఏర్పాటు వంటి అధునాతన నిఘా టెక్నిక్‌లు ఉపయోగించడం వంటివి సత్ఫలితాలను ఇచ్చాయి. నేరస్థులను పట్టుకునేందుకు ఈ విధానాలు దోహదపడినట్టు ప్రభుత్వం ఆ ప్రకటనలో తెలిపింది.

మాఫియా, గ్యాంగ్‌స్టర్లు, భూ ఆక్రమణదారులపై యోగి సర్కార్ కొరడా ఝులిపించింది. రూ.142 కోట్లు విలువచ చేసే అక్రమ ఆస్తులను సీజ్ చేసింది. 68 మంది మాఫియా లీడర్లు, వారి అసోసియేట్లు 1,500పై కేసులు నమోదు చేసింది. 617 మంది క్రిమినల్స్‌ను అరెస్టు చేసింది. 752 అఫెండర్లపై గ్యాంగ్‌స్టర్ చట్టం అమలు చేసింది.

## భర్త రెండో పెళ్లి..
## మొదటి భార్య భరణం అడిగిందని..

యుగాంతం వచ్చే వరకు సిరివెన్నెల రాసిన లైన్లకు.. సమాజంలో డబ్బు విలువకు తేడా రాదు. మనిషిని బతికించాలన్నా డబ్బే.. చంపాలన్నా డబ్బే. ఆ డబ్బు కోసమే ఓ వ్యక్తి తన మొదటి భార్యను చంపాలనుకున్నాడు. రెండో పెళ్లి చేసుకున్న అతడ్ని ఆమె భరణం అడగటంతో ఈ దారుణానికి ఒడిగట్టాడు. తమ నలుగురు పిల్లల భవిష్యత్తు గురించి ఏమాత్రం ఆలోచించకుండా ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. కర్ణాట కలోని రాయచూరులో జరిగిన ఈ సం ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రాయచూంఁకు చెందిన తిమ్మప్ప యాదవ్, పద్మావతికి చాలా ఏళ్ల క్రితం పెళ్లయింది. వీరికి నలుగురు పిల్లలు ఉన్నారు. పెళ్లయిన కొంత కాలం వీరి కాపురం సజావుగానే సాగింది. తర్వాతినుంచి గొడవలు మొదలయ్యాయి. అతడు భార్యను ప్రతీ రోజూ ఇబ్బంది పెట్టేవాడు. టార్చర్ చేసేవాడు. పిల్లల కోసం ఆమె అవన్నీ సహిస్తూ వచ్చింది. కొంతకాలం తర్వాత అతడు రెండో పెళ్లి చేసుకున్నాడు. దీంతో పద్మావతి భరణం డిమాండ్ చేస్తూ కోర్టుకు వెళ్లింది. కోర్టు భరణం ఇవ్వాలంటూ తిమ్మప్పను ఆదేశించింది. తిమ్మప్ప కొన్ని నెలలు సరిగ్గా భరణం ఇచ్చాడు. తర్వాత ఇవ్వటం మానేశాడు. దీంతో పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. జైలునుంచి బయటకు వచ్చిన తర్వాత పద్మావతితో గొడవపడ్డం మొదలెట్టాడు.

తిమ్మప్పకు ఐదు ఎకరాల పొలం ఉంది. ఆ పొలంలోనూ పిల్లలకు వాటా కావాలని ఆమె అడిగింది. పద్మావతి ప్రతీ విషయంలో అతడికి అడ్డుతగలటంతో తిమ్మప్ప తట్టుకోలేకపోయాడు. ఎలాగైనా ఆమె అడ్డు తొలగించుకోవా లని అనుకున్నాడు. పద్మావతిని చంపడానికి ప్లాన్ వేశాడు. శనివారం ఆమె వీధిలో నడుచుకుంటూ వెళుతుండగా బైకుపై అడ్డగించాడు. కత్తితో పద్మావతిపై ఆమె చెల్లెలిపై కూడా దాడి చేశాడు. కత్తి దాటికి పద్మావతి వేళ్లు విరిగి కిందప డ్డాయి. ఆమె చెల్లెలి చెయ్యి కూడా విరిగిపోయింది. ఇద్దరిపై దాడి తర్వాత అతడు పారిపోయాడు. తీవ్ర గాయాల పాలైన వీరిని స్థానికులు ఆస్పత్రికి తీసుకెళ్లారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తిమ్మప్పను అరెస్ట్ చేశారు.

### ఉగాది పచ్చడిలా తెలంగాణ బడ్జెట్

## షడ్రుచుల సమ్మిళితం

ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇప్పుడు పేదలకు సన్న బియ్యం అందించే పథకానికి ఉగాది రోజున శ్రీకారం చుడుతున్నాం. దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి చేసిన రాష్ట్రాల్లో తెలంగాణ ముందు వరసలో నిలిచింది. రైతులు పండించిన సన్న ధాన్యాన్ని పేదలకు అందించబోతున్నాం. అలాగే పేదల ఆదాయం పెంచాలనేది మా ప్రభుత్వ విధానం. ఇది రాజకీయాలు చేసే సందర్భం కాదు.. అభివృద్ధి చేసే సందర్భం. మా ఆలోచనలు, సంకల్పంలో స్పష్టత ఉంది. తెలంగాణ రైజింగ్-2050 ప్రణాళికతో దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలబెడతామని" చెప్పారు.

ఈ కార్యక్రమం అనంతరం రాజ్ భవన్‌కు సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. ఉగాది సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రివర్గ విస్తరణ ప్రచారం నేపథ్యంలో గవర్నర్‌తో రేవంత్ భేటీ ఆసక్తి రెకెత్తిస్తోంది. మరోవైపు నేడు సన్న బియ్యం పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం ఉమ్మడి నల్గొండ జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గానికి చేరుకుని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితోపాటు ఇన్‌ఛార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు పాల్గొనున్నారు.

### తెలంగాణలోని ఆ ప్రాంత మహిళలను

### అభినందించిన ప్రధాని

'మన్ కీ బాత్' ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆదిలాబాద్‌లోని ఆదివాసీ మహిళలు తయారు చేసే మహువా కుకీస్(ఇప్పపువ్వు లడ్డూ) గురించి ప్రస్తావించారు. 'ఆదివాసీ మహిళలు తయారు చేసే మహువా కుకీస్ కు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాలో కూడా ఇద్దరు సోదరీమణులు మహువా పువ్వులతో కొత్త ప్రయోగం చేశారు. వారు వీటితో వివిధ రకాల వంటకాలు చేస్తారు. వీటిని ప్రజలు చాలా ఇష్టపడతారు. వారి వంటలలో ఆదివాసీ సంస్కృతి మాధుర్యం కూడా ఉంది' అని 'మన్ కీ బాత్'లో ప్రధాన మంత్రి చెప్పారు. అంతేకాదు.. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని అరకు కాఫీని ప్రధాని మరోసారి ప్రశంసించారు. "అరకు కాఫీ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది, ఇది ఆంధ్రప్రదేశ్ రైతుల కష్టానికి నిదర్శనం" అని ఆయన అన్నారు. కాగా, ఈ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని తెలంగాణ బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర నేతలు వీక్షించారు. కార్యాలయంలో స్క్రీన్ ఏర్పాటు చేసి ప్రధాని చెప్పిన సందేశాలను విన్నారు. కాగా, మొదటిసారిగా ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత.. 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని 2014 అక్టోబర్ 3వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన సంగతి తెలిసిందే.

## హెచ్‌సీయూలో హై టెన్షన్..

### విద్యార్థుల నిరసనలు, అరెస్టులు

**హైదరాబాద్, (నినాదం):** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం లో ఆదివారం ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. యూనివర్సిటీ భూములను వేలం



వేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు వ్యతిరేకంగా విద్యార్థులు ర్యాలీగా వచ్చి నిరసనలు చేపట్టారు. దీంతో పోలీసులు, విద్యార్థులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలోనే పోలీసులు విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా స్టూడెంట్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ నిహద్ మాట్లాడుతూ.. పోలీసులు మమ్మల్ని కిడ్నాప్ చేస్తున్నారని, హెచ్‌సీయూ యూనివర్సిటీలోని 400 ఎకరాల్లో జేసీబీలు పెట్టి చెట్లు, రాళ్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయం తెలుసుకొని యూనివర్సిటీకి వెళ్తే భారీగా పోలీసులు మోహరించి మమ్మల్ని అరెస్ట్ చేశారని అన్నారు. మమ్మల్ని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లకుండా, ఎక్కడికో తీసుకెళ్తున్నారని విద్యార్థులు చెబుతున్నారు. కాగా, అదుపులోకి తీసుకున్న విద్యార్థులను మాదాపూర్ స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. గత కొన్ని రోజులుగా యూనివర్సిటీ భూములను వేలం వేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు పోరాటం చేస్తున్నాయి.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 37వ రోజూ..

### కొనసాగుతున్న సహాయక చర్యలు

ఈ సందర్భంగా శివశంకర్ లోతేటి మాట్లాడుతూ.. సహాయక బృందాలకు తెలుగు సంవత్సరాది విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ నాడు కుటుంబాలకు దూరంగా ఉంటూ సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని రక్షించడానికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఏ ఒక్క అవకాశాన్ని వదిలిపెట్టకుండా వివిధ రకాల నిష్ణాతులైన సిబ్బందిని, సాంకేతికతను ఉపయోగించుకుంటున్నట్లు తెలిపారు. మొదటి రోజు నుంచే టన్నెల్ లోపల రెస్క్యూ ఆపరేషన్ చేయగల ఆర్మీ సిబ్బంది, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి, హైడ్రా, రైల్వే, జీఎస్ ఐ, ఎన్‌జీఆర్ ఐ, ర్యాట్ హెూల్ మైనర్స్ , ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్లు, కేరళ నుంచి ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడవర్ డాగ్స్, రోబోటిక్ సహా అన్ని రకాల నిష్ణాతులను, సాంకేతికతను ఉపయోగించుకుంటూ టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని వెలికి తీసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని చెప్పారు.ప్రతి రోజూ నిరంతరాయంగా కొనసాగుతున్న సహాయక చర్యలపై సమీక్షలు నిర్వహిస్తూ, పలు సూచనలు, సలహాలు అందజేస్తూ సహాయక పనులను వేగవంతం చేస్తున్నామని శివశంకర్ వివరించారు . నిర్విరామంగా డీ వాటరింగ్, ప్రక్రియలను చేపడుతూ, సహాయక పనులకు ఆటంకంగా ఉన్న స్టీల్‌ను తొలగిస్తూ లోకో ట్రైన్ ద్వారా టన్నెల్ బయటికి తరలిస్తున్నామని తెలిపారు. సొరంగం లోపల అత్యధికంగా ఉన్న మట్టి తవ్వకాలు చేపడుతూ కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టిని బయటకు తరలిస్తున్నట్లు ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి తెలియజేశారు.

## ఘోర ప్రమాదం.. స్పాట్‌లో 6 మంది మృతి

ఉత్తర భారతదేశంలో కొండచరియలు విరిగిపడుతున్న సంఘటనలు తరచుగా చోటుచేసుకుంటూనే ఉన్నాయి. అభంశుభం తెలియని వాళ్లు ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. తాజాగా, హిమాచల్ ప్రదేశ్‌లోని కులులో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే చనిపోయారు. మరికొంతమంది గాయపడ్డారు. చనిపోయిన వారిలో ముగ్గురు మహిళలు కూడా ఉన్నారు. ఆదివారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆదివారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో కొంతమంది రోడ్డు పక్కన నిల్చుని ఉన్నారు. వారిలో తినుబండారాలు అమ్ముకునే వ్యక్తి, కారు డ్రైవర్,ముగ్గురు టూరిస్టులు ఉన్నారు.కొద్ది సేపటి తర్వాత కొండచరియలు విరిగాయి. ఓ పెద్ద చెట్టు కొండచరియలతో పాటు కూలి, కింద రోడ్డు మీద ఉన్న వారిపై పడింది. మొత్తం ఆరుగురు అక్కడికక్కడే చనిపోయారు. మరికొంతమంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, సహాయక బృందాలు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడ్డవారిని దగ్గరలోని ఆస్పత్రికి తరలించాయి. పోలీసులు మృతదేహాలను గుర్తించే పనిలో పడ్డారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, గతంలో తవాంగ్ జిల్లాలో కొండచరియలు విరిగి పడి ఏకంగా 16 మంది చనిపోయారు. చనిపోయిన వారంతా భవన నిర్మాణ కార్మికులు కావటం గమనార్హం.

### పట్టాలు తప్పిన

### కామాఖ్య ఎక్స్ ప్రెస్.. ఒకరు మృతి

అయితే ప్రమాదానికి గల కారణాలను వెల్లడించలేదు. ఘటన అనంతరం ప్రయాణికులను వారి గమ్య స్థానాలకు చేర్చడానికి కొత్త రైళ్లను ఏర్పాటు చేసినట్టు రైల్వే అధికారులు తెలిపారు. పలు రైళ్లను దారి మళ్లించినట్టు వెల్లడించారు. హౌరా-చెన్నయ్ మార్గంలో అత్యంత ముఖ్యమైన రైలు మార్గంలో ఈ ప్రమాదం జరిగిందని, దీనివల్ల రైల్వే సేవలు ప్రభావితమయ్యాయని తెలిపారు. ప్రమాద స్థలాన్ని వీలైనంత త్వరగా క్లియర్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఈ ప్రమాదంపై ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝి స్పందించారు. అధికారులు సంఘటనా స్థలంలో ఉన్నారని సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. సహాయం కోసం హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పరిస్థితిని గమనిస్తున్నట్టు చెప్పారు. అలాగే అసోం సీఎం హిమంత బిస్వశర్మ స్పందిస్తూ ఈ ప్రమాదంలో తమ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని, వారికి చికిత్స అందిస్తున్నామనీ తెలిపారు. ఒడిశా ప్రభుత్వం, రైల్వే యంత్రాంగంతో సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు.

## ప్రజల దాహం తీర్చడానికి చలివేంద్రాలు దోహదపడతాయి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, మార్చి30 నినాదం న్యూస్) :** ప్రజలకు దాహం తీర్చడానికి చలివేంద్రాలు దోహదపడతాయని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో సాయి నగర్ చౌరస్తా మరియు గౌతమ్ నగర్ చౌరస్తాలలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు చలివేంద్రాలు ఏర్పాటు చేసిన కార్పొరేటర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారులి.

## వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, మార్చి30 నినాదం న్యూస్) :** వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వ యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. డోలి టెస్ట్ ఆధ్వర్యంలో మచ్చ బొల్లారం సెలెక్ట్ టాకీస్. ప్రభుత్వ పాఠశాల కూడలి వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాలను ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నార్ల సురేష్, ఢిల్లీ పరమేష్, చరణ్ గిరి, శోభన్ బాబు, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, రాజు ,ప్రశాంత్ రెడ్డి, మహేష్, సతీష్, రేవంత్ రెడ్డి, జావిద్ మహిళ నాయకురాలు సులోచన, హరిత ముదిరాజ్, స్వరూప , పాల్గొన్నారు

## కుల మతాలకన్నా మానవత్వమే గొప్పది

- స్వర్గ వాటిక చారిటబుల్ ట్రస్ట్ మెడికల్ సేవలు ఎంతో విలువైనవి
- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి30, ( నినాదం న్యూస్):** స్వర్గవాటిక ట్రస్ట్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ పరిధి తిరుమలగిరిలో నిర్వహిస్తున్న ఎస్వీ ఛారిటబుల్ మెడికల్ సెంటర్ లో నూతనంగా పలు విభాగాలు ఏర్పాటు చేశారు. పద్మ అవార్డు గ్రహీత ప్రముఖ సమాజసేవకులు కోవిడ్ వారియర్ జితేందర్ సింగ్ షంటి, కంటోన్మెంట్ సీఇఓ మధుకర్ నాయక్ తో కలిసి ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. మానవసేవే మాధవ సేవ అని, అన్ని కులాలు మతాల కన్నా మానవత్వమే గొప్ప అన్నారు. ఎస్వీ ఛారిటబుల్ మెడికల్ సెంటర్ ప్రారంభించిన అనంతరం ఆయన సెంటర్ లో అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. తను స్వయంగా కూడా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఖరీదైన వైద్యం వైద్య పరీక్షలు అందరూ భరించలేరని ఇలాంటి ఛారిటబుల్ సెంటర్ ఏర్పాటు చేసి అంత్యంత తక్కువ ప్రతి ఒక్కరికి అందుబాటు లో ఉన్న ధరలలో వైద్య సేవలు అందించడం అభినందనీయం అన్నారు. స్వర్గవాటిక ట్రస్ట్ చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శమని అన్నారు. ప్రతి ఒక్కరూ డబ్బులు సంపాదిస్తారని కాని ఆ డబ్బుతో ఎంతో కొంత సమాజ సేవ చేస్తేనే సార్ధకత ఉంటుందని అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గానికి సంబంధించి సేవా కార్యక్రమాల నిర్వహణకు ఎలాంటి సహాయ సహకారం అవసరమైనా తాను అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే హామిఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.



# అంతిమ కష్టాలు

- వైకుంఠ దామాల్లో కొరవడిన సౌకర్యాలు
- కరువైన నిర్వహణ
- బూడిద పాలు అవుతున్న ప్రజాధనం
- పట్టించుకోని అధికారగణం
- సామాన్య ప్రజలకు తప్పని ఇక్కట్లు






**కోదాడ,నినాదం:** ఆకరి మజ్జిలిలో అంతిమ కష్టాలు తీర్చాలనే మహోన్నత లక్ష్యంతో నిర్మించిన వైకుంఠ దామాల్లో నిర్వహణ లోపం లోపభూయిష్టంగా మారింది. లక్షలు రూపాయలు ప్రజాధనంతో ఉపాధి హామీ పథకంలో స్మశాన వాటికల నిర్మాణానికి గత ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వంతో లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన వైకుంఠదామాలు కనీస సౌకర్యాలు కరువై అనేక గ్రామాల్లో నిరూపయోగంగా మారుతున్నాయి. ఒక్కొక్క స్మశాన వాటిక నిర్వహణకు రూ. 12.10లక్షల నిధులను వెచ్చించింది. సూర్యాపేట జిల్లాలో 376, నల్గొండ జిల్లాలో 753,యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 108, వైకుంఠదామాలు నిర్మించినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందుకు గాను సూర్యాపేట జిల్లాలో 47.37 కోట్లు,నల్గొండ జిల్లాలో 94.87 కోట్ల,యాదాద్రి భువనగిరి జిల్లాలో 13.60కోట్లు,నిధులను ఉపాధి హామీ నిధుల నుంచి కేటాయించారు. వీటిని జిల్లా కంప్యూటర్ సెంటర్ నుంచి పరిపాలన అనుమతులు ఇవ్వగా పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు పపనిచేశారు. అలాగే మండల కంప్యూటర్ సెంటర్ నుంచి యాదాద్రి జిల్లాలో 90, సూర్యాపేట 99, నల్గొండ జిల్లాలో 91 చొప్పున స్మశాన వాటికలను నిర్మించారు. ఇందుకు గాను యాదాద్రి జిల్లాలో 9.97కోట్లు, సూర్యాపేట జిల్లాలో 11.26 కోట్లు, నల్గొండ జిల్లాలో 10.32 కోట్ల నిధులను వైకుంఠధామాల నిర్మాణాలకు కేటాయించారు. వీటి పర్యవేక్షణ మండల స్థాయిలోని ఉపాధి హామీ పథకం సిబ్బంది పర్యవేక్షణ చేశారు. ఆకరి మజిలిలో అంతిమ కష్టాలు తీర్చాలనే మహోన్నత లక్ష్యంతో ప్రతి గ్రామపంచాయతీలో ఒకటి చొప్పున క్రిమిటోరియా నిర్మాణాలను పూర్తి చేశారు. ఈ వైకుంఠ ధామాల్లో మౌళిక సదుపాయాలు కల్పనలో భాగం నీటిసౌకర్యం, వసతి, విద్యుత్ కల్పించాల్సి ఉంది. అనేక స్మశాన వాటికల్లో విద్యుత్సౌకర్యం, కనిసం నీటి వసతి లేకపోవడంతో గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ల ద్వారా నీళ్ళు తెప్పించుకుని స్నానాలు చేస్తున్న ఘటనలు కోకొళ్ళలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలోని అనంతగిరి మండలం లోని పలు గ్రామాలలోని వైకుంఠధామంలో కనీసం మౌలిక వసతులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా కొన్నిచోట్ల వైకుంఠధామలలో నీటి కోసం ఏర్పాటుచేసిన బోర్లకు సంబంధించిన మోటార్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనాలు చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ నిధుల ద్వారా ప్రజల సౌకర్యార్థం బోర్ వేయించి మోటర్ ఫిట్ చేశారు. కొన్ని రోజులు పాటు గడిచిన తర్వాత గుర్తుతెలియని వ్యక్తులు మోటార్ను దొంగతనం చేశారు. మోటార్ దొంగతన విషయమై సంబంధిత కార్యదర్శి పోలీస్ స్టేషన్లో తో పాటు జిల్లా అధికారులకు సైతం ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ నేటి వరకు ఆ మోటర్ ఆచూకీ లభించలేదు. దీంతో ఇటీవల గ్రామంలో చనిపోయిన వారి అంత్యక్రియల సమయంలో ప్రజలు చాలా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి. గ్రామపంచాయతీ నీటి ట్యాంకర్ ద్వారా కొంతమేర ప్రజలకు నీటిని అందుబాటులోకి తెచ్చిన అది కూడా తాత్కాలికంగా మాత్రమే పనిచేస్తుంది. అంతేకాకుండా వైకుంఠధామంలో స్నానపు గదులకు ఏర్పాటుచేసిన తలుపులను కూడా దొంగలించారు. కిటికీ అద్దాలను సైతం పగలగొట్టారు. ప్రజలకు సంక్షేమం దృష్ట్యా ఏర్పాటు చేసిన వైకుంఠధామంలో కొంతమంది ఆకతాయిలు చేస్తున్నటువంటి పనుల వల్ల విలువైన వస్తువులను సైతం కోల్పోవాల్సి వస్తుందిని అధికారులు సైతం పేర్కొంటున్నారు. ప్రజలలో కూడా అవగాహన ఉండాలని ఇలా వస్తువులను పగలగొట్టడంతో పాటు, దొంగతనాలకు పాల్పడడం కూడా సరైనదే కాదంటూ అధికారులు సైతం అసహన వ్యక్తం చేస్తున్నారు. అన్ని సౌకర్యాలతో ఏర్పాటుచేసిన వైకుంఠధామం నీటి వసతి, మౌలిక వసతులు లేకపోవడంతో ప్రజలకు వినియోగం లేకుండా పోతుంది. ఇలా ప్రతి గ్రామంలో ఇదే పరిస్థితి నెలకొంది. లక్షల రూపాయలు వెచ్చించిన మౌలిక వసతులు లేకపోవడంతో వైకుంఠధామాలు ప్రజలకు అంతిమ కష్టాలన్నీ మిగులుస్తున్నాయి.

## తెలుగు నూతన సంవత్సరంలో ప్రజలకంతా శుభం కలగాలి

- నీలం మధు ముదిరాజ్
- చిట్కుల్ వేణుగోపాల స్వామి ఆలయంలో జరిగిన పంచాంగ శ్రవణంలో పాల్గొన్న నీలం మధు
- స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకి సేవలో పాల్గొన్న నీలం





**జిన్నారం/పటాన్ చెరు మార్చి 30 (నినాదం న్యూస్) :** విశ్వ వాసు నామ సంవత్సరంలో ప్రజలందరికీ శుభాలు కలగాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు . తెలుగు సంవత్సరాది సందర్భంగా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన తెలుగు సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం తన స్వగ్రామం చిట్కుల్ గ్రామంలో ఉగాది సందర్భంగా నిర్వహించిన పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ... ఉగాది పండుగను మనం ఆనందంగా జరుపుకోవడంతో పాటు కొత్త సంవత్సరానికి సంబంధించిన భవిష్యవాణులను తెలుసుకోవడం కోసం పంచాంగ శ్రవణం చేయడం ఒక ముఖ్యమైన సంప్రదాయమన్నారు. భారతీయ సంస్కృతిలో జ్యోతిషశాస్త్రానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఉగాది రోజున కొత్త సంవత్సరాన్ని స్వాగతించడం మాత్రమే కాకుండా.. భవిష్యత్తును అంచనా వేసే విధంగా పండితులు పంచాంగాన్ని చదివి వినిపిస్తారన్నారు. విశ్వ వాసు నామ సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండుతాయని అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి పథంలో పయనిస్తుందని పంచాంగ శ్రవణం లో పండితులు వివరించారని తెలిపారు. ఈ నూతన తెలుగు సంవత్సరంలో తెలంగాణ అభివృద్ధిలో ముందుకు పోతూ ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు..

## ఏప్రిల్ 1 నుంచి హుజురాబాద్‌లో బీసీ ఆజాది నిరవధిక దీక్ష

- ఆజాది ఫెడరేషన్ కార్యనిర్వహక అధ్యక్షుడు కుడికాల భాస్కర్



**జమ్మికుంట, మార్చి 30 (నినాదం న్యూస్) :** దేశవ్యాప్త కుల గణన చేపట్టాలని, తెలంగాణ బీసీ బిల్ ను పార్లమెంట్లో ఆమోదించి, 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావంగా ఏప్రిల్ 1వ తేదీ నుంచి హుజరాబాద్ లో బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరావధిక రిలే నిరాహార దీక్షలను ఏర్పాటు చేసుకున్నట్లు బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్ తెలిపారు. ఈ దేశానికి వెన్నుముకగా ఉండి ఉత్పత్తి, శ్రామికవర్గాలుగా ఈ దేశాన్ని నడిపిస్తున్న బీసీ వర్గాలు నేటికీ వెనుకబడిన వర్గాలుగానే మిగిలి ఉన్నారని విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో నష్టపోతున్నారని జనాభాలో 52శాతానికి పైగా ఉన్న బీసీలకు అన్ని హక్కులు హరించబడుతున్నాయని అన్నారు, స్వాతంత్ర భారతదేశంలో బీసీలు బానిసలుగా మార్చబడ్డారని, విముక్తి చేయడానికి దేశవ్యాప్త స్వతంత్ర పోరాటాన్ని చేయాల్సిన పరిస్థితులు ఎదురైనాయని, బీసీల విముక్తికోసం బీసీ ఆజాది పోరాటం చేస్తున్నామని అన్నారు, స్వతంత్రానికి పూర్వమే 1931 వరకు బ్రిటిష్ ప్రభుత్వం చేసిన లెక్కలు కులాల వారిగా లెక్కలు చేసి హక్కులను పంచిందని కానీ స్వతంత్ర భారతదేశంలో బీసీల హక్కులు హరించబడి ఉన్నాయని బీసీలకు హక్కులు కావాలంటే మొదట లెక్కలు కావాలని లెక్కలు లేని సాకు వల్ల కోర్టులు బీసీల హక్కులకు అడ్డుపడుతున్నాయని అన్నారు, దేశవ్యాప్తంగా కుల గణన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని కానీ ప్రభుత్వం తమ కుర్చీలు కాపాడుకోవడానికి బీసీలను మోసం చేస్తుందని అన్నారు, కాబట్టి బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ నేత దేశవ్యాప్త ఉద్యమంతో కులగణన సాధించేందుకు గత 15 రోజులుగా డిల్లీలో అన్ని రాజకీయాల పార్టీల కార్యాలయాల్లో నాయకులను, పార్లమెంటు సభ్యులను కలుస్తూ కుల గణన కోసం ఒప్పిస్తున్నారని, ఏప్రిల్ ఒకటి వరకు స్పష్టత ఇవ్వని పక్షంలో ఆమరణ దీక్షకు దిగుతామని ప్రకటించారని ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం వల్ల ప్రాణాలకు తెగించి బీసీల కోసం ఢిల్లీలో పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ నేతకు మద్దతుగా రాష్ట్రవ్యాప్త పోరాటాన్ని చేయబోతున్నామని ఏప్రిల్ ఒకటి నుంచి హుజురాబాద్ లో నిరవధిక నిరాహార దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యసబట్టు మధుసూదన్ రాజు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుక మారి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు జినుకల లక్ష్మణరావు, గాజవెల్లి మనోహర్, ఇప్పకాయల సాగర్ తదితరులు పాల్గొన్నారు.



ఉగాది పండుగ సందర్భంగా ఈరోజు గౌరవ రేవంత్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయుసీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మోతే శోభన్ రెడ్డి

– నినాదం, హైదరాబాద్

## ఇందిరా పార్క్‌లో ఘనంగా ఉగాది వేడుకలు

- ముఖ్యఅతిథిగా డిప్యూటీ మేయర్



హైదరాబాద్: ఈరోజు ఉగాది పండుగను పురస్కరించుకుని, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డి, ఇందిరా పార్క్ లోని వాకింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'శ్రీ విశ్వ వసునామ ఉగాది' వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వేడుకలలో భాగంగా పంచాంగ శ్రవణం చేయడం ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు అందరికీ తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ వాకింగ్ అసోసియేషన్ సభ్యులకు నూతన ఐడి కార్డులను అందజేశారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, 'ఇందిరా పార్క్ లో ఉగాది వేడుకలను జరుపుకోవడం చాలా ప్రత్యేకమైన అనుభవం. ఈ పండుగ ప్రతి ఒక్కరికీ శాంతి, ఆనందం, అభివృద్ధిని అందించాలని ఆకాంక్షిస్తున్నాను," అని అన్నారు. వాకింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం అత్యంత విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో కవాడిగూడ డివిజన్ కార్పొరేటర్ కుమారి రచన శ్రీ, ఇందిరా పార్క్ వాకింగ్ అసోసియేషన్ కమిటీ సభ్యులు బోకర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్లిం సోదర సోదరిమణులందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు

- జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 30 (నినాదం న్యూస్) :** మానవళి హితాన్ని ఆకాంక్షించే పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని అత్యంత భక్తి ప్రవృత్తులతో జరుపుకోవాలని.. గంగా జమునా తెహజీబ్ సంస్కృతిని ప్రతిబింభించేలా ఆకాంక్షిస్తూ ముస్లిం సోదర సోదరి మణులకు డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి పవిత్ర రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## లారీ ఢీకొనడంతో మహిళ మృతి

**కోదాడ,మార్చి 30(నినాదం న్యూస్):** లారీ ఢీకొట్టడంతో మహిళ మృతి చెందిన సంఘటన అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. పట్టణ ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... వాయిల సింగారం గ్రామానికి చెందిన పోతురాజు సత్యవతి శనివారం రాత్రి వ్యక్తిగత పనిమీద కోదాడకు వచ్చి తిరిగి ఇంటికి వెళ్లేందుకు కోదాడలోని లారీ అసోసియేషన్ ఆఫీస్ ఎదురుగా నిలబడి ఉన్న సమయంలో కొమరబండ వైపు నుండి వస్తున్న లారీ డ్రైవర్ జాగ్రత్తగా అతివేగంగా నడిపి మహిళను ఢీకొట్టారు . ఈ ఘటనలో సత్యవతి తీవ్ర గాయాల రెండు కాళ్లు విరిగిపోయాయి. సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లుగా తెలిపారు మృతురాలి భర్త చిన్న చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ తెలిపారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**భీమదేవరపల్లి మార్చి 30 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం బొల్లోనిపల్లి గ్రామంలో గోనెల ధనలక్ష్మికి ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయనిది పేదలకు వరం లాంటిదని, ప్రమాద, అనారోగ్య సమయాల్లో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టంపల్లి ఐలయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలుకూరి రాజు ఆదరి రవీందర్ మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ తాళ్లపల్లి సదానందం డబ్బా శంకర్ శ్రవణ్ కుమార్ పోగుల శ్రీకాంత్ పోల్సాని గోపాలరావు ఆసరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈద్-ఉల్-ఫితర్



ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ సంపూర్ణంగా అవతరించిన మాసం రంజాన్. రంజాన్ మాసంను ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారు. నెలవంకతో ప్రారంభమైన రంజాన్ మాసం.. మళ్లీ నెలవంక రాకతోనే ముగుస్తుంది. రంజాన్ ముగింపులో భాగంగా 'ఈద్ ఉల్ ఫితర్' పండుగను నిర్వహిస్తారు. రంజాన్ నెలలో 29 లేదా 30వ రోజు ఆకాశంలో చంద్ర దర్శనం చేసుకుంటారు. మరుసటి రోజు ఈద్ జరుపు కుంటారు. నిజానికి ఈ రోజు 10 నెల షవ్వాల్ కు మొదటి రోజు. షవ్వాల్ నెలలో మొదటి రోజైన ఈద్-ఉల్-ఫితర్ నాడు ముస్లింలు ఉపవాసం చేయకూడ దనేది ఆచారం. ఇస్లామీయ దేశాలలో, ముస్లింల సముదాయాలలో అవలంబింప బడుతున్న కేలండర్ చంద్ర మాసాలపై ఆధారంగా గలది. దీన్ని 'తఖ్వీమ్-హిజ్రి-ఖమరి' అని కూడా అంటారు. ఈ కేలండర్ లో 12 చంద్ర మాసాలు, దాదాపు 354 దినాలు గలవు.

హిజ్రీ శకానికి మూలం ముహమ్మద్ ప్రవక్త సంబంధిత హిజ్రా, హిజ్రాహ్ లేదా హిజ్రత్. మహమ్మదు ప్రవక్త , ఆయన అనుయాయులు మక్కా నుండి మదీనా కు క్రీ.శ. 622 లో వలస వెళ్ళారు. ఈ వలస వెళ్ళడాన్నే హిజ్రత్ అని అంటారు. క్రీ. శ. 622. సెప్టెంబరు లో మహమ్మదు ప్రవక్త తమ అనుయాయులతో కలసి హిజ్రత్ (వలస) 'యస్రిబ్' నగరాన్ని చేరు కొన్నట్లు చెపుతారు. యస్రిబ్ నగరానికి మదీనా లేదా "మదీనతున్ – నబీ" లేదా నబీ (ప్రవక్త) యొక్క నగరంగా పేరు స్థిర పడింది. అలా ముస్లింల శకం హిజ్రీ ప్రారంభ మయినట్లు, ఉమర్ కాలంలో 638లో ఇస్లామీయ కేలండర్ ప్రారంభమయినట్లు చెపుతారు. మహమ్మదు ప్రవక్త వలస . క్రీ. శ.622 సెప్టెంబరు 9 నాడు మక్కానగరం లోని తమ ఇంటిని వదిలి, మక్కాకు దగ్గరలోని తూర్ గుహలో మూడు రోజులు గడిపి, 622న సెప్టెంబరు 23న మక్కా పొలిమేరలు దాటి, యస్రిబ్ ప్రాంతానికి పయనమైనారు. సెప్టెంబరు 20న మదీనా దగ్గరలోని "ఖుబా" ప్రాంతానికి చేరుకున్నారు ....24 సెప్టెంబరు 34న ఖుబా నుండి మదీనా ప్రయాణం సాగించి, శుక్రవారపు ప్రార్థనలు జరిపారు. 622 అక్టోబరు 4న మదీనా మొదటి దర్శనం జరిగినట్లు తెలుస్తోంది. హిజ్రీ ప్రారంభం మొహర్రం నెలలో కాకుండా, ఇస్లామీయ కేలండరు లోని మూడవనెల అయిన రబీఉల్ అవ్వల్ నెలలో హిజ్రత్ జరిగింది. అంటే హిజ్రీ శకం, హి.శ. 1 లోని మూడవ నెల అయిన రబీఉల్ అవ్వల్ 22 వ తేదీన ప్రారంభం అవుతుంది. ఇస్లాం క్యాలెండర్‌లోని హిజ్రీ నెల స్థానిక చంద్రోదయంపై ఆధారపడి వుండడంతో మతపెద్దలు నెలవంక కనిపించగానే ఈద్ ఉల్ ఫితర్ ప్రకటిస్తారు. ఈద్ అసలు పేరు ఈద్-ఉల్-ఫితర్. ఫితర్ లేదా ఫిత్రా పదానికి అర్థం... మానవునిలో గల ప్రాకృతిక ధర్మం ప్రాతిపదికగా తనతో పాటు ఇతరులకూ సంతోషాన్నివ్వడం. ఈ ధర్మం ప్రకారం భాగ్యము లేని పేద వారికి, అలా ఇచ్చినపుడు, పేదలూ సంతోషంగా పండుగ చేసుకునే వాతావరణం ఏర్పడుతుంది. దేవుడి పట్ల కృతజ్ఞతగా ... పేదలకు దానం చేసే ఈవిధానంలో గోధుమలు గానీ , ఆహార ధాన్యాలను గానీ, ధనాన్ని గానీ పంచిపెడతారు. ఈ దానం కుటుంబంలోని సభ్యులందరి తరపున పేదలకు అందజేస్తారు. చంద్ర దర్శనానంతరం చిన్నవారు, పెద్దలకు నమస్కరిస్తారు, శుభాశీస్సులు పొందుతారు. పండుగ రోజున సాధారణంగా ఈద్ ముబారక్, ఈద్ సద్ అని శుభాకాంక్షలు ఒకరికొకరు చెప్పుకుంటారు. ఈద్ నాడు స్నానానంతరం నూతన వస్త్రాలను ధరిస్తారు. పురుషులు మసీదుకు, ఈద్గాహకు వెళ్ళి, చిన్న పెద్ద, ధనిక పేద, తరతమ భేదాలు లేక వరుసలో నిలబడి నమాజు పఠిస్తారు. ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపు కుంటారు. ఇళ్ళలో పాయసం తదితర పిండి వంటలు భుజిస్తారు. స్నేహితులకు, బంధువులకు కట్న కానుకలను సమర్పించు కుంటారు. రంజాన్ సందర్భంగా నెలరోజుల పాటు ఉపవాస దీక్ష తో పాటు, నియమిత వేళలో భుజిస్తూ దీక్షను స్వీకరించేవారు దైవ భక్తి, ఆత్మ సంయమనంతో పాటు, ఆరోగ్య వంతులుగా ఉండగలరనేది నిర్వివాదాంశం. పవిత్ర మాసంలో ఉపవాసాలు, దీక్షలు, ఆధ్యాత్మిక చింతన, దానాలు, ధర్మాలు చేపడుతూ, నెల రోజులు దీక్షా దక్షులు అయిన ముస్లిం సోదరులు పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపు కునేందుకు ఉద్యుక్తులు అవుతున్నారు.

– రామ కిష్టయ్య సంగన భట్ల...
9449595494

# జాతీయ పతాకానికి 104 వసంతాలు

భారత దేశంతో బాటు ప్రపంచం లోని చాలా దేశాల జాతీయ పతాకాలు మూడు రంగులవే. భారతీయులు సగర్వంగా, సగౌరవంగా తలెత్తి వందనం చేసే, భారత సార్వభౌమాధి కారానికి ప్రతీక అయిన త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య. గాంధీజీ కోరిక మేరకు 1921 మార్చి 31న వెంకయ్య జాతీయ జెండాకు రూప కల్పన చేశారు. స్వాతంత్ర్య సమర యోధునిగా, వ్యవసాయ, భూగర్భ ఖనిజ శాస్త్రవేత్తగా, జపనీస్ భాషా బోధకునిగా, చిత్రకారునిగా, వివిధ దేశాల పర్యాటకునిగా, బహుముఖ ప్రజ్ఞ కలిగిన వెంకయ్యను భారతీయులంతా గుర్తు చేసుకోవాల్సిన సందర్భం అనివార్యం.

1878 ఆగస్టు 2న కృష్ణాజిల్లా పెద్ద కళ్ళేపల్లెలో, జన్మించిన వెంకయ్య, భట్లపెనుమర్రిలో విద్యాభ్యాసం ముగించు కొని, తన 19 వ ఏట ముంబై వెళ్లి సైన్యంలో చేరారు. మద్రాసులో ప్లేగు ఇనస్పెక్టరు శిక్షణ పూర్తి చేసి, కొంతకాలం బళ్లారిలో ప్లేగ్ ఇనస్పెక్టరుగా పనిచేసారు. అతని జ్ఞాన దాహం అంతు లేనిది. శ్రీలంక వెళ్ళి కొలంబోలోని సిటీ కాలేజీలో పొలిటికల్ ఎకనమిక్స్ ప్రత్యేక విషయంగా చదివి కేంబ్రిడ్జ్ సీనియర్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. కొంతకాలం రైల్వేలో గార్డుగా పనిచేసాడు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి లాహోర్ లోని డి.ఎ.వి. కాలేజీలో చేరి, సంస్కృతం, ఉర్దూ, జపాన్ భాషల్లో మంచి పాండిత్యం సంపాదించారు. జపాన్ భాషలో అనర్గళంగా మాట్లాడే వెంకయ్య గారిని "జపాన్ వెంకయ్య" అని పిలిచేవారు. 1899 – 1902 మధ్య డచ్ సైన్యానికి వ్యతిరేకంగా, దక్షిణాఫ్రికాలో బోయర్ యుద్ధంలో పాల్గొన్నారు. అక్కడే ఆయనకు స్వాతంత్రోద్యమ నిర్దేశకులు, భావిభారత జాతిపిత మహాత్మా గాంధీతో పరిచయం ఏర్పడింది. దక్షిణాఫ్రికాలో ఉండగా మహాత్మా గాంధీని కలిశారు. గాంధీతో వెంకయ్యకు ఏర్పడిన ఈ సాన్నిహిత్యం అర్ధశతాబ్దం పాటు నిలిచింది. భూగర్భ ఖనిజ శాస్త్రవేత్తగా మైకా, వజ్రాలపై ఆయన విస్తృత పరిశోధనలు జరిపారు. స్వదేశం వస్తూ అరేబియా, ఆఫ్ఘనిస్థాన్ లు చూచి వచ్చారు. గాంధీజీ పరిచయం అయిన నాటి నుండి జాతీయ జెండా ఎలా ఉండాలనే సమస్యనే తన అభిమాన విషయంగా పెట్టుకొని, దాని గురించి దేశంలో ప్రచారం ప్రారంభించారు. 1913 నుండి ప్రతి కాంగ్రెస్ సమావేశానికి హాజరై, నాయకులందరితోనూ జాతీయ పతాక రూప కల్పన గురించి చర్చలు జరిపారి.

1916లో "భారత దేశానికి ఒక జాతీయ పతాకం" అనే ఆంగ్ల గ్రంథాన్ని రచించారు.

1916 లో "నీడ్ ఫర్ నేషనల్ ఫ్లాగ్" పేరున 30 నమూనాలతో జాతీయ పుస్తక రచన గావించారు. ఈ గ్రంథానికి అప్పటి వైస్రాయ్ కార్యనిర్వాహక సభ్యుడైన కేంద్రమంత్రి సర్ బి.ఎన్.శర్మ ఉత్తేజకరమైన పీఠిక రాశారు.1916లో లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో వెంకయ్య తయారు చేసిన జాతీయ జెండానే ఎగుర వేశారు. 1919లో జలంధర్ వాస్తవ్యులైన "లాలా హన్స్ రాజ్" మన జాతీయ పతాకంపై రాట్న చిహ్న ముంటే బాగుంటుందని సూచించగా గాంధీజీ దాన్ని అంగీకరించారు. 1921లో అఖిల భారత కాంగ్రెస్ సమావేశాలు బెజవాడలో జరిగాయి. గాంధీజీ వెంకయ్యను ఆ సమా వేశానికి పిలిపించి కాషాయం, ఆకుపచ్చ రంగులు కలిగి, మధ్య రాట్నంగల ఒక జెండాను చిత్రించమని కోరారు. మహాత్ముడు సూచించిన ప్రకారంగానే, మార్చి 31న ఒక జెండాను సమ కూర్చాడు వెంకయ్య. అనంతరం వచ్చిన ఆలోచనల మేరకు, సత్యం, అహింసలకు ప్రత్యక్ష నిదర్శనమైన, తెలుపు రంగు కూడా ఉండాలని గాంధీజీ అభిప్రాయ పడగా, వెంకయ్య ఆ జెండాలో అదనంగా తెలుపు రంగును చేర్చి, నేటి త్రివర్ణ పతాకాన్ని దేశానికి ప్రసాదించారు.



"మడత పెడితే పిడికెడే కానీ, కోటానుకోట్ల భారతీయుల ప్రియ వస్త్రం"గా "గాంధీజీ"చే, వెంకయ్య రూపకల్పన చేసిన జాతీయ పతాకం ప్రశంసా పాత్రమైంది. 1947, జూలై 22 వ తేదీన భారత రాజ్యాంగ సభలో నెహ్రూ జాతీయ జెండా గురించి ఒక తీర్మానం చేస్తూ, మునుపటి త్రివర్ణ జెండాలోని రాట్నాన్ని తీసేసి, దాని స్థానంలో అశోకుని ధర్మచక్రాన్ని చిహ్నంగా ఇమిడ్చారు. చిహ్నం మార్పు తప్పితే పింగళి వెంకయ్య రూపొందించిన జెండాకు నేటి జెండాకు తేడా ఏమీ లేదు. అశోకుని ధర్మచక్రం మన పూర్వ సంస్కృతికి సంకేతం.1947 ఆగస్టు 15 న బ్రిటిష్ వారి నుండి భారతదేశం స్వాతంత్ర్యం పొందటానికి కొద్ది రోజుల ముందు, 1947 జులై 22న న జరిగిన రాజ్యాంగ అసెంబ్లీ సమావేశంలో భారత జాతీయ పతాకాన్ని ఇప్పుడు ఉన్న రూపంలో స్వీకరించారు. స్వతంత్ర భారతదేశ జాతీయపతాకాన్ని నిర్ణయించడానికి రాజ్యాంగసభ, 1947 జూన్ 23న బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, కె.ఎం.పణిక్కర్, సరోజినీ నాయుడు, రాజాజీ, కె.ఎం.మున్షీ, బి.ఆర్.అంబేద్కర్ లతో ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ 1947 జూలై 14న కాంగ్రెస్ పతాకాన్నే అన్ని పార్టీలకు, మతాలకు ఆమోదయోగ్యమయ్యే మార్పులతో జాతీయపతాకంగా స్వీకరించాలని నిర్ణయించింది. దాంట్లో మతపరమైన సూచికలేవీ ఉండరాదని తీర్మానించింది. చరఖా స్థానంలో సారనాథ్ స్థూపంలోని ధర్మచక్రాన్ని చేర్చారు. ఈ కొత్త పతాకాన్ని స్వతంత్ర భారత జాతీయపతాకంగా ఉద్వేగభరిత వాతావరణంలో 1947 ఆగష్టు 15 నాడు ఆవిష్కరించారు.పింగళి వెంకయ్య 1906 నుంచి 1922 వరకు భారత జాతీయోద్యమం లోని వివిధ ఘట్టాలలో పాల్గొన్నారు. వందే మాతరం, హోమ్‌రూల్ ఉద్యమం, ఆంధ్రోద్యమం లాంటి ప్రసిద్ధ ఉద్యమాలలో ప్రధాన పాత్రధారిగా ఉన్నారు. భారత దేశానికి తిరిగి వచ్చిన తర్వాత ఆయన బెంగుళూరు, మద్రాసు లలో "రైల్వే గార్డు"గా పనిచేశారు. ఆ తరువాత కొంత కాలము బళ్లారిలో "ప్లేగు అధికారి"గా ప్రభుత్వ ఉద్యోగము చేశారు. వెంకయ్యలో ఉన్న దేశభక్తి ఆయనను ఎంతో కాలము ఉద్యోగము చేయనివ్వలేదు.

1906 నుండి 1922 వరకు జాతీయోద్యమాలతో పాటు మునగాల పరగణా నడిగూడెంలో జమీందారు రాజా బహదూర్ నాయని రంగారావు కోరిక మేరకు, నడిగూడెంలో నివాస ముండి, పత్తి మొక్కలలోని మేలు రకముల పరిశోధనలో వినియోగిం చారు. నడిగూడెంలో వ్యవసాయ క్షేత్రాన్ని నిర్మించాడు. ఈ పరిశోధనలలో "కంబోడియా పత్తి" అను ఒక ప్రత్యేక రకమైన పత్తి మీద విశేష కృషి చేశారు. ఆయన కృషిని ఆనాటి బ్రిటీషు ప్రభుత్వముకూడా గుర్తించడముతో ఆయనకు "పత్తి వెంకయ్య" అని పేరు వచ్చింది.తరువాత నెల్లూరు చేరి, 1924 నుండి 1944 వరకు అక్కడే ఉంటూ మైకా (అభ్రకం) గురించి పరిశోధన చేశారు. వజ్రకరూరు, హంపిలలో ఖనిజాలు, వజ్రాలు గురించి విశేషంగా పరిశోధనలు జరిపి ప్రపంచానికి తెలియని వజ్రపు తల్లిరాయి అనే గ్రంథం రాసి 1955లో దాన్ని ప్రచురించారు. దేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత ప్రభుత్వం వెంకయ్యను ఖనిజ పరిశోధక శాఖ సలహాదారుగా నియమించింది. ఆ పదవిలో ఆయన 1960 వరకు పనిచేసారు.అయితే వెంకయ్య జీవిత చరమాంకం దయనీయ స్థితిలో ముగిసింది.1960 లో భారత ప్రభుత్వం భూగర్భ ఖనిజాలు సంస్థ సలహాదారునిగా వెంకయ్యకు ఇచ్చే గౌరవ వేతనాన్ని సైతం నిలిపి వేసింది. వృద్ధాప్యంలో ఆర్థిక బాధలు ఆయనను చుట్టు ముట్టాయి. మిలటరీలో పని చేసినందుకు విజయవాడ చిట్టినగరులో ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో, ఆయన గుడిసె వేసుకొని దారిద్ర్య జీవితాన్ని గడపవలసి వచ్చింది. జీవితాంతం దేశం కొరకు, స్వాతంత్ర్యం కొరకు పోరాడిన వెంకయ్య చివరి రోజుల్లో తిండికి కూడా మొహం వాచి, నానా అగచాట్లు పడినట్లు ' త్రివేణి ' సంపాదకులు డా. భావరాజు నరసింహారావు పేర్కొన్నారు. అంతిమదశలో విజయ వాడలో డా. కె.ఎల్.రావు, డా.టి.వి.ఎస్.చలపతిరావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు ముస్నగు పెద్దలు 1963 జనవరి 15న వెంకయ్యను సత్కరించి, కొంత నిధిని అందించారు. కన్నుమూసే ముందు ఆయన చివరి కోరికను వెల్లడిస్తూ " నా అంత్య దశ సమీపించింది. నేను చనిపోయిన తర్వాత త్రివర్ణ పతాకాన్ని నా భౌతిక కాయంపై కప్పండి. శ్మశానానికి చేరిన తర్వాత ఆ పతాకం తీసి అక్కడ ఉన్న రావి చెట్టుకు కట్టండి. ఇది నా తుది కోరిక " అన్నారు. ఆత్మాభిమానానికి మారుపేరైన వెంకయ్య, కడు పేదరికాన్ని అనుభవిస్తూ, 1963 జూలై 4న విజయవాడలో తుది శ్వాస వదిలారు. 1964 లో జూలైలో నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, వెంకయ్య చిత్రపటాన్ని ఆవిష్క రించినా, విజయవాడ గాంధీ హాల్ నందు విగ్రహ విష్కరణ జరిగినా, భారతీయులు ఆచంద్ర తారార్కం గుర్తుంచు కోవలసిన పింగళి వెంకయ్యకు... రావలసిన గౌరవం రాకపోవడం నిజంగా బాధాకరం. గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదులో ట్యాంక్ బండ్ పై ఆయన కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేసి ఆయన దర్శన భాగ్యం ప్రజలకు లభింపజేసి, కొంతలో కొంతైనా ప్రజలకు గుర్తుండేలా చేసింది.

-రామ కిష్టయ్య సంగనభట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,
కాలమిస్ట్...9440595494

---

### విశ్వ రహస్యాలను

## విడమర్చి చెప్పిన న్యూటన్



**మార్చి 31... సైన్స్ పితామహుడు**
**సర్ ఐజాక్ న్యూటన్ వర్ధంతి**

అధునిక సైన్సును కొత్త పుంతలు తొక్కించిన మహనీయుడు న్యూటన్. గణిత శాస్త్రంలోనూ అంతటి ప్రతిభాశాలి, అంతటి ప్రభావశీలి మరొకరు లేరు. ఆయన కాలంలో ఆయననూ ఆయనలాంటి వారినీ ప్రకృతి తాత్వికులుగా పిలిచేవారు.మానవ ప్రపంచానికి విశ్వ రహస్యాలను విడమర్చి చెప్పిన "సర్ ఐజాక్ న్యూటన్" ఒక ఆంగ్ల భౌతిక, గణిత, ఖగోళ శాస్త్రవేత్త. ఈయన ఓ సిద్ధాంత కర్త మరియు తత్వవేత్త కూడా. ప్రకృతిసిద్ధమైన తత్వశాస్త్రం సైన్సుగా ఎలా పరిణామం చెందిందన్న అంశంపై చేసిన ఎనలేని కృషికిగానూ ఆధునిక ప్రపంచం అంతా ఆయనను "సైన్సు పితామహుడు"గా కీర్తించింది. ప్రపంచంలోనే మేటి శాస్త్రవేత్తల్లో ఒకరిగా పేరు తెచ్చుకున్నారు. ఈ రోజు అంతరిక్షంలోకి రాకెట్లలో రివ్వున దూసుకెళు తున్నామంటే, అందుకే న్యూటన్ ప్రతిపాదించిన సిద్ధాంతాలే కారణం.విశ్వ రహస్యాలను మానవాళికి విశ్లేషించి చెప్పిన న్యూటన్ జనవరి 4, 1643వ సంవత్సరంలో ఇంగ్లండ్‌కు దగ్గర్లోగల ఉల్‌తోప్ అనే గ్రామంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. న్యూటన్ చిన్నప్పుడు స్కూల్లో చదువుకంటే ఇతర సైన్సు పుస్తకాలు చదవటం, పెద్ద వస్తువుల్ని చూసి వాటినే చిన్న సైజులో తయారు చేయటం లాంటి పనులు చేస్తుండేవాడు. అలా చిన్న చిన్న మిషన్లు, నీటి గడియారం, ఎండలో పనిచేసే గడియారంలాంటివి కూడా ఆయన తయారు చేశాడు. ఆయన చేతిలో రూపుదిద్దుకున్న ఈ వస్తువులన్నీ ఇప్పటికీ లండన్ రాయల్ సొసైటీ మ్యూజియంలో ఉన్నాయి.1661 లో ఉన్నత విద్య కోసం కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో చేరిన న్యూటన్.. గణిత, భౌతిక, ఖగోళ శాస్త్ర పరిశోధనలపై మక్కువ పెంచుకున్నాడు. ఆ తరువాత అక్కడే ప్రొఫెసర్‌గా నియమితుడైన న్యూటన్, 1667లో పరావర్తన దూరదర్శినిని నిర్మించి సంచలనం సృష్టించాడు. చిన్నతనంలో చెట్టు నుంచి రాలిన యాపిల్‌ను గమనించిన న్యూటన్ అందుకు కారణాన్ని అన్వేషించే క్రమంలో గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు.భూమి, చంద్రుడు, గ్రహాలు, సూర్యుడు సహా విశ్వంలోని వస్తువులపై గురుత్వ శక్తి ఎలా పని చేస్తుందో వివరిస్తూ విశ్వ గురుత్వ నియమాన్ని ప్రతిపాదిస్తూ, గమన సూత్రాలను నిర్వచించాడు.గురుత్వాకర్షణ శక్తి గురించి, న్యూటన్ ప్రతిపాదించిన మూడు గమన నియమాల గురించి ప్రస్తావించాడు. తరువాతి మూడు శతాబ్దాల పాటు భౌతిక ప్రపంచానికి సైన్సు దృక్కోణంగా వెలుగొందిన యాంత్రిక శాస్త్రానికి తరువాత ఆధునిక ఇంజనీరింగ్ కూ ఈ గ్రంథమే పునాది. ఏదైనా ఒక వస్తువు యొక్క గమనం, భూమి మీదైనా లేక ఇతర గ్రహాలమీదైనా ఒకే రకమైన నియమాల మీద ఆధారపడి ఉంటుందని నిరూపించాడు. దీనికి ఆధారంగా కెప్లర్ నియమాలకూ మరియు గురుత్వాకర్షణ సిద్ధాంతాలకూ గల సామ్యాన్ని దృష్టాంతంగా చూపాడు. దీంతో సూర్య కేంద్రక సిద్ధాంతంపై పూర్తిగా అనుమానం తొలిగిపోవడమే కాకుండా ఆధునిక సైన్సు అభివృద్ధి కొత్త పుంతలు తొక్కింది.విజ్ఞాన శాస్త్ర రంగం మీదకు ఐన్ స్టయిన్ వచ్చేదాకా మూడు దశాబ్దాల పాటు శాస్త్ర సామ్రాజ్యాన్ని ఏకఛత్రాధిపత్యంగా ఏలినవాడు ఐసాక్ న్యూటన్. ఇప్పటికీ ఆయన చలన సూత్రాలు కొన్ని పరిమితులకు లోబడి సజావుగా పనిచేస్తోనే ఉన్నాయి.

మొదటి సూత్రము

"బాహ్యబల ప్రయోగము లేనంత వరకు చలన స్థితిలో ఉన్న వస్తువు చలన స్థితిలోను, నిశ్చల స్థితిలో ఉన్న వస్తువు నిశ్చల స్థితిలోనూ ఉంటుంది". ఈ వస్తు ధర్మాన్ని జడత్వము అంటారు.

రెండవ సూత్రము

"ఒక వస్తువు ద్రవ్యవేగంలోని మార్పు ఆ వస్తువు పై ప్రయోగించిన బలానికి అనుపాతముగా ఉంటుంది. మరియు ఆ బలం ప్రయోగించిన దిశలో ఉంటుంది

న్యూటన్ మూడవ నియమం


చర్యకు ప్రతి చర్య సమనంగా ఉండి వ్యతిరేక దిశలో పనిచేయును. భౌతిక శాస్త్ర భావనలను వివరిస్తూ "ప్రిన్సిపియా మేథమేటికా" అనే గ్రంథాన్ని రచించాడు. కాంతిపై న్యూటన్ చేసిన పరిశోధనల ఫలితంగా "దృశాశాస్త్రం" పుట్టింది.మూడు శతాబ్దాల పాటు భౌతిక ప్రపంచానికి సైన్సు దృక్కోణంగా వెలుగొందిన యాంత్రిక శాస్త్రానికి తరువాత ఆధునిక ఇంజనీరింగ్ కూ ఈ గ్రంథమే పునాది. ఏదైనా ఒక వస్తువు యొక్క గమనం, భూమి మీదైనా లేక ఇతర గ్రహాలమీదైనా ఒకే రకమైన నియమాల మీద ఆధారపడి ఉంటుందని నిరూపించాడు. దీనికి ఆధారంగా కెప్లర్ నియమాలకూ, గురుత్వాకర్షణ సిద్ధాంతాలకూ గల సామ్యాన్ని దృష్టాంతంగా చూపాడు.ఆయనకు 1672లో రాయల్ సొసైటీ ఫెలోషిప్ లభించింది. అప్పటి వరకూ ప్రకృతి శాస్త్రంలో ఒక భాగంగా ఉన్న భౌతిక శాస్త్రాన్ని న్యూటన్ ఆవిష్కరణలు, సిద్ధాంతాల వల్ల ప్రత్యేక శాస్త్రంగా గుర్తించారు. అందుకే న్యూటన్‌ను భౌతిక శాస్త్ర పితామహుడు అంటారు. 1705లో బ్రిటిష్ ప్రభుత్వం "సర్" అని బిరుదునిచ్చి సత్కరించింది. ఇక అప్పటినుంచి ఐజాక్ న్యూటన్ కాస్తా సర్ ఐజాక్ న్యూటన్‌గా మారిపోయారు. ఆ తరువాత కూడా ఎన్నో మైలురాళ్లను అధిగమించిన న్యూటన్ తన 85 సంవత్సరాల వయస్సులో మార్చి 31, 1727న మరణించారు.

-రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

---

## సంఘటితతమే లక్ష్యంగా డాక్టర్ హెడ్గేవార్ జీవితం

విలక్షణమైన సంస్కృతి, సాంప్రదాయాలకు చిరునామాగా భారత్ ఎంతో ప్రత్యేకతను సంతరించుకుంది. కర్మభూమి గా,వేద భూమి గా విభిన్నమైన లక్షణాలను కలిగి ఉన్న అఖండ భారతం మనది. భారతదేశానికి స్వతంత్రం సాధించడానికి ఎందరో మహా పురుషులకు జన్మభూమిగా మారిన పరమ పవిత్రమైన నేల. అలాంటి మహా పురుషులలో డాక్టర్ కేశవ్ బలరాం హెడ్గేవార్ ఒకరు.ఈ మహనీయుడు అటు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొంటూనే స్వాతంత్ర్య సాధించిన అనంతరం భారతదేశాన్ని ఏ విధంగా రక్షించుకోవాలని వినూత్నమైన ఆలోచన చేసేవారు. హెడ్గేవార్ పూర్వీకులు తెలంగాణ లోని మహారాష్ట్ర సరిహద్దుకు సమీపానగల బోధన్ తాలూకాలోని కందకుర్తి అనే చిన్న గ్రామానికి చెందినవారు. ఈ గ్రామం వద్ద గోదావరిలో మంజీర, హరిద్ర నదులు కలసి త్రివేణి సగమం ఏర్పడుతుంది. హెడ్గేవర్ వాళ్ళ కుటుంబం తొలినాళ్లలో ఇక్కడే ఉండేవారు. సాంప్రదాయ కుటుంబంలో జన్మించి చిన్నతనం నుండి భారతదేశం దాని యొక్క సనాతన ధర్మం ,హైందవ సాంప్రదాయాలు గురించి తెలుసుకున్నారు.



హెడ్గేవార్ 1889 ఏప్రిల్ 1న మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో మరాఠీ దేశస్థ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు .ఆయన ముత్తాత నరహర్ శాస్త్రి ప్రస్తుత తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా కందకుర్తి నుండి నాగ్‌పూర్‌కు వలస వచ్చారు. ఆయన తల్లిదండ్రులు బలిరామ్ పంత్ హెడ్గేవార్ మరియు రేవతిబాయి , సామాన్యులు. హెడ్గేవార్‌కు పదమూడు సంవత్సరాల వయసులో ఆయన తల్లిదండ్రులు ఇద్దరూ 1902లో ప్లేగు మహమ్మారితో మరణించారు. హెడ్గేవార్ మామ ఆయనకు మంచి విద్యను కొనసాగించేలా చూసుకున్నారు మరియు బిఎస్ మూంజే యువ హెడ్గేవార్‌కు పోషకుడు మరియు తండ్రి అయ్యాడు.అతను నాగ్‌పూర్‌లోని నీల్ సిటీ హైస్కూల్‌లో చదువుకున్నాడు, అప్పటి బ్రిటిష్ వలస ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను ఉల్లంఘించి వందేమాతరం పాడుతూ అక్కడి నుండి బహిష్కరించబడ్డాడు. ఫలితంగా, అతను యావత్మల్‌లోని రాష్ట్రీయ విద్యాలయంలో మరియు తరువాత పూణేలో తన ఉన్నత పాఠశాల విద్యను కొనసాగించాల్సి వచ్చింది. మెట్రిక్యులేషన్ తర్వాత, 1910లో బిఎస్ మూంజే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సభ్యుడు , తరువాత హిందూ మహాసభ అధ్యక్షుడయ్యాడు అతనిని వైద్య విద్యను అభ్యసించడానికి కోల్‌కతాకు పంపాడు . జూన్ 1916లో కలకత్తా మెడికల్ కాలేజీ నుండి ఎల్ఎంఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత , అతను ఒక సంవత్సరం పాటు అప్రెంటిస్‌షిప్ పూర్తి చేసి 1917లో వైద్యుడిగా నాగ్‌పూర్‌కు తిరిగి వచ్చాడు. స్వామి వివేకానంద, అరబిందో లాంటి హిందూ సామాజిక ఆధ్యాత్మిక సంస్కర్తల భావజాలానికి ఆకర్షితులయ్యారు. ఐక్య భారతదేశం కోసం పూర్తి స్వాతంత్ర్యం సాధించడానికి దానిని ఒక సాధనంగా మార్చడం లక్ష్యంగా హెడ్గేవార్ 1925లో విజయదశమి రోజున రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ని స్థాపించారు . హెడ్గేవార్ తన హిందూ సంస్థకు రాష్ట్రీయ (జాతీయ) అనే పదాన్ని సూచించాడు, ఎందుకంటే అతను రాష్ట్రీయతో హిందూ గుర్తింపును తిరిగి నొక్కిచెప్పాలనుకున్నాడు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపనలో హిందువులను, యువతకు మాతృభూమికి కేటాయించటానికి శిక్షణ ఇచ్చే పద్ధతి చాలా అసాధారణమైనది. ఇంతకు ముందు లేదా తరువాత ఎవ్వరూ ప్రయత్నించలేదు. అతను తన ప్రతిపాదిత సంస్థకు ఓటింగ్ ద్వారా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అని పేరు పెట్టాడు. దేనిలో తన స్వంత ప్రాధాన్యతను చూపించలేదు. ఆర్ఎస్ఎస్ స్థాపించబడినప్పటికీ, 1926 ఏప్రిల్ లో మొదటి శాఖ ప్రారంభించడానికి ముందు దీని సరైన నిర్వహణ కోసం నెలల తరబడి ప్రయోగాలు చేశాడు. అతను ప్రారంభంలో మరాఠీ-హిందీ ప్రార్థనను ఎంచుకున్నాడు, కాని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శాఖలు విస్తరించినప్పుడు పొరుగు రాష్ట్రాల్లో, అతను తన బృందంతో కలిసి ఒక కొత్త సంస్కృత ప్రార్థన, వ్యాయాయము ఇవ్వడం వంటివి ఎన్నుకున్నారు. డాక్టర్ కె బి హెడ్గేవార్ ఆర్ఎస్ఎస్ కోసం బట్టలు (యూనిఫాం) ఎంపిక నుండి చూడవచ్చు. అతను ఖాదీ, కుర్తా పైజామా మొదలైనవాటిని నిర్ణయించుకున్నాడు, అయితే మిలిటరీ లాంటి పాశ్చాత్య యూనిఫాంను నిక్కరు, చొక్కా, మిలిటరీ తరహా బూట్లు మొదలైనవాటిని ఎంచుకున్నాడు. ఎందుకంటే, వ్యాయామాలు, ఆటలు, సైనిక లాంటి క్రమశిక్షణ ఈ యూనిఫారం గుర్తు చేస్తుందని, అవి ఎక్కువ కాలం ఉండేవి, ధరలో తక్కువ ఖరీదు అయినవి. అతను బ్రిటీష్ వాయిద్యాలను కూడా ఉపయోగించే ఒక సంగీత బృందాన్ని పరిచయం చేశాడు. సంగీత గమనికలు కూడా బ్రిటీష్ నుండి తీసుకున్నాడు, తరువాత భారతీయ సంగీతమును వాడుకున్నాడు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ హిందూ సమాజానికి, ఆర్ఎస్ఎస్ సామర్థ్యం గురించి, డాక్టర్ కె బి హెడ్గేవార్ యొక్క సంస్కరణవాద ఉత్సాహాన్ని గురించి చాలామందికి తెలియదు.ఆర్.యస్.యస్. స్థాపన సమయంలో హెడ్గేవార్ ని అనుసరించి ఉన్నవారిలో భయ్యాజి దాణె, భావురావ్ దేవరస్, బాలసాహెబ్ దేవరస్, వ్యంకప్ప పాట్కి, అప్పాజి జోషి ముఖ్యులు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లోనే మహిళా విభాగాన్ని ప్రారంభించాల్సిన అవసరాన్ని గుర్తించి, రాష్ట్ర సేవికా సమితిని స్థాపనలో కీలకపాత్ర పోషించాడు. 1921లో ఒక ఏడాది పాటు జైలు శిక్ష అనుభవించారు. హిందూ మహాసభలో సభ్యుడిగా చేరి చాలా కాలం పాటు అందులో కొనసాగారు. భారతీయులపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించడానికి స్వయంగా సేవ చేయగల ఆలోచనలు కలిగిన వాళ్లను ఏకం చేయడం కోసం ఆర్ఎస్ఎస్ ను బలోపేతం చేయడానికి శ్రీకారం చుట్టారు. నాడు ఆరుగురు సభ్యులతో మొదలైన సంస్థ నేడు సుమారు 50 లక్షలకు పైగా స్వయంసేవకుతో వెలుగొందుతుంది. భారతదేశ నైతిక ,సాంస్కృతిక , ఆధ్యాత్మిక ,సాంప్రదాయాలను సంరక్షించడమే ఈ సంస్థ ప్రధాన ఆశయం.ఇందులో భాగంగా హైందవాన్ని ఒక మతంగా కాకుండా ఒక జీవన విధానంగా ఈ సంస్థ భావిస్తుంది. భారతదేశ జాతిని, భారత దేశ ప్రజలను భరతమాతగా భావించి వారికి విశేషమైన సేవలు అందించడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం. ఈ సంస్థకు గుర్తుగా కాషాయ జెండాను ఎంచుకున్నారు.ఈ సంస్థ సర్వోన్నత నాయకత్వాన్ని సర్ సంఘ్ చాలక్ గా పేర్కొంటారు. సంఘ్ స్థాపించినప్పటి నుండి 1940 వరకు సర్ సంఘ్ చాలక్ గా డాక్టర్ జీ కొనసాగారు. ఇప్పటివరకు ఆరుగురు సర్ సంఘ్ చాలక్ లుగా తమ సేవలందించారు. 2009మార్చి21 నుండి మోహన్ భగవత్ సర్ సంఘ్ చాలక్ గా కొనసాగుతున్నారు. 1928 సంవత్సరంలో దాదాపు 99 మంది యువకులు ఆర్ఎస్ఎస్ భావజాలానికి ఆకర్షితులై సంఘంలో చేరడం జరిగింది.అప్పుడు డాక్టర్ జీ ఒక పవిత్రమైన ప్రార్థనను వారికి బోధించడం జరిగింది. అదే ప్రార్థనను నేటికి ఆర్ఎస్ఎస్ అనుసరిస్తూ వస్తుంది. ఈ ప్రయాణంలో ఆర్ఎస్ఎస్ ఎన్నో పదుల సంఖ్యలో దాని అనుబంధ సంస్థలను స్థాపించింది. అందులో ప్రధానంగా దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టిస్తున్న భారతీయ జనతా పార్టీ ఒకటి బజరంగ్ దళ్, అఖిలా భారతీయ విద్యార్థి పరిషత్,వనవాసి కళ్యాణ్ పరిషత్ ఇలా మొదలైన సంస్థలు దాని క్షేత్రంగా కార్యకలాపాలు కొనసాగిస్తూ ఉన్నాయి. వీటన్నిటినీ కలిపి సంఘ్ పరివార్ సంస్థలు అంటారు. భారతీయ ప్రాచీన సాంప్రదాయాలను రక్షించడంలో భాగంగా స్వయంసేవకులు నిస్వార్థంగా సేవ చేయడం ఈ సంస్థ గొప్ప లక్షణం. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ను అనేక వివాదాలకు కేంద్ర బిందువుగా అభివర్ణించిన సంఘ్ మాత్రం రాళ్లను,పూలను సమానంగా స్వీకరిస్తూ క్రమశిక్షణతో ఒక బలమైన ఆత్మవిశ్వాసంతో అనునిత్యం సేవలో ముందుకు నిలుస్తూ ఉండడం ఈ సంస్థ గొప్పతనం.స్వాతంత్ర ఉద్యమంలో అత్యంత కీలక ఘట్టమైన క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఉండడం చాలా గొప్ప విషయం.1938 సంవత్సరం డిసెంబర్ నాగపూర్ ఆర్ఎస్ఎస్ శిక్ష వర్గాలో స్వాతంత్ర్య సమరయోధుడు వీరసావర్కర్ పాల్గొనడం జరిగింది. ఆ ఏడాది బాంబే ప్రెసిడెన్సీ ప్రభుత్వ ఉద్యోగులు సంఘ్ నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొన వద్దని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అదే సమయంలో డాక్టర్ జీ హైదరాబాద్ లో నిజాం పాలకులకు వ్యతిరేకంగా హిందూ యువక్ పరిషత్ ను స్థాపించి భాగ్యనగర్ విముక్తి సంగ్రహ్ పేరుతో ఉద్యమించడం జరిగింది. ఆర్ఎస్ఎస్ దేశంలో ఏ మూలన విపత్తు సంభవించిన సహాయం చేయడంలో ఆపద్బాంధవులా ఉంటుంది. వరదలు, భూకంపాలు, దాడులు, అల్లర్లు ఇలా ఎలాంటి ఆపదలు వచ్చిన సమయంలో సేవ చేయడం కోసం అహర్నిశలు పాటుపడుతుంది.దేశంలో జరిగే అకృత్యాలను, విపత్కర సంఘటనలను ముందే పసిగట్టి ప్రభుత్వాలకు తమ సలహాలను తెలియజేస్తుంది. దేశ ప్రజల సంక్షేమానికి దేశ రక్షణకై తీసుకోవాల్సిన చర్యల గురించి అవలోకనం చేసి సూచనలు చేస్తుంది. ఆర్ఎస్ఎస్ అనేది ఒక కరడు కట్టిన హిందూ భావజాలం కలిగిన సంస్థగా కొందరు ప్రచారం చేసిన అది భారతదేశ ఖ్యాతిని,ఘన కీర్తిని కాపాడుటలో తన వంతు కృషి చేస్తుంది. బాబ్రీ మసీద్ కూల్చివేత, గాంధీ హత్య ఇలా అనేక వివాదాలకు కేంద్ర బిందువు అని చెప్పిన చాలామందికి ఇది ఒక ఆరాధ్య దైవం. ఆర్ఎస్ఎస్ అనేది సేవా భారతి పేరా దాదాపు రెండు లక్షలకు పైగా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తుంది.1946 ఆగస్టు 16 కలకత్తాలో రెండు వర్గాల మధ్య ఉచకోత జరిగినప్పుడు ఎంతో సహాయ సహకారాలు అందించింది. 1947 జూన్ 3 దేశవిభజన సమయంలో అల్లర్లు జరిగి పంజాబ్ ,బెంగాల్ సరిహద్దు రాష్ట్రంలో అనేక దాడులు జరిగాయి అప్పుడు 3 వేలకు పైగా సహాయ శిబిరాలు ఏర్పాటు చేసి సంఘ్ తన ఔదార్యాన్ని చాటుకుంది.1952 సంవత్సరం దేశంలో గో హత్యను నిషేధించాలని దాదాపు కోటి మందికి పైగా సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టి ప్రభుత్వాలకు పంపింది. భారతీయుడు సాటి భారతీయునికి ఎప్పుడూ పరాయివాడు కాదని నమ్మి అందరిని సంఘటితం చేసి ఒకేతాటి మీదికి తీసుకురావడం కోసం ఆర్ యస్ యస్ అవిరళంగా కృషి చేస్తుంది. దేశభక్తి భావజాలం,జాతీయత అంశాలపై నిరంతరం యువతను జాగృత పరిచే నిస్వార్థమైన సేవకు మారుపేరు ఆర్ఎస్ఎస్. ఆర్ఎస్ఎస్ లోకి అన్ని వర్గాల వారు ఆహ్వానితులే కానీ వారి ఎజెండా మాత్రం దేశభక్తి,

సేవ గుణం, క్రమశిక్షణ కలిగి ఉండడం. దేశ పురోగతిలో ఆర్ఎస్ఎస్ ఎన్నో అంశాల్లో జరగని ముద్రవేసి క్రమశిక్షణ అంటే ఆర్ఎస్ఎస్. ఆర్ యస్ యస్ అంటే క్రమశిక్షణ అనే విధంగా ఎంతో మంది మహనీయుల గుర్తింపు పొందింది. ఆర్ఎస్ఎస్ స్థాపించి సుమారు వంద సంవత్సరాలు కావస్తున్నా క్రమంలో ఇంత గొప్పగా ఒక సంస్థ అంతులేని అభిమానాన్ని పొందడం చాలా అరుదుగా చెప్పవచ్చు. డా.హెడ్గేవార్ జీవితం నేటి తరం యువతకు ఆదర్శనీయం. ఆయన ఆలోచన విధానం ఆచరణీయం. భవిష్యత్ తరాల పట్ల ఆయన దృష్టికోణం చాలా అభినందనీయం. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల మరియు సనాతన ధర్మ పరిరక్షణ పట్ల ఆయన చేసిన కార్యక్రమాలు, విధానాలు నేటికి ఆర్ యస్ యస్ అనే సంస్థ రూపంలో గొప్ప ఆదరణ పొంది ఎంతో మందిని జాగృతం చేస్తున్నాయి. ఉగాది పర్వదినం సందర్భంగా డా.హెడ్గేవార్ జయంతి కావున ఆయన సేవలను స్మరించుకోవడం మనందరి బాధ్యతగా భావించాలి.

-వంశీకృష్ణ గౌడ్.బండి
రంగయ్యపల్లి, రేగొండ
జయశంకర్ భూపాలపల్లి.

# తొలి పీ4 కుటుంబంగా కడియం నరసింహా, సుశీల ఎంపిక




**అమరావతి, మార్చి 30 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో పీ4 విధానం ప్రారంభమైంది. అమరావతి వెలగపూడి సచివాలయం వద్ద సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. జీరో పావర్టీ లక్ష్యంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా తొలి పీ4 కుటుంబంగా కడియం నరసింహా, సుశీలను ఎంపిక చేశారు. ఈ మేరకు వాళ్లతో మాట్లాడారు. వారి సంపాదన, పని, జీవన విధానం, పిల్లల చదువులు అడిగి తెలుసుకున్నారు. అలాగే కొంతమంది విద్యార్థుల లక్ష్యాలు, ఆశయాలను తెలుసుకున్నారు. రాడ్డు బెండింగ్ పనికి వెళ్తున్న యువకుడితోనూ సీఎం చంద్రబాబు మాట్లాడారు. తమ అక్కను డాక్టర్ చేసేందుకే తాను పనికి వెళ్తున్నట్లు యువకుడు తెలిపారు. కొడుకును చదివించకుండా కూతురుని చదివించడంపై తల్లిని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. కుటుంబం మొత్తం కలిసి మాట్లాడుకుని కూతురుని డాక్టర్ చేసేందుకు తామందరం కష్టపడి చదివిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చలించిపోయారు. కుటుంబం చెప్పిన బాధను అర్థం చేసుకోవాలని తెలిపారు. పేదల కుటుంబంలో పుట్టినంత మాత్రాన ఆశయాలు ఎక్కువగా ఉంటాయని, సరైన వనరులు, సలహాలు లేక వాళ్ల లక్ష్యాలను అందుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. అలాంటి వారిని పైకి తీసుకొచ్చేందుకు పీ4 కార్యక్రమం తీసుకొచ్చినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు.

# ఏపీలో ఇప్పట్లో మంత్రివర్గ విస్తరణ లేనట్టే.?



**గుంటూరు, మార్చి 30 (నినాదం న్యూస్):** ఏపీలో ఇప్పట్లో మంత్రి వర్గ విస్తరణ ఉండదని తెలుస్తోంది. జన సేనాని పవన్ కళ్యాణ్ సోదరుడు, ప్రస్తుత ఎమ్మెల్సీ నాగబాబుకు మంత్రి వర్గంలో చేర్చుకోవాలని రాజ్యసభ ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారు. ఆ మేరకు నాగబాబును ఎమ్మెల్సీని కూడా చేశారు. ఉగాది తర్వాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని ప్రచారం జరిగింది. కొందరు ఆశావహుల ప్రయత్నాలు కూడా ప్రారంభించారు. ఐతే ఇప్పుడే మంత్రి వర్గ విస్తరణ వద్దని తాజాగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారని విశ్వసనీయంగా తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కూడా కాలేదు. ఏడాది లోపే మంత్రి వర్గ విస్తరణ చేసి కొందరు మంత్రులను తొలగిస్తే అసమ్మతి నెలకొంటుందని అభిప్రాయంతో భావించినట్టు సమాచారం. మంత్రి పదవులు ఇచ్చి ఏడాది కాకముందే కొందరిని తొలగిస్తే కూటమి పార్టీలకు చెడ్డ పేరు వస్తుందని ఎమ్మెల్యేలతో పాటు క్యాడర్‌కు రాంగ్ సిగ్నల్స్ వెళతాయని కూడా బాబు, పవన్‌లు భావిస్తున్నట్టు సమాచారం. కొంత కాలం గడిచిన తర్వాత నాగబాబు మంత్రి పదవి గురించి ఆలోచిద్దామని, అప్పటి వరకు పార్టీ బాధ్యతలలో కొనసాగించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారని తెలిస్తోంది. మొత్తం మీద ఏపీలో ఇప్పట్లో మంత్రి వర్గ విస్తరణ లేనట్టే.

# వెంకన్న గుడిలో.. ముస్లింల ప్రత్యేకపూజలు



**అమరావతి, మార్చి 30 (నినాదం న్యూస్):** రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉగాది సంబురాలు అంబరాన్ని అంటుతున్నాయి. తెలుగు ప్రజలందరూ ఉగాది పర్వదినం సందర్భంగా ఉదయాన్నే లేచి.. తలస్నానం చేసి ఇష్టదైవాన్ని దర్శించుకుంటారు. ఈ ఏడాదంతా బాగుండాలని కోరుకుంటారు. ఇక షడ్రుచుల ఉగాది పచ్చడిని కుటుంబ సభ్యులతో కలిసి ఆస్వాదిస్తారు. ఈ పండుగ సందర్భంగా ప్రజలు భక్షాలు చేసుకుంటారనే విషయం అందరికీ తెలిసిందే. కాగా.. ఉగాది పండుగ రోజున ఆంధ్రప్రదేశ్‌లో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. వైఎస్సార్ కడప జిల్లాలోని దేవుని కడప శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయానికి ముస్లింలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తెలుగు సంవత్సరాది విశ్వావసు నామ ఉగాది సందర్భంగా ముస్లిం మహిళలు వెంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

**స్థానిక పురాణాల ప్రకారం..** ముస్లింలు బీబీ నాంచారమ్మ తమ ఇంటి ఆడబిడ్డ, వెంకటేశ్వర స్వామి తమ ఇంటి అల్లుడు అంటూ చెప్పుకుంటారు. ఇక బీబీ నాంచారమ్మ ముస్లింల ఆడపడుచు కావడంతో.. చుట్టుపక్కల ఉండే ముస్లింలు వెంకటేశ్వర స్వామిని అల్లుడిగా భావిస్తుంటారు. ఈ నేపథ్యంలో ప్రతి ఏడాది ఉగాది సందర్భంగా తప్పకుండా ముస్లిం మహిళలు వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటారు. అల్లుడిగా భావిస్తూ.. పండుగకి ఇంటికి రావాలంటూ.. మొక్కుకుంటారు. ఉగాది పచ్చడిలో వేసే చింతపండు, బెల్లం, వేపపువ్వు ఇతర పదార్థాలు వేసి ఆలయానికి చేరుకుని స్వామి వారికి నివేదిస్తారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ ఆచారం తరతరాల నుంచి వస్తుందని అక్కడి వారు చెబుతున్నారు.

# కాంట్రాక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్




**అమరావతి, మార్చి 30 (నినాదం న్యూస్):** ఉగాదిరోజు కాంట్రాక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తోంది. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే.. ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వివిధ బిల్లుల చెల్లింపులు చేయనున్నట్లు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు. ఇందులో చిన్న కాంట్రాక్టర్లకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. సుమారు 17 వేల మందికి రూ.2వేల కోట్ల మేర చెల్లింపులు చేయనున్నట్లు తెలిపారు. గత 3, 4 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న నీరు-చెట్టు, పాట్ హెూల్ ఫ్రీ రోడ్లు, ఇరిగేషన్, నా బార్డు పనులకు పేమెంట్స్ చేస్తామని మంత్రి పయ్యావుల చెప్పుకొచ్చారు. పోలవరం ప్రాజెక్టు కోసం కొంత మొత్తం విడుదల చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించాలని సీఎం చంద్రబాబు ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో సీఎం మార్గదర్శకత్వంలో రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడానికి పని చేస్తున్నామని చెప్పారు. ఎన్ని ఇబ్బందులున్నా పెండింగ్ బిల్లులు చెల్లిస్తున్నాం అన్నారు.

## అన్నీ చిక్కుముడులే..

# ఒక్కొక్కటి విప్పుతున్నాం

• సీఎం చంద్రబాబు ఇంట్రెస్టింగ్ కామెంట్స్



**విజయవాడ, మార్చి 30 (నినాదం న్యూస్):** ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్ర రాష్ట్రం కళ తప్పిందని సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇవాళ విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ముందు అనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలను సమన్వయం చేస్తున్నామని కామెంట్ చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్రం కళ తప్పిందని అన్నారు. వైసీపీ సర్కార్ సృష్టించిన సమస్యలను తన రాజకీయ జీవితంలో ఎన్నడూ చూడలేదని తెలిపారు. అన్నీ చిక్కుముడులే.. ఒక్కో ముడిని విప్పుతున్నామని అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో హార్ట్‌వర్స్ కాదు.. స్మార్ట్ వర్క్ అవసరమని పేర్కొన్నారు. తాను ఒకప్పుడు ఐటీ, సెల్‌ఫోన్లను ప్రోత్సహించానని.. సెలఫోన్ తిండి పెండుతుందా అంటూ కొందరు తనపై కామెంట్లు చేశారని గుర్తు చేశారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేస్తూ.. వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చామని తెలిపారు. ఏ సర్టిఫికేట్ కావాలన్నా సెల్‌ఫోన్‌తో సందేశమిస్తే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా క్షణాల్లో అందజేస్తున్నామని అన్నారు. వ్యవసాయం, ప్రపంచ జ్ఞానం ఏఐ ద్వారా అందుతోందని కామెంట్ చేశారు. మార్గదర్శి-బంగారు కుటుంబం, రీ4 కార్యక్రమాలు ప్రారంభించి రాష్ట్రంలో పేదరిక నిర్మూలనుకు శ్రీకారం చుట్టబోతున్నామని అన్నారు. ఈ ఏడాది రూ. 3 లక్షల 22 వేల కోట్లు బడ్జెట్ పెట్టామని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో అందరికీ అవమానాలే ఉండేవని.. ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్‌తో అన్ని సుసాధ్యాలేనని అన్నారు. నెల్లూరు-చెన్నై మధ్య ప్రైవేటు రంగంలో రోడ్డు వేశామని, ఫలితంగా దేశంలో స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్ట్ వచ్చిందని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రంలో పేదవారు లేకుండా కృషి చేస్తామని.. ఒకవేళ అదే జరిగితే తన జన్మ చరితార్థం అవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు.

# జిల్లాలో భారీగా సీఐల బదిలీలు

**కడప, మార్చి 30 (నినాదం న్యూస్):** వైఎస్ఆర్ కడప జిల్లాలో సీఐలను భారీగా బదిలీ చేస్తూ కర్నూలు డిఐజి కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీల్లో తిరుపతి పీటీసీలో పనిచేస్తున్న యు సదాశివయ్య ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు, ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఎం.యుగంధర్ ను నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ స్టేషన్ కు, ఆళ్లగడ్డ స్టేషన్ లో పనిచేస్తున్న చిరంజీవిని కర్నూలు ఫ్యాక్షన్ కు బదిలీ చేశారు. అన్నమయ్య జిల్లాలో విఆర్ లో ఉన్న కె.యల్లమ రాజును కడప ఉమెన్స్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. ఉమెన్ పోలీస్ పోలీస్ స్టేషన్‌లో సిఐగా ఉన్న ఎం కృష్ణారెడ్డిని చెన్నూరు అప్ గ్రేడ్ స్టేషన్ కు బదిలీ చేశారు. చెన్నూరు లో పనిచేస్తున్న పురుషోత్తం రాజును వైఎస్ఆర్ జిల్లా కేంద్రంలోని స్పెషల్ బ్రాంచ్ -1కు బదిలీ చేశారు .ఎస్బిఐ లో పని చేస్తున్న టీ రెడ్డప్పను కడప సిసిఎస్ -2 కు బదిలీ చేశారు. సిసిఎస్-2 లో పనిచేస్తున్న చాంద్ భాషను పులివెందుల అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. అలాగే పులివెందులలో పనిచేస్తున్న టి.నరసింహులును వేంపల్లి అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. అలాగే వేంపల్లి స్టేషన్ లో పనిచేస్తున్న ఏ సురేష్ రెడ్డిని కడప వి ఆర్ కు బదిలీ చేశారు. డీసీఆర్బిలో పనిచేస్తున్న యు.వెంకట్ కుమార్ ను కడప విఆర్‌ఓకు, కడప విఆర్‌లో పనిచేస్తున్న ఆర్ కృష్ణంరాజు నాయక్ ను కడప సిసియస్ -1కు బదిలీ చేశారు. సిసిఎస్- 1 లో పనిచేస్తున్న భాస్కర్ రెడ్డిని కడప విఆర్‌ఓ బదిలీ చేశారు. కర్నూలు విఆర్ లో ఉన్న వి. శ్రీహరిని మైదుకూరు అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ కు, నంద్యాల లో విఆర్ లో ఉన్న ఎం గంగిరెడ్డిని నంద్యాల సిసిఎస్ 2 కు బదిలీ చేస్తూ డి ఐజి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

# అందుకే చంద్రబాబుకు మద్దతిచ్చాను..

• పవన్‌కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, మార్చి 30 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతిలో ఆదివారం పీ-4 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ పీ-4 లోగోను ఆవిష్కరించారు. పీ-4 కోసం ప్రత్యేక పోర్టల్ ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. పీ4 వల్ల 30 లక్షల కుటుంబాల జీవితాల్లో మార్పులు వస్తాయని తెలిపారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు కాస్త ధైర్యం చెబితే చాలు.. వాళ్లకు కొండంత అండగా ఉంటుందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. తెలుగు ప్రజలు బాగుండాలని సీఎం, నేను కోరుకుంటామని తెలిపారు. ఈ క్రమంలో గత ప్రభుత్వం పై మరోసారి మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను అనేక ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. గత ఐదేళ్లు రాష్ట్రం కష్టాల్లో ఉందని.. కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారనే సీఎం చంద్రబాబుకు మద్దతిచినట్లు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. సమర్థ నాయుకుడు, అనుభవజ్ఞులు కాబట్టే చంద్రబాబుకు మద్దతిచ్చాను. ఆయన ముఖ్యమంత్రి అయ్యాక కార్మికుల జీవితాల్లో మార్పు వచ్చిందని తెలిపారు. సీఎం చంద్రబాబు ఎదుగుతున్న క్రమంలో మంచి సలహా ఇచ్చేవారని అన్నారు. సలహాలు ఇస్తే యువత అద్భుతాలు సృష్టిస్తారని చెప్పారు. ఈ క్రమంలో మనమంతా చిన్న చిన్న గ్రామాల నుంచి వచ్చిన వాళ్ళమే. సీఎం చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం స్వర్ణాంధ్ర గా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సాధారణ నాయకుడు రాజకీయాలు, ఎన్నికల గురించే ఆలోచిస్తాడు. కానీ.. సీఎం చంద్రబాబు లాంటి విజనరీ నేత.. రాబోయే తరం గురించి ఆలోచిస్తారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# పోలీస్‌స్టేషన్ల మధ్య డెడ్‌బాడీ పంచాయతీ..




• సర్వేయర్ వస్తే కానీ చిక్కుముడి వీడలేదు

**శ్రీ సత్యసాయి, మార్చి 30 (నినాదం న్యూస్):** అందరి సమస్యలు తీర్చే పోలీసులకే పెద్ద చిక్కు వచ్చి పడింది. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మండలం మామిళ్ళకుంట క్రాస్ వద్ద రోడ్డు పక్కన గుర్తుతెలియని మృతదేహం పడి ఉంది. రోడ్డు పక్కన ఓ వ్యక్తి డెడ్ బాడీ ఉందని స్థానికులు పుట్టపర్తి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే డెడ్ బాడీ తల కొత్త చెరువు మండలం లోచర్ల గ్రామపంచాయతీ పరిధిలోకి వస్తుందని.. కాళ్లు మాత్రమే పుట్టపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందని.. కాదు కాదు ఆ డెడ్ బాడీ పుట్టపర్తి పోలీసులే తరలించాలి అది పుట్టపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోకే వస్తుందంటూ కొత్తచెరువు పోలీసులు వాదించుకున్నారు. డెడ్ బాడీ తరలింపులో పుట్టపర్తి, కొత్తచెరువు పోలీసులకు విచిత్ర పరిస్థితి ఎదురైంది. అలా సంఘటనా స్థలానికి పుట్టపర్తి కొత్తచెరువు పోలీసులు వచ్చి చూసి.. తమ పోలీస్ స్టేషన్ల పరిధిలోకి రాదంటూ డెడ్ బాడీ తరలించకుండా అలాగే ఉండిపోయారు. గ్రామ పెద్దలు వచ్చి చెప్పినా పోలీసులు వినకపోవడంతో.. చివరకు రెవెన్యూ సర్వేర్ వచ్చి కొలతలు వేసి డెడ్ బాడీ తల కొత్తచెరువు మండలం లోచర్ల పంచాయతీ పరిధిలోకి వస్తుందని.. దీంతో ఆ గుర్తుతెలియని మృతదేహాన్ని కొత్తచెరువు పోలీసులే తరలించాలని రెవెన్యూ సర్వేయర్ తేల్చాడు. అలా డెడ్ బాడీ తరలించడానికి సర్వేయర్ వచ్చి కొలతలు వేయాల్సిన విచిత్ర పరిస్థితి వచ్చింది. సర్వేయర్ కొలతలు వేసి డెడ్ బాడీ కొత్తచెరువు పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది అని చెప్పడంతో.. ఆఖరికి కొత్తచెరువు పోలీసులే మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. దీంతో రెండు పోలీస్ స్టేషన్ల మధ్య నెలకొన్న సరిహద్దు పంచాయతీ.. రెవెన్యూ సర్వేయర్ వచ్చి తేల్చాల్సి వచ్చింది. ఇక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# వృద్ధురాలి హత్య కేసులో వీడిన మిస్టరీ..



**ఏలూరు, మార్చి 30 (నినాదం న్యూస్):** ఏలూరు వెన్నవల్లివారి పేటలో ఒంటరి వృద్ధురాలిని దారుణంగా హత్యచేసి దోపిడి చేసిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఏలూరు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆదివారం సాయంత్రం మీడియా సమావేశంలో అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు ఈ వివరాలను వెల్లడించారు. ఏలూరు వన్‌టౌన్ పోలీస్ స్టేసన్ పరిధిలోని వెన్నవల్లివారిపేటలో చనపతి రమణమ్మ అలియాస్ చీట్ల రమణమ్మ (65) ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో మార్చి 27వ తేదీన గుర్తు తెలియని వ్యక్తి లోనికి జొరబడి తాడుతో మెడకు ఉరి బిగించి హత్య చేసి, కాళ్ళు చేతులు కట్టేశాడు. ఆ తర్వాత ఆభరణాలు దోచుకుని , సాక్ష్యాధారాలను మాయం చేసేందాఉకు పెట్రోల్‌పోసి నిప్పంటించాడు. ఈ విషయం తెలిసిన వెంటనే ఇంఛార్జ్ ఎస్పి అద్నాన్ నయాం అస్మీ , అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు వెళ్ళి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆ తర్వాత అదనపు ఎస్పీ సూర్యచంద్రరావును దర్యాప్తు అధికారిగా ఎస్పి నియమించారు. అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ఎన్.సూర్యచంద్రరావు, ఏలూరు డీఎస్పీ డీ.శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు. ఈ దర్యాప్తులో భాగంగా ఆదివారం ఉదయం 11:00 గంటల సమయంలో ఏలూరు పంపుల చెరువు రోడ్డు, ప్రజారోగ్య శాఖ ఈ ఈ కార్యాలయం వద్ద వద్ద మోటార్ సైకిల్ పై వస్తున్న నిందితుడు ఏలూరు సత్యనారాయణపేటకు చెందిన చనపతి దుర్గాప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను నేరాన్ని అంగీకరించి, తాను హత్య చేసిన విధానం వెల్లడించాడు. అతన్ని అరెస్ట్ చేసి నాలుగులక్షల విలువైన 57 గ్రాముల బంగారు ఆభరణాలు, వెయ్యి రూపాయల నగదు, ఒక మోటార్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నామని అదనపు ఎస్పీ వివరించారు .మూడు రోజుల్లో నిందితుడిని అరెస్ట్ చేసిన అధికార బృందాన్ని జిల్లా ఇంచార్జ్ ఎస్ఫి అద్నాం నయాం అసమీ, అదనపు ఎస్పీ సూర్యచంద్రరావు అభినందించారు. ఈ కేసు దర్యాప్తులో ఇనస్పెక్టర్లు జి సత్యనారాయణ ,బి ఆది ప్రసాద్, U.J. విల్సన్ , ఎంవి సుభాష్ , ఎస్ఐలు ఎస్కె మదీనాబాషా - బి నాగబాబు సిబ్బంది ఆర్ మోహన్ కృష్ణ, బి నాగార్జున, ఎన్ శేషు కుమార్, ఎ యశ్వంత్ కుమార్, టి.సురేష్ కుమార్, ఎండి రుహుల్లా పాల్గొన్నారు. నిందితుడిని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్,లో ప్రవేశపెట్టగా రిమాండ్ విధించారు.

# బాపట్ల జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన...



**బాపట్ల, మార్చి 30 (నినాదం న్యూస్):** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో కీలకనిర్ణయం తీసుకున్నారు. బాపట్ల జిల్లాలో చంద్ర బాబు నాయుడు పర్యటించబోతున్నారు. ఏప్రిల్ ఒకటో తేదీన అంటే ఎల్లుండి బాపట్ల జిల్లాలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటిస్తారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబాలకు పింఛన్ల పంపిణీ చేస్తారు సీఎం చంద్రబాబు. బాపట్ల జిల్లా చిన గంజాం మండలం చిన్న గొల్ల పాలెంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరగనుంది. ఇందులో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొని... నిరుపేదలకు పింఛన్ల పంపిణీ చేస్తారు. అనంతరం ప్రజా వేదిక ద్వారా... ప్రజలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తారు. సభ పూర్తి కాగానే గంటపాటు... బాపట్ల జిల్లా టిడిపి కార్యకర్తలతో సమావేశం కూడా నిర్వహిస్తారు. అనంతరం జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష ఉంటుంది. ఇక సాయంత్రం నాలుగు గంటలకు విజయవాడకు చంద్రబాబు నాయుడు వస్తారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. కాగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు.. వాలంటీర్ల ద్వారా పెన్షన్ల పంపిణీ జరిగేది. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత.. సీఎం చంద్రబాబు, మంత్రులు కూడా పెన్షన్ పంపిణీలో పాల్గొంటున్నారు. దీనిపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్వయంగా ముఖ్యమంత్రి పెన్షన్లను పంపిణీ చేయడం... బాగుందని చెబుతున్నారు.

# గజపతి నగరంలో గర్జించిన పసుపుజెండా!



**గజపతినగరం, మార్చి 30 (నినాదం న్యూస్):** ఏపీలో టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిన్న(మార్చి 29) ఘనంగా నిర్వహించారు. టీడీపీ శ్రేణులు ఒక రోజు ముందే పార్టీ ఆవిర్భావ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, సామూహిక అన్నదాన కార్యక్రమాలు కూడా పెద్ద ఎత్తున నిర్వహించారు. సిక్కోలు నుంచి చిత్తూరు వరకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నాయి. మంత్రులు సైతం పెద్ద ఎత్తున తమ తమ నియోజకవర్గాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉత్తరాంధ్రలో యువ మంత్రి, గజపతినగరం ఎమ్మెల్యే కొండపల్లి శ్రీనివాస్.. వేడుకలను ముందుండి నడిపించారు. నియోజకవర్గంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంతో పాటు పలు కార్యక్రమాల్లో మంత్రి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్ని గ్రామాల్లో ముందస్తు షెడ్యూల్ కారణంగా అందుబాటులో లేకపోయినా, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. తాను హాజరు కాలేకపోయిన కార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్తలతో, నాయకులతో స్వయంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ క్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులను అభినందించారు. పార్టీ కార్యక్రమాలకు ఈ మధ్య దూరంగా ఉన్న నాయకులు కూడా మంత్రి పిలుపుతో ముందుకు వచ్చారు. ఇక ఉత్తరాంధ్రలో ఇతర నాయకులు సైతం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మారుమూల పల్లెల్లో సైతం పెద్ద ఎత్తున కార్యకర్తలు ఓ పండుగగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించడం గమనార్హం. ఈ తరుణంలో పార్టీ కార్యకర్తలకు మంత్రి దిశానిర్దేశం చేశారు.


# మళ్లీ సీఎం కుర్చీలో.. ఆయనే కూర్చుంటారు..

• ప్రముఖ అవధాని సంచలన జోస్యం..



**కడప, మార్చి 30 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో ఉగాది వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తెలుగు ప్రజలందరికీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుడిని ప్రార్థిస్తూ, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఉగాది పండుగను ఘనంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇవాళ(ఆదివారం) ఉదయం 9.30 గంటలకు వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం ప్రముఖ అవధాని నారాయణ మూర్తి పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ నేపథ్యంలో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఈ ఏడాది ఎలా ఉండబోతుందో వివరించారు. అయితే.. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన వైఎస్ జగన్ ధైర్యంగా ఉన్నారని చెప్పారు. ఎన్నికల్లో ఓడితే చాలా మంది భయపడతారని అన్నారు. మిథునరాశిలో జన్మించిన వైఎస్ జగన్‌కు మళ్లీ మంచి రోజులు వస్తాయని, ఈ ఏడాదంతా బాగుంటుందని పేర్కొన్నారు. అలాగే తెలుగు భాష గొప్పతనం గురించి ఆయన చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో శ్రీకృష్ణదేవరాయలు లాగా జగన్ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. ఇక వైఎస్ జగన్ కుటుంబ సమస్యలు ఈ ఏడాది సమసిపోతాయని చెప్పారు. జగన్ మళ్లీ గెలుస్తారని పేర్కొన్నారు. ఈక్రమంలో 'మళ్లీ సీఎం కుర్చీలో జగన్ కూర్చుంటారు' అని అవధాని నారాయణ మూర్తి జోస్యం చెప్పారు.

# జైలులో రిమాండ్ మహిళా ఖైదీ అనుమానాస్పద మృతి



**ఏలూరు, మార్చి 30 (నినాదం న్యూస్):** ఏలూరు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న మహిళా ఖైదీ అనుమానాస్పద స్థితిలో ఆదివారం మృతి చెందడం తీవ్ర కలకలం రేపింది. జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం గ్రామానికి చెందిన మహిళ, ప్రియుడితో కలిసి భర్త గంధం బోస్ హత్య కేసులో నిందితులుగా నిర్ధారించి అరెస్ట్ చేశారు. అనంతరం వీరిద్దరినీ రిమాండ్ కోసం ఏలూరు జిల్లా జైలుకు తరలించారు. ఏలూరు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న శాంతకుమారి తనను ఉంచిన బ్యారక్‌లో చున్నితో ఉరివేసుకుంది. ఈ విషయాన్ని గమనించిన వెంటనే జైలు సిబ్బంది ఆమెను ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. ఆమె ఆత్మహత్య చేసుకుందని జైలు అధికారులు భావిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తొట్టతొలి భారతదేశ పాశ్చాత్య వైద్యురాలు ఆనందీబాయి జోషి

మార్చి 31 ఆనందీబాయి జోషి జయంతి
రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

ఆనందీబాయి గోపాల్‌రావ్ జోషి మొదటి భారతీయ మహిళా వైద్యులలో ఒకరు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో మెడిసిన్ పట్టభద్రులు కావడంతో పాటు, స్నాతకోత్తర విద్య ( పోస్ట్ గ్రాడ్యుయేషన్) పూర్తి చేసిన భారతీయ సంతతికి చెందిన మొదటి మహిళ ఆమె. భారత దేశం నుండి అమెరికన్ గడ్డపై అడుగు పెట్టిన మొదటి మహిళ కూడా ఆమెనే అని భావిస్తారు.

ఆనందీ గోపాల్ జోషి లేదా ఆనందీబాయి జోషి (మార్చి 31, 1865 – ఫిబ్రవరి 26, 1887)

పూణే (మహారాష్ట్ర) లోని సనాతన సంపన్న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. తల్లిదండ్రులు యమున అని పేరు పెట్టారు. 9 సంవత్సరాల వయసులో దాదాపు ఇరవై సంవత్సరాలు పెద్దయిన గోపాల్ రావు జోషిని వివాహం చేసుకున్నారు. వివాహం తరువాత, ఆమె భర్త ఆమెకు ఆనందీబాయి అని పేరు పెట్టారు. గోపాల్ రావు, కళ్యాణ్ లో తపాలా గుమాస్తాగా పనిచేసేవారు. తరువాత, ఆయన అలీభాగ్, చివరకు కలకత్తా బదిలీ అయ్యారు.

విద్య పట్ల ఆనందీబాయికి ఉన్న ఆసక్తి గమనించి, సంస్కృతం కంటే ఆంగ్ల భాష నేర్చుకోవడం ముఖ్యమని భావించారు. ఆంగ్లం నేర్చు కోవడానికి సహాయం చేశారు. 14 సంవత్సరాల వయస్సులో, ఆనందీబాయి ఒక బాలుడికి జన్మనిచ్చింది. అవసరమైన వైద్య సంరక్షణ అందుబాటులో లేక పోవడంతో బాలుడు పది రోజుల్లో చనిపోయాడు. ఈ సంఘటన ఆనందీబాయి జీవితంలో ఒక మలుపును తీసుకొచ్చింది. ఆమె వైద్యురాలు కావడానికి ప్రేరణనిచ్చింది.

గోపాల్ రావు సామాజిక భావాలు కలిగిన వ్యక్తి. విద్య నేర్చుకోవడానికి ఆ రోజుల్లో ఆనాటి బ్రాహ్మణుల కుటుంబాలలో మహిళలకు పరిమితులు ఉండేవి. విదేశాలకు బ్రాహ్మణులు వెళ్లడం నిషేధమైన కాలమది. అయినా ఆమె భర్త తన భార్య వైద్య శాస్త్రాన్ని అభ్యసించడానికి ప్రోత్సహించాడు. ఆమెకు అమెరికాలో విశ్వ విద్యాలయం ప్రవేశం కొరకు ప్రయత్నాలు సాగించారు. 1880 లో, అయన రాయల్ విల్డర్ (ఒక ప్రసిద్ధ అమెరికన్ మిషనరీ) కు వ్రాసిన లేఖలో ఆనందీబాయికి యునైటెడ్ స్టేట్స్‌లో వైద్య అధ్యయనం చేయడానికి గల ఆసక్తిని పేర్కొంటూ, తన కోసం అమెరికాలో సరైన ఉద్యోగానికై అభ్యర్థించారు. ఇద్దరు ఆలుమగలు క్రైస్తవ మతం స్వీకరిస్తే సహాయం చేయగలనని విల్డర్ ప్రతిపాదించాడు. అయితే ఈ ప్రతిపాదన జోషీ దంపతులకు ఆమోదయోగ్యం కాలేదు. అయితే విల్డర్ ఈ ఉత్తరప్రత్యుత్తరాలను తన సొంత పత్రికైన ప్రిన్స్టన్ మిషనరీ రివ్యూలో ప్రచురించాడు. రొస్సెల్, న్యూజెర్సీకి చెందిన థియోడెసియా కార్పెంటర్ అనే మహిళ తన దంత వైద్యుని కోసం ఎదురుచూస్తూ ఆయన కార్యాలయంలో యాధృచ్ఛికంగా సదరు పత్రికలో ఆనందీబాయి గురించి చదివింది. వైద్యవిద్య చదవాలన్న ఆనందీబాయి తపన, దాన్ని ప్రోత్సహిస్తున్న భర్త యొక్క వృత్తాంతం ఆమెను కదిలించింది. ఆనందీబాయికి ఉత్తరం వ్రాసి తాను ఆనందీబాయి అమెరికాలో ఉండటానికి వసతి సహాయం చేయగలనని ముందుకు వచ్చింది. కార్పెంటర్‌కు, ఆనందీబాయికి మధ్య అనేక విషయాలపై ఉత్తరప్రత్యుత్తరాలు నడిచాయి. వారు పరస్పరం సాగించిన ఉత్తర ప్రత్యుత్తరాలలో బాల్యవివాహం కారణంగా స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలు కూడా ఒకటి కావటం విశేషం.

" సెరంపోర్ కాలేజ్" హాలులో ఆనందీబాయి ఉపన్యసించిన సమయంలో తాను వైద్యవిద్యను అభ్యసించడానికి అమెరికా ఎందుకు వెళ్ళాలను కుంటుందో వెల్లడించారు. అనందీబాయి, ఆమె భర్త అనుభవించిన ఇబ్బందుల గురించి తన ఉపన్యాసంలో వివరించారు. భారత దేశంలో హిందూ మహిళా వైద్యురాళ్ల అవసరం గురించి, అలాగే ఆమె భారత దేశంలో మహిళా వైద్య కళాశాల ప్రారంభించడం తన లక్ష్యమని వివరించారు. అయితే తాను క్రైస్తవ మతాన్ని స్వీకరించనని మాత్రం నొక్కి వక్కాణించారు. ఆమె ఉపన్యాసం దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. భారతదేశం నలుమూలల నుండి ఆర్థికసహాయం చేస్తామని సందేశాలు ఆమె అందుకున్నారు. ఆమె విద్యకు సహాయంగా అప్పటి భారత వైస్రాయి కూడా 200 రుపాయల ఆర్థికసాయం పంపారు. భర్తకు అమెరికాలో ఉద్యోగం లభించని కారణంగా అనందీబాయి మాత్రం ఒంటరిగా ఉన్నత విద్యాభ్యాసానికి అమెరికా వెళ్లారు.

ఆనందీబాయి కలకత్తా నుండి న్యూయార్క్ వరకూ నౌకలో ప్రయాణం చేసారు. ఈ ప్రయాణంలో ఆమెకు తోడుగా ఇద్దరు ఆంగ్ల మహిళలు ఉన్నారు.

విపరీతమైన వ్యతిరేకతల నడుమ ఆమె 1883 జూన్ మాసంలో వైద్య విద్యాభ్యాసానికి అమెరికాలో అడుగు పెట్టారు. 1883 జూన్‌లో న్యూయార్క్‌లో ఈమెను స్వాగతించ డానికి కార్పెంటర్ వచ్చింది. అమెరికాలో మిసెస్ కార్పెంటర్ అతిథిగా ఆమె ఇంటికి చేరుకున్నారు. న్యూయార్క్‌లో 1983లో థియోడిసియా కార్పెంటర్ ఆనందీబాయి బస, పోషణ బాధ్యత వహించింది. ఆనందీ, కార్పెంటర్ అత్యంత ఆత్మీయులుగా మారారు. కార్పెంటర్ ఆనందీబాయిని కుమార్తెగా భావించి అభిమానించింది. ఆనందిని చూసి కార్పెంటర్ విస్మయం చెందగా, అమెరికా వైవిధ్యం అనందినీని విస్మయ పరిచాయి. పెన్సిల్వేనియా మహిళా వైద్యకాలేజీలో వైద్యవిద్యకై ఆమె దరఖాస్తు చేసుకున్నారు. మొట్టమొదటి మెడికల్ క్యాంప్ నిర్వహించిన పెంసెల్వేనియా మెడికల్ కాలేజ్ వారికి ఆమె తనూ పాల్గొనేందుకై ఒక లేఖ వ్రాసారు. అదే ప్రపంచ మొట్టమొదటి మహిళా మెడికల్ క్యాంప్. (ఇది ప్రపంచంలోనే ఈ తరహా మొదటి కార్యక్రమం). రేచెల్ బాడ్లీ, కాలేజీ డీన్, ఆమెకు ఈ విద్యా కోర్సుకై అర్హతను ఇచ్చారు. ఫిలడెల్ఫియా విశ్వ విద్యాలయంలో ఆమెను వదిలిన సందర్భంలో కార్పెంటర్ పసిపిల్లలా విలపించడం వారి మధ్య అనుబంధాన్ని తెలియ జేస్తుంది. కాలేజీ సెక్రెటరీ, సూపరింటెండెంట్ సుదూరం నుండి విద్యాభ్యాసానికి వచ్చిన ఆనందీ గోపాలును చూసి ప్రభావితమై ఆమెకు అక్కడ ఉన్న 3 సంవత్సరాలు 600 అమెరికన్ డాలర్లను ఉపకార వేతనం ఏర్పాటు చేసింది. 19వ యేట ఆమె తన వైద్య విద్యను ప్రారంభించారు. అయితే ఆమె అమెరికాలో ఎదుర్కొన్న ప్రధాన సమస్య శీతోష్ణస్థితి. అయినా ఆమెకు కాలేజి వారు ఏర్పాటు చేసిన గదిలో సరైన " ఫైర్ ప్లేస్ " లేనందున ఫైర్ ప్లేస్ నుండి అత్యధికంగా పొగరావడం వలన ఆమెకు చలి కాని లేక పొగ కాని భరించ వలసిన పరిస్థితి ఎదురైంది. రెండు సంవత్సరాల అమెరికా వాసం తరువాత ఆమెకు అపస్మారకం, తీవ్రజ్వరం అధికమైంది. అప్పుడు మొదలైన దగ్గు ఆమెను చివరి వరకు వదిలి పెట్టలేదు. ఆమె తీవ్ర ఆరోగ్య సమస్యలతో మూడు సంవత్సరాల ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసి ఫైనల్ పరీక్షలు రాశారు. 1886 మార్చి 11 న ఆమె వైద్య విద్యలో డాక్టరేట్ సాధించింది. ఆమె పరిశోధనాంశం "ఆర్య హిందువులలో స్త్రీ జననాంగ – శిశు సంబంధిత వైద్యం". స్నాతకురాలయిన సందర్భంలో విక్టోరియా మహారాణి ఆమెకు శుభాకాంక్షలతో ఒక సందేశాన్ని పంపారు. ఆమె పట్టభద్రోత్సవంలో ఆమె భర్త కూడా పాల్గొన్నాడు. ఆ ఉత్సవంలో ఆమెను మొట్టమొదటి భారతీయ వైద్యురాలుగా పేర్కొనడం ఆమెకు మరపురాని అనుభూతిని కలుగజేదిందని ఆమె తన కథనాలలో పేర్కొన్నారు. ఆమె ఆరోగ్యం రోజుకు రోజుకు దిగ జారడంతో ఆమె భర్త ఆమెను ఫిలడెల్ఫియా స్త్రీల ఆసుపత్రిలో చేర్చారు. ఆమెకు క్షయ వ్యాధిగా నిర్ధారించ బడింది. అయినా వ్యాధి ఇంకా ఊపిరి తిత్తులను చేరలేదు. వైద్యులు ఆమెను భారత దేశానికి తిరిగి వెళ్ళమని సలహా ఇచ్చారు. అందుకు ఆమె అంగీకరించింది. కొల్హాపూరు సంస్థానంలో వైద్యురాలిగా పని చేయడానికి వచ్చిన అవకాశాన్ని స్వీకరించింది.

భారత దేశానికి తిరుగు ప్రయాణం చేసే సమయంలో ఆనందీబాయి ఆరోగ్యం మరింత దిగజారింది. నౌకా ప్రయాణం చేసే సమయంలో ఆమెకు చికిత్స చేయడానికి వైద్యులు నిరాకరించారు. వైద్యులు చికిత్స చేయడానికి నిరాకరించడానికి కారణం ఆమె భారతీయురాలు కావడమే. 1886 చివరి భాగంలో, ఆనందిబాయి భారత దేశానికి తిరిగి వచ్చారు. దేశం ఆమెకు ఘనంగా స్వాగతం పలికింది. ఆమె కొల్హాపూర్ సంస్థానానికి వైద్యురాలిగా నియమించ బడింది. అల్బర్ట్ ఎడ్వర్డ్ వైద్య శాలలోని మహిళా వార్డుకు అధికారిణిగా బాధ్యతలను అప్పగించ బడ్డాయి.



కలకత్తా చేరిన తరువాత ఆనందీభాయి బలహీనత, నిరంతర తలనొప్పి, తరచూ జ్వరం, ఆయాసాలతో బాధ పడ్డారు. థియోడిసియా ఆమెకు అమెరికా నుండి ఔషధాలను పంపింది. తరువాత ఆమె ఆయుర్వేద చికిత్స కొరకు కజిన్ ఇంట్లో బసచేసింది. ఆయుర్వేద వైద్య నిపుణుడు ఆమె నౌకాయానం చేసి విదేశాలకు వెళ్ళి సంప్రదాయ సరిహద్దులు దాటినందుకు ఆమెకు చికిత్స చేయడానికి నిరాకరించాడు. భారత దేశానికి తిరిగి వచ్చిన ఒక్క సంవత్సరం లోపుగానే ఫిబ్రవరి 26, 1887 తేదీన 22 సంవత్సరాల చిరుత ప్రాయంలో ఆనందీభాయి వ్యాధి బాధతో తుదిశ్వాస విడిచారు. ఆనందీబాయి మరణానికి దేశం అంతటా విషాదం ఆవరించింది. సాంప్రదాయ హిందూ అంత్యక్రియల కర్మల ప్రకారం దహన సంస్కారాలు జరిగాయి. ఆనందీబాయి చితాభస్మం థియోడిసియా కార్పెంటర్ కు పంప బడింది. కార్పెంటర్ వాటిని పూకిప్సీ, న్యూయార్క్ లోని తమ కుటుంబ శ్మశాన వాటికలో భద్ర పరిచారు. ఆమె సమాధి శిలా ఫలకాన్ని ఈ శ్మశాన వాటికలో ఇప్పటికీ చూడవచ్చు.

అమెరికాలో ప్రసిద్ధ స్త్రీవాద రచయిత, సంస్కరణకర్త అయిన కారోలైన్ వెల్స్ హీలీ డాల్ 1888లోనే ఆనందీబాయి ఆత్మ కథను వ్రాసింది. దూరదర్శన్ ఆనందీబాయి జీవితమును ఆధారముగా చేసుకొని తీసిన ధారావాహిక "ఆనందీ గోపాల్"ను ప్రసారం చేసింది. ఈ ధారా వాహికకు కమలాకర్ సారంగ్ దర్శకత్వం వహించారు. శ్రీకృష్ణ జనార్ధన జోషి తన మరాఠీ నవల "ఆనందీ గోపాల్"లో ఆనందీబాయి జీవితం లోని కొన్ని ఘటనలను పొందు పరిచారు. ఈ నవల ఆషా దామ్లే ద్వారా ఆంగ్లంలోకి సంక్షిప్త రూపంలో అనువాదం చేయ బడింది. అదే పేరుతో రాంజీ జోగ్లేకర్ ఒక నాటకాన్నికూడారూపొందించారు. బహుళ మీడియా సంస్థలు ఆమె జీవిత కథను సినిమాలు మరియు సీరియల్స్‌లోకి స్వీకరించాయి. ఆనందీ గోపాల్ అనే మరాఠీ బయోపిక్ కూడా విడుదలైంది.

## ఎగ్జామ్ ప్రిపరేషన్ కోసం స్టేషనరీ కొనడానికి
# బయటకు వెళ్లిన అమ్మాయి అదృశ్యం
### పిఎస్‌లో ఫిర్యాదు చేసిన సోదరుడు



**జవహర్ నగర్ మార్చి 30 (నినాదం న్యూస్):** ఓపెన్ ఇంటర్ చదువుతున్న అమ్మాయి ఎగ్జామ్ ప్రిపరేషన్ కోసమని స్టేషనరీ కొనడానికి బయటికి వెళ్లిన అమ్మాయి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ కల్లు కాంపౌండ్ దగ్గర మక్కల అభిషేక్, మక్కల భార్గవి (18) గత రెండు సంవత్సరాలుగా బాలాజీ నగర్ లోని తమ తాత అమ్మమ్మల ఇంటిలో నివసిస్తున్నారు. భార్గవి అభిషేక్ ల తల్లి మూడు సంవత్సరాల క్రితం వీరిని విడిచిపెట్టి వెళ్లిపోయింది. తండ్రి రాజు కుషా యిగూడలో నివసిస్తున్నాడు ఈనెల 28వ తారీఖున ఉదయం 10 గంటలకు భార్గవి పరీక్ష తయారీ కోసం స్టేషనరీ కొనడానికి తన అమ్మమ్మ ఫోన్ నెంబర్ కు 100 రూపాయలు ఫోన్ పే చేయమని భార్గవి తండ్రిని కోరింది. పిదప భార్గవి ఇంటి తిరిగి వెళ్లలేదు. ఈ మేరకు భార్గవి సోదరుడు అభిషేక్ రాత్రి 9 గంటల ప్రాంతంలో సోదరి ఇంటికి రాలేదని తెలుసుకొని చుట్టుపక్కల వెతికినా బంధువుల ఇళ్లలో వెతికినా తెలిసిన వారి ఇళ్లలో వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అభిషేక్ ఇంటి సమీపంలో ఉన్న రాజు అనే వ్యక్తిపై అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం
### - రూ.2లక్షల మేర ఆస్తినష్టం



**మహాముత్తారం, మార్చి 30, (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం స్థంభంపల్లి పీపీ గ్రామానికి చెందిన చంద్రగిరి చిన్నయ్య ఇంట్లో విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఉగాది పండుగ సందర్భంగా చిన్నయ్య బార్య సత్తమ్మ ఇంటిని శుభ్రం చేసుకుని కూలర్ వేయగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో ఇంట్లో ఉన్న వస్తువులకు మంటలు అంటుకుని అగ్నికి ఆహుతి అయ్యాయి. స్థానికులు గమనించి వెంటనే మంటలు ఆర్పివేశారు. ఈ ప్రమాదంతో సుమారు రూ. 2లక్షల వరకు ఆస్తినష్టం జరిగిందని బాధితురాలు తెలిపారు. అగ్నిప్రమాదంలో సర్వంకోల్పోయినచిన్నయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# మసాజ్ థెరపీ సెంటర్ ప్రారంభం

**కోదాడ,మార్చి 30(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలో నీ మసాజ్ థెరపీ సెంటర్ ను ఆదివారం, కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు ఆదివారం ప్రారంభించారు. అది తక్కువ ఖర్చుతో ప్రజలకు సేవలను అందించేందుకు ఈ సెంటర్ ను అందుబాటులోకి తెచ్చిన ప్రొప్రైటర్ కోదాడ మాజీ ఎంపీపీ ఓరుగంటి పాండును ప్రత్యేకంగా అభినందించారు. నొప్పిని తగ్గించడానికి మరియు అనారోగ్యాలను నివారించడానికి తర తరాలుగా సంక్రమించే ఒక పద్ధతి. అతి తక్కువ ఖర్చుతో అందుబాటులోకి తెచ్చిన ఈ సెంటర్ ను పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి స్టాలిన్, కొత్త కళావతి, అభిమల్ల రవి, సిహెచ్ మూర్తి ,ఓరుగంటి శ్యామ్, గరిణే శ్రీధర్ ,ఇమ్మడి రమేష్ పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు



**ఆళ్లపల్లి మార్చి 30 నినాదం న్యూస్ :** మాషా అల్లా హెూటల్ ఎస్.కె హైమద్ మనవరాలు మహీర పుట్టినరోజు సందర్భంగా మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో ఎండా కాలం త్రీవత నేపథ్యంలో ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు.

# ఉగాది పండుగ భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



**అల్వాల్, మార్చి 30(నినాదం న్యూస్):** తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ పురస్కరించుకొని పలు దేవాలయాలు భక్తులచే కిటకిటలడాయి సంవత్సరాదిమొదటి పండుగ కాబట్టి అందరూ బాగుండాలి అందులో మనము బాగుండాలని ఉద్దేశంతో ప్రత్యేక పూజలు నిర్వహిం చుకున్నారు. బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు బారులు తీరారు. ఆలయ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది వెంకటరెడ్డి, స్వామి, అర్చకులు రఘు పంతులు, వంశీ పంతులు, భక్తులు పాల్గొన్నారు.



ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజా గౌలిపురా ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం గౌలిపుర బతుకమ్మ వద్ద అధ్యక్షుడు శ్రీరామ్ కోటయ్య గారి అధ్యక్షతన వేద బ్రాహ్మలు సుధీర్ కుమార్ ఆచార్యులు పంచాంగ పట్టణం గావించడమైనది అనంతరం వచ్చిన సభ్యులకు పంచాంగం పంపిణీ చేయడమైనది

**మహేశ్వరం, మార్చి 30 (నినాదం న్యూస్)**

# దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రంల ఏర్పాటు అభినందించదగ్గ విషయం




**శేరిలింగంపల్లి జోన్ (నినాదం న్యూస్):** తెలుగు నూతన సంవత్సరం, ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని లింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి అండర్ బ్రిడ్జి ఆటో స్టాండ్ వద్ద మరియు లింగంపల్లి రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నెంబర్ 6 ల వద్ద లింగంపల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియో జకవర్గ ప్రజలకు ,తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందరికీ తెలుగు నూతన సం వత్సరం ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు, చలివేంద్రం ఏ ర్పాటు చేయడం గొప్ప విషయం అని, ఈ వేసవి కాలంలో ఎండ తీవ్రత వల్ల రోడ్లపై నడిచి తిరిగే పాదచారులు, ట్రాఫిక్ జామ్ లలో వాహన దారులు తాగడానికి సరైన మంచినీరు అందుబాటులో లేకపోవడం వలన చాలా మంది అనేక ఇబ్బందులు పడుతుంటారు, వేసవి కాలంలో నీటి సరిగా తాగకపోతే మన శరీరం డీహైడ్రేషన్ అయ్యి వడదెబ్బ తగిలే అవకాశం ఉంది, చలివేంద్రం ఏర్పాటు చిన్న సేవా కార్యక్రమమే కావచ్చు మనల్ని చూసి ఇంకా కొంత మంది వారి వారి కాలనీలలో ,బస్తీలలో ఏర్పాటు చేస్తే మన వల్ల ఇంకొంత మంది పాదచారులకు మంచినీరు దొరుకుతుంది ,మనం చేసే చిన్న చిన్న సహాయాలు సమాజం మీద పెద్ద ప్రభావం ఉంటుందన్నారు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు వీలైన వాళ్లు పాదచారుల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని దీని వల్ల కొంతమందికైన దాహం తీరుతుందని సూచించారు,ఈ కార్యక్ర మంలో డివిజన్ అధ్యక్షులు కిషోర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు సోమయ్య, రమేష్ ,శ్రీను , నరసింహ ,రాజేష్, నర్సింగ్ యాదవ్, నీలకంఠా రెడ్డి, సంజీవ్ రెడ్డి , కోటి ,మాధవి,సంతోష్ రెడ్డి, గోవింద్, కళ్యాణ్, అఖిల్ , మహేష్, సంతోష్ ,రంజిత్, శ్రీనివాస్, వెంకట్,వికాస్ ,రాహుల్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రోత్సాహక బహుమతి పురస్కారం



**చౌటుప్పల్,మార్చి29(నినాదంన్యూస్):** సంస్థాన్ నారా యణ పురం మండల పరిధిలోని లింగవారి గూడెం గ్రామానికి చెందిన కత్తుల బాలు ప్రోత్సాహక బహుమతి పుర స్కారం అందు కున్నారు. అక్షర కళా భారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ చౌటుప్పల్ వారు 31వ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ విశ్వ వసు నామ సం వత్సర ఉగాది పురస్కారాలు పురస్కరిం చుకొని ఉగాది కవి సమ్మేళనంలో భాగంగా "నేల తల్లిని కాపాడుదాం" అనే అంశం పైన రాష్ట్రస్థాయి కవి సమ్మేళనం నిర్వహించారు. అందులో భాగంగా ముఖ్య అతి థిగా రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయం త్రిబుల్ ఐటీ బాసర వైస్ చా న్సిలర్ అలిసేరు గోవర్ధన్ చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతి పుర స్కారం, మెమెంటో సర్టిఫికెట్‌తో పాటు శాలువాతో ఘనంగా సత్కరించారు.



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి30,(నినాదం న్యూస్):** రంజాన్ పండుగను పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజగిరి జిల్లా కలెక్టర్ గౌతం జిల్లా ప్రజలకు శుభాకాం క్షలు తెలి పారు. మతసామరస్యంగా ప్రజలందరు కలిసిమెలిసి పండుగలను సంతోషంగా జరుపుకోవాలన్నారు.

# వై వి రియల్టర్ బిల్డర్ అండ్ కన్సల్టెన్సీ ప్రారంభించిన కోదాడ ఎంఎల్ఏ పద్మావతి రెడ్డి



**కోదాడ,మార్చి 30(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలో ని కటకమ్మ గూడెం రోడ్డులో గల పెరిక హాస్టల్ ఎదురుగా ఏర్పాటు చేసిన వై వి రియల్టర్ బిల్డర్ అండ్ కన్సల్టెన్సీ కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదివారం ప్రారంభించారు. పట్టణ ప్రజలకు రియల్ ఎస్టేట్ తో పాటు నూతన గృహాల కొనుగోలు విక్రయాలకు సంబంధించి మెరుగైన సలహాలు చూసినను అందించాలని కోరారు. అనంతరం సూర్యాపేట జిల్లా స్పెషల్ అధ్యక్షుడు, వైవి రియల్ కన్సల్టెన్సీ అగ్నిర్వహకుడు అశోక్ మాట్లాడుతూ...నిర్మాణ దెవలపర్లు, పెట్టుబడి బ్యాంకులు, తనఖా రుణదాతలు, సామగ్రి ఉత్పత్తిదారులు, బిల్డర్లు మరియు ఆస్తి పెట్టుబడిదారులు వంటి క్లయింట్లకు పరిశోధన, విశ్లేషణ మరియు సలహా సేవలను అందించినునట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో..కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, మైలార్శెట్టి భాస్కర్ రావు, ఐ యాన్ టి సి జిల్లా అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్, బొలిశెట్టి కృష్ణయ్య, డాక్టర్ హెచ్ఆర్ రాజేష్, షేక్ అలీ భాయ్, కంచుకొమ్మల శంకర్ ఉన్నారు.

# కొత్తకొండ ఆలయంలో పంచాంగ శ్రవణం



**భీమదేవరపల్లి, మార్చి 30(నినాదం న్యూస్ ):** విశ్వావసు తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో వేద పండితులు పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వేద పండితులు గుడ్ల అంజయ్య శాస్త్రి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణాన్ని చదివి వినిపించారు. తెలుగు నూతన సంవత్సరంలో వచ్చే పండుగలు, శుభకార్యాలు, లాభనష్టాలు, ఆదాయ వ్యయాలు, వ్యాపారాల అభివృద్ధి, కరువు కాటకాలు, అతివృష్టి, అనావృష్టి, వర్షాలు, రాజ్య పూజ్యం, అవమానాలు తదితర అంశాలను స్పష్టంగా వినిపించారు. ఈ పంచాంగ శ్రవణంలో ఆలయ అర్చకులు రాజయ్య, రాంబాబు, శ్రీకాంత్, సందీప్, ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ నామ సంకీర్ణ సంఘం ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం



**అల్వాల్, మార్చి 30 (నినాదం న్యూస్):** తెలుగు సంవత్సరాది ఉగాది పండగ సందర్భంగా శ్రీ సీతారామ నామ సంఘం ఆధ్వర్యంలో హరి దాసు మండపంలో పంచాంగ శ్రావణ నిర్వహించారు. 74వ సీతారామ వసంత నవ రాత్రోత్సవాలలో ఉగాది సందర్భంగా ప్రారం భోత్సవం పంచాంగ శ్రవణం డాక్టర్ కోగంటి వేణుగోపాల కృష్ణమాచార్యులు నిర్మించారు. టీటీడీ వేద పాఠశాల సాంస్కృత అధ్యాపకులు కీసర గుట్ట వారు. సంకీర్తన సంఘం కార్యవర్గ సభ్యులు కార్యవర్గ సభ్యులు కందకట్ల సుదర్శన్ రెడ్డి, మంత్రివాది శ్రీనివాసరావు, పరవకుశ మాధవ్, పాల్గొన్నారు.

# రెండవ అంతస్తు బిల్డింగ్ మెట్ల పైనుంచి జారిపడి డైలీ వర్కర్ మృతి



**ఆళ్లపల్లి మార్చి 30 నినాదం న్యూస్ :** మెట్ల పై నుండి జారిపడి డైలీ వేజ్ వర్కర్ మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. కాచనపల్లి గ్రామానికి చెందిన పూనెం సతీష్ కుమార్ మామకన్ను ఆశ్రమ పాఠశాలలో డైలీ వేజ్ వర్కర్ గా పనిచేయు చున్నాడు అతను అదే పాఠశాలలో రెండవ అంతస్తు బిల్డింగ్ పైన పడుకొని రాత్రి 9:30 గంటల ప్రాంతంలో దిగి వస్తున్న క్రమంలో మెట్ల పైనుంచి కాలుజారి కింద పడి తలకు బలమైన గాయం తగిలింది. స్కూల్ పిల్లలు చూసి వార్డెన్ సనప రంజిత్ కు చెప్పగా గుండాల ప్రభుత్వాసుపత్రి తీసుకెళ్లి చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు.రంజిత్ ఫిర్యాదు మేరకు ఎస్సై రతీస్ కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు తరలించారు.

# రైతులు సంతోషమే నిజమైన ఉగాది



**నూతనకల్ మార్చి 30 నినాదం న్యూస్:** తెలుగువాళ్లు ఎక్కడున్నా ఉత్సాహంగా జరుపుకునే పండుగ ఉగాది ప్రగతికి మూలం పకృతికి గొప్పదనానికి ఈ పండుగ చాటు చెబుతుందని మండల కేంద్రంలో అతని నివాసంలో ఆదివారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి విశ్వవాసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో దొడ్డ బియ్యం స్థానంలో పేదోనికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఈ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ కార్యక్రమం చేపడుతున్నామని ప్రతి ఒక్కరి జీవితంలో తీపి ,చేదు, వగరు,పులుపు,విభిన్న రకాల రుచులు వలె జీవితంలో అన్ని సంతోషాలు జరిగేలా ఉండాలని ఆయన ప్రజలందరికి తరపున ఉగాది శుభాకాంక్షలు తెలుపు చేశారు.

# వైభవంగా మర్కోడులో ఎల్లమ్మ బోనాలు



**ఆళ్లపల్లి,మార్చి 30 (నినాదం న్యూస్):** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల పరిధిలోని మర్కోడు గ్రామంలోని గౌడులు,తమ కుల దైవమైన ఎల్లమ్మకు బోనాలు నిర్వహించారు. సంప్రదాయ ప్రకారం ఉదయం రజ కులు ఇంటి ముందు మామిడి, వేప తోరణాలు కట్టారు. మహి ళలు ఒక్కపొద్దులతో బోనాలు, నైవేద్యం తయారు చేసి డప్పు వాయిద్యాలు, శివశక్తుల పూనకాలతో ఎల్లమ్మ గుడికి బోనాలు తీసుకెళ్లి సమర్పించారు. పాడిపశు సంపద, పిల్లాపాపలను చల్లంగా చూడాలంటూ ఎల్లమ్మను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి ప్రతినిధి, మార్చి 30 (నినాదం న్యూస్) యువతి, యువకులు ఉచిత శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కోరారు. గోపాల్ పేట్ మండల కేంద్రంలో ఆదివారం స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ యువతకు కంప్యూటర్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, జర్దోజీ (మగ్గం వర్క్), మొబైల్ రిపేరింగ్, టు వీలర్ రిపేరింగ్ లాంటి కోర్స్ లలో శిక్షణ ఇవ్వడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిన్నారెడ్డి హాజరయ్యారు. ఉచిత శిక్షణ తరగతులను రామనందా తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎన్. కిషోర్ రిబ్బన్ కటింగ్ చేసి ఉచిత తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు స్వామి రామానంద తీర్థ పేరిట 1995లో సంస్థ ఏర్పాటయిందని, అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు దీన్ని ప్రారంభించారని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సంస్థ అప్పట్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నడిచేదని, తర్వాత కొంతకాలానికి పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని గ్రామీణాభివృద్ధి విభాగానికి మార్చారని ఆయన అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఈ సంస్థను ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వంలోని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిర్వహిస్తోందని అన్నారు. నేను గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి గా ఉన్న సమయంలో స్వామి రామానంద తీర్థ సంస్థకు 18 నెలలు డైరెక్టర్ గా పనిచేశానని అన్నారు. డైరెక్టర్ జీత భత్యాలను కోటి రూపాయలతో హైదరాబాదులో రామనంద తీర్థ సంస్థకు మంచి భవనం నిర్మించానని, అది నేడు హాస్టల్ గా వాడుకుంటున్నారని అన్నారు. నేటి యువత మత్తు పదార్థాలకు, వ్యసనాలకు అలవాటు కాకుండా రేపటి భవిష్యత్తు కోసం ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ యువతను సాధికారులను చేయడం ద్వారా దేశ ఆర్థిక అభివృద్ధి వృద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగశాతం తగ్గిందని అన్నారు. వివిధ సాంకేతిక కోర్సుల్లో శిక్షణ, నైపుణ్యం పెంపుదల కోసం అత్యున్నత సాంకేతిక మౌలిక సదుపాయాలతో వేల కొద్దీ గ్రామీణ యువతీ, యువకులకు పలు కోర్సుల్లో ఉచిత శిక్షణ అందించడానికి కృషి చేస్తుందని అన్నారు. సంస్థ ఉచిత శిక్షణ తర్వాత ఉపాధి చూపిస్తారని అన్నారు. శిక్షణానంతరం కొందరు స్వయం ఉపాధిని చేపడుతున్నారని, పేద, వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన యువత మేం ఇచ్చిన శిక్షణతో మంచి జీతంతో ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారని పేర్కొన్నారు. వివిధ కోర్సులు చేసిన వీరికి ఉద్యోగం దొరకదనే భయం లేదు. ఉపాధి లేని స్థితి నుంచి సొంతగా తమ కాళ్ల మీద తాము ఆర్థికంగా వీళ్లు నిలబడటానికి ఈ సంస్థ పనిచేస్తుందని అన్నారు. టెక్స్టైల్స్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ వంటివి నేర్చుకున్న వాళ్లు సొంతంగా సంపాదించుకుంటూ నిలదొక్కుకుంటున్నారని, ఎంఎస్ ఆఫీస్, డీటీపీ, హార్డ్‌వేర్ వంటివి చేసిన వాళ్లు పలు ప్రైవేటు సంస్థల్లో ఉపాధి పొందుతున్నారని అన్నారు. ఈ కాలంలో ప్రతి ఒక్కరికి మొబైల్ నిత్యావసర వస్తువు అయిందని, కావున దాని రిపేరింగ్ కూడా మంచి డిమాండ్ ఉంది కాబట్టి ఈ శిక్షణ తరగతిలో యువత దృష్టి పెట్టి నేర్చుకొని మంచి లాభాలు పొందవచ్చని సూచించారు. గోపాల్ పేట్ మండల అభివృద్ధి కోసమే మార్కెట్ యార్డ్ మండల కేంద్రంలో నిర్మించాలని కోరడం జరిగిందే కానీ అభివృద్ధిని అడ్డుకోలేదని అన్నారు.మండల అభివృద్ధికి ముందు ముందు మంచి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి చేస్తానని చిన్నారెడ్డి అన్నారు. రామనందతీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ డా.ఎన్. కిషోర్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసుకునే వారికి మేం ఇచ్చే మూడు నెలల కోర్సులు ఆర్థికంగా, సుస్థిరంగా నిలబడేట్లు చేస్తాయని అన్నారు. శిక్షణ ఇచ్చిన తర్వాత సుస్థిరంగా వ్యాపారం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్న రాజీవ్ యువ వికాసం ద్వారా ఉపాధి పొందడానికి కృషి చేస్తామని అన్నారు.రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి కమ్మర్ మియా, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య , గోపాల్ పేట్ సింగల్ విండో అధ్యక్షుడు రఘు యాదవ్, నాగర్ కర్నూల్ ఎంపీ ప్రతినిధి డాక్టర్ వెంకట్, గోపాల్ పేట్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జిల్లెల ప్రవీణ్ కుమార్ రెడ్డి, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బాబా, గోపాల్ పేట్ నాయకులు మాజీ ఎంపీటీసీ పాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణలో గిరిజనులకు అవకాశం కల్పించాలి

**- గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ గుగులోత్ నరేష్ నాయక్**



**డోర్నకల్/మరిపెడ మార్చ్ 30(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల పైగా ఉన్న లంబాడి సామాజిక వర్గానికి మంత్రివర్గ విస్తరణలో కచ్చితంగా స్థానం కల్పించాలని గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ నరేష్ నాయక్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విన్నవించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కీలక పాత్ర పోషించిన లంబాడి సామాజిక వర్గానికి మంత్రివర్గ విస్తరణలో అవకాశం ఇవ్వాలని రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున 3000 పైగా గిరిజన గ్రామ పంచాయతీలు తెలంగాణలో ఉన్నాయి.లంబాడీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించినట్లయితే కాంగ్రెస్ పార్టీకి గిరిజన లంబాడి సామాజిక సమాజం అండగా ఉంటుందని లేదంటే పార్టీ నష్టపోయే అవకాశం ఉంటుందని తెలపడం జరిగింది.మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ కి ఓటు బ్యాంకు గా ఉన్న లంబడి సామాజిక వర్గానికి దూరం కాకూడదని కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలందరూ లంబడి సామాజిక వర్గానికి మంత్రివర్గ విస్తరణలో అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది...

## గోర్ బొలి భాషను 8వ షెడ్యూల్లో చేర్చాలన్న తీర్మానానికి ధన్యవాదాలు

**- గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ నరేష్ నాయక్**

**డోర్నకల్/మరిపెడ మార్చ్ 30(నినాదం న్యూస్):** భారతదేశంలో 12 కోట్లకు పైగా లంబాడి బంజారా ప్రజలు మాట్లాడే గోలి బోలి భాషను రాజ్యాంగంలో 8వ షెడ్యూల్ లో చేర్చాలని అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి,బంజార ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తూ,ఈ నిర్ణయం బంజారా భాషను బతికించే విధంగా బంజారా సంస్కృతి ,సంప్రదాయాలను పరిరక్షించే విధంగా ఉన్నదని తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజన బంజారా ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.అదే విధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ చేసి గోర్ బోలిని 8వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు



**మంగపేట, మార్చి 30 ( నినాదం న్యూస్ ) :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని డీఆర్డీఏ డీపీఎం గోవింద్ చౌహన్, మంగపేట రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేష్ లు అన్నారు. సెర్ప్ ( డీఆర్డీఏ ) మండలంలోని రాజుపేటలో వెలుగు దివ్య గ్రామ సంఘం నిర్వాహకులచే రబీ సీజన్ ( వేసంగి )కి సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఆర్డీఏ డీపీఎం గోవింద్ చౌహన్, మంగపేట రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేష్ లు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవింద్ చౌహన్, తోట రమేష్ లు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడు రకం వడ్ల కు క్వింటాకు 2320, సీ గ్రేడు రకం వడ్లకు క్వింటాకు 2300 రూపాయల మద్దతు ధర నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో మంగపేట ఐకేపీ ఏపీయం అప్పారావు, సీసీ జనార్దన్, స్థానిక రైతులు బండ్ల మధుబాబు, యడ్లపల్లి నరసింహా రావు, తుమ్మల బెనర్జీ, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కొమ్మాల నరసింహా స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, మార్చి 30 (నినాదం న్యూస్):** లి గీసుకొండ మండలంలోని శ్రీ కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామిని ఉగాది పండగ సందర్భంగా ఆదివారం నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, సతీమణి దొంతి శాలిని రెడ్డి ,కుమార్తె దొంతి అనన్య రెడ్డితో కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయానికి చేరుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి ఆలయ అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికారు.మొక్కులను చెల్లించుకున్న అనంతరం ఆలయ పూజారులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనం అందించిన లడ్డు ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు ఉగాది పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా శ్రీ కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులు రాష్ట్ర, నియోజకవర్గ ప్రజల ప్రజలందరిపై ఉండాలని లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని,మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు.

## నూతన గృహ ప్రవేశ వేడుకల్లో మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 30 (నినాదం న్యూస్) :** వనపర్తి పట్టణంలోని హెచ్డిఎఫ్సి బ్యాంక్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ జనని ఫోటో స్టూడియోను ఆదివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. వనపర్తి పట్టణంలోని బాలానగర్ కు చెందిన రుకునందం, సూరిబాబు గృహ ప్రవేశ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, బండారు కృష్ణ, నాగేష్ భాగ్యరాజ్, ఇమ్రాన్, జోహేబ్ హుస్సేన్, సునీల్ వాల్మీకి, చిట్యాల రాము, ఆరిఫ్, వహీద్, డానియల్, ముని కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## పండుగపూట విషాదం

**- చెరువులో మునిగి యువకుడు మృతి**



**భూపాలపల్లి మార్చి 30, (నినాదం న్యూస్):** ఉగాది పండుగ పూట ఓ కుటుంబం విషాదంలో మునిగిపోయింది. ప్రమాదవ శాత్తు చెరువులో యువకుడు జారిపడి మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... చెల్పూర్ గ్రామానికి చెందిన ఎల్దండి విజయ్ (26) అనే యువకుడు పండుగ సందర్భంగా స్నేహితులతో కలిసి మండల కేంద్రంలోని గణసముద్రం చెరువు మత్తడిలో స్నానం చేసేందుకు వెళ్లారు. అయితే ఈత రాని విజయ్ మత్తడి నీటిలో జారిపడి మునిగి బండల మధ్యలో ఇరుక్కు పోవడంతో మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రమాద ఘటన సమాచారం అందుకున్న ఎస్సై రేఖ అశోక్ అక్కడకు చేరుకొని రెస్క్యూ టీంను సహాయంతో మృత దేహాన్ని బయటకు తీశారు. మృతుడు విజయ్ హైదరాబాదులో ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. ఉగాది పండుగకు ఊరికి వచ్చిన విజయ్ స్నానం చేసేందుకు వెళ్లి మృత్యువాత పడటంతో ఆ కుటుంబంలో విషాదం మిగిలింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## షెడ్యూల్ ఏరియాలో గిరిజనేతరుల లైసెన్స్‌లు రద్దు చేయాలి

- బేయర్, సిజెంట, హైటెక్ కంపెనీల నకిలీ విత్తనాలతో రైతులకు నష్టం
- ఆదివాసి ప్రజా సంఘాల జేఏసి మండల అధ్యక్షుడు ఆదినారాయణ



**మంగపేట, మార్చి 30 (నినాదం న్యూస్) :** షెడ్యూల్ ఏరియాలో గిరిజనేతరుల లైసెన్స్ లు రద్దు చేయాలని, బహుళ జాతి విత్తనాల పేరుతో ఏజెన్సీ ప్రాంతంలో ఆర్గనైజర్లు, గిరిజననేతర దళారులు కలిసి అమాయక ఆదివాసులను ఆసరాగా చేసుకొని కోట్లు దండుకుంటున్నారని ఆదివాసీ సేన, ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జై పాల్ సింగ్ ముండా విగ్రహ ప్రతిష్టాపన స్థలం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలెబోయిన ఆదినారాయణ మాట్లాడుతూ ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన వాజేడు, వెంకటాపురం ( నూగూరు ) మండలాలలో ఆదివాసి గిరిజనుల చట్టాలకు తూట్లు పొడుస్తూ కొంతమంది గిరిజన నేతరులు ఆదివాసి రైతులను మోసం చేశారన్నారు. ఆదివాసి రైతులను మోసం చేసినవారిని కఠినంగా శిక్షించాలని, రెండు మండలాలలో సుమారు 400 పైగా రైతులు దాదాపు 2000 వేల ఎకరాలకు పైగా సిజెంట, హైటెక్, బేయర్ వంటి బహుళ జాతి కంపెనీలకు చెందిన నకిలీ మొక్కజొన్న విత్తనాల వల్ల నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వాజేడు, వెంకటాపురం మండలాల రైతులకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వని కోరుతున్నామన్నారు. అదే విధంగా అప్పుల బాధతో చనిపోయినటువంటి ఆదివాసి రైతు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 15 లక్షల చొప్పున ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నకిలీ విత్తనాలు ఇచ్చిన డీలర్లపై , కంపెనీలపై నామ మాత్రంగా కేసులు పెడితే సరిపోదని, పీడీ యాక్ట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్ ఏరియాలో గిరిజనేతరుల లైసెన్స్ లు రద్దు చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలో 1/70, పెసా చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి బహుళ జాతి కంపెనీల పేరుతో వచ్చిన విత్తనాలను అమ్మకుండా వ్యవసాయ శాఖ అధికారులు అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.

## సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**నూతనకల్ మార్చి 30 (నినాదం న్యూస్):** ఉగాది పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డు పేదలకు అందించే సన్నబియ్యాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి ఆదివారం మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు కాసోజు శంకర్ అన్నారు. హుజూర్ నగర్ లో జరిగే సీఎం చేత సన్న బియ్యం ప్రారంభోత్సవ బహిరంగ మీటింగ్ కు డీలర్లు బయలుదేరి మాట్లాడారు. ప్రస్తుతం ప్రభుత్వ స్కూల్లో మధ్యాహ్న భోజనంతో పాటు హాస్టల్ స్టూడెంట్స్ కు భోజనం కోసం సన్న బియ్యాన్ని వినియోగిస్తున్నారు. రేషన్ షాపుల ద్వారా ఆహార భద్రత, అన్నపూర్ణ, అంత్యోదయ అన్నయోజన కార్డు దారులకు ప్రస్తుతం దొడ్డు బియ్యం ఇస్తుండగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు వచ్చే నెల ఒకటి నుంచి పేదలకు సన్నభువ్వ అందుతుంది అన్నారు. ఎన్నో ఏళ్ల కలను సాకారం చేశారని కొని యాడారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు సంజీవ, కృష్ణమూర్తి, మారయ్య, భద్రాచలం, వెంకన్న,బుచ్చిమల్లు, సోనీ, రజిత,మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**కోదాడ,మార్చి 30(నినాదం న్యూస్):** పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్నగర్ రోడ్డులో వెంకటేశ్వర థియేటర్ వెనకాల నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. కోదాడ ప్రాంత ప్రజలు సుదూర నగరాలకు వెళ్లకుండా కార్పొరేట్ వైద్య సేవలు అందుబాటులోకి తేస్తున్న కోదాడ ప్రాంత వైద్యులను అభినందించారు. ఆపద సమయంలో వ్యాపార దృక్పథంతో కాక సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని వైద్యులను సూచించారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని కొనియాడారు. ఈ సందర్భంగా వైద్యశాల యాజమాన్యం డాక్టర్ రాజేందర్, భవాని దంపతులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు ,డాక్టర్ సుబ్బారావు, రామారావు, అశోక్, ప్రసాద్, రంజిత్, జనార్ధన్, బత్తిని హనుమంతరావు, మామిడి రామారావు, మల్లీశ్వరి, చింతాబాబు, సుశీల రాజు, నెమ్మది ప్రకాష్ బాబు, దేవమణి, మేనేజ్మెంట్ బొబ్బిలి లచ్చిరెడ్డి, మాజీ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## సెమిస్టర్ పరీక్షలు, ప్రాక్టికల్స్ బహిష్కరణ

- ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదలకై పట్టు
- అన్ని యూనివర్సిటీలలో ఇదే పరిస్థితి




**కోదాడ,మార్చి 30(నినాదం న్యూస్):** మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ విద్యార్థులకు వచ్చేనెల 2 వ తేదీ నుండి ప్రాక్టికల్స్, 11వ తేదీ నుండి సెమిస్టర్ పరీక్షలు కొరకు యూనివర్సిటీ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ షెడ్యూల్డ్ విడుదల చేసింది. కానీ వాటిని బహిష్కరిస్తున్నట్లు డిగ్రీ ప్రైవేట్ యాజమా న్యాలు యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ కు మెమోరాండం సమర్పించారు. వివరాలలోకి వెళితే గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు చెందిన స్కాలర్షిప్, మరియు ఫీజు రియంబర్స్ మెంట్ ప్రభుత్వం విడుదల చేయకపోవడం వలన కాలేజీ యాజమాన్యాలు, అధ్యాపకులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటి విడుదల కొరకు ఎన్నో సందర్భాలలో తమ నిరసన వ్యక్తం చేసింది. అయినప్పటికీ ప్రభుత్వ నుండి సానుకూల సమాధాన రాకపోవడంతో వారు ఇంకా నిరాశ చెందారు. శాసనమండలిలో స్వయంగా ముఖ్యమంత్రి ఏప్రిల్ 1 నుండి ఫీజు బకాయిలు విడుదల చేస్తామని ప్రకటించారు. అయినప్పటికీ యాజమాన్యాలు పరీక్షలు జరుపుటకు ససేమేరా అంటున్నారు. ప్రభుత్వంతో తాడో పేడో అన్నట్లు సిద్ధపడ్డారు. ఫీజు బకాయిలు విడుదల చేసినప్పుడే పరీక్షలకు సిద్ధం అంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 84 ప్రభుత్వ ప్రవేట్ డిగ్రీ కళాశాలలో ఉన్నాయి. డిగ్రీ కళాశాలు సంసిద్ధంగా ఉన్న ప్రైవేట్ కళాశాలలో మాత్రం పరీక్షలకు సిద్ధంగా లేవు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కోదాడ పట్టణంలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో కూడా పరీక్షలు నిర్వహించమని నిర్వాహకులు తేల్చి చెప్పారు.ప్రభుత్వం చొరవ చూపి యాజమాన్యాలతో మాట్లాడి ఫీజు బకాయిలు విడుదల చేయించి విద్యార్థులకు వెంటనే పరీక్షలు జరిపే విధంగా చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, మేధావులు కోరుకుంటున్నారు.

## జెర్రిపోతుల మైసమ్మ దేవతను దర్శించుకున్న మాజీ మంత్రి




**వనపర్తి ప్రతినిధి, మార్చి 30 (నినాదం న్యూస్):** గోపాల్ పేట మండలం ఎర్రగట్టు తాండకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మన్నే నాయక్ ఆదివారం జెర్రిపోతుల మైసమ్మ దేవతకు పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు, తిరుపతయ్య యాదవ్, నాయకులు శేఖర్, మన్యం నాయక్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, కాశీనాథ్, గాజుల శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు

## లంబాడ బాషకు గుర్తింపు హర్షణీయం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** బంజారా లంబాడి భాషను ప్రభుత్వం గుర్తించడం హర్షణీయమని లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం గ్రామంలో ఆయన మాట్లాడుతూ లంబాడీ ప్రజలు మాట్లాడే గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని 8 ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలని ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో 40 లక్షల పైగా ఉన్న బంజారా గిరిజనుల భాషను గుర్తించి ప్రత్యేక హోదా కోసం తీర్మానించిన ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో బంజారాలు 40 లక్షల పైగా ఉన్న జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం నుంచే వచ్చే సబ్సిడీ పథకాలను అమలు చేయాలని, ఎస్టీ కార్పొరేషన్ లో ఉన్న గత బకాయి చెల్లించాలని ఆయన ఈ సందర్భగా ప్రభుత్వాన్ని కోరారు.


## "కామిడి"కి రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** సామాజిక సేవా రంగంతో పాటు వ్యాసకర్తగా, రక్తదాతగా విబిన్న రంగాలలో రాణిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు కామిడి సతీష్ రెడ్డి రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారం అందుకున్నారు. ఉగాది పర్వ దిన సందర్భంగా వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో భూపాలపల్లి పుష్ప గ్రాండ్ లో జరిగిన రాష్ట్ర స్థాయి ఉగాది అవార్డుల ప్రదాన కార్యక్రమంలో చిట్యాల్ మండలం జడల్ పేట గ్రామానికి చెందిన కామిడి సతీష్ రెడ్డికి రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారం అందజేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ప్రముఖ సినీ హాస్య నటులు డిఎస్ నంద ఆర్ విద్యాసంస్థల అధినేత ఎన్ సంపత్ రావు, సిరికొండ తిరుపతిరావు, వివేకానంద సేవా సమితి అధ్యక్షులు కొలుగూరి సంజీవరావు తదితరులు కామిడి సతీష్‌ను ఘనంగా సన్మానించి అవార్డు ప్రధానం చేశారు.

## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, మార్చి 30 (నినాదం న్యూస్)** గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రాంపురం గ్రామంలో ఆదివారం రూ.5 లక్షల నిధులతో రాంపురం గ్రామం నుంచి పాత గ్రామానికి రోడ్డు కోసం చిన్నారెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని, రానున్న రోజుల్లో గ్రామాల అభివృద్ధి మరి ఎంతో వేగంగా జరుగుతుందని తెలిపారు.

# ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యం

• ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, మార్చి 30 (నినాదం న్యూస్):** శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకల్లో భాగంగా ఆదివారం కుత్బుల్లాపూర్ 131 డివిజన్ బాల్ రెడ్డి నగర్ లోని శ్రీ మారుతి సాయి ఉమా సంగమేశ్వర ఆలయంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యమని భావించి కాలనీవాసులంతా కలిసి ఈ కళ్యాణ మండప నిర్మాణానికి సహాయం చేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. అనంతరం ఉగాది పర్వదినాన కళ్యాణ మండప ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర



అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, హాలో జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు పప్పిరెడ్డి సురేందర్ రెడ్డి, రమణారెడ్డి, రమేష్, సత్యనారాయణ, అజయ్, శ్రీనివాస్, శ్రీశైలం



యాదవ్, కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గసభ్యులు సుధాకర్ రెడ్డి, జెబీ శర్మ, వెంకటేశ్వరరావు, వెంకటయ్య, నారాయణరావు, మోహన్ రావు, అప్పలనాయుడు, రోహిత్ రెడ్డి, దుర్గారెడ్డి, కృష్ణమూర్తి, భగీరథ రెడ్డి, నమో నారాయణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తారమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, మార్చి 30 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, కే కే ఎం ట్రస్ట్ చైర్మన్ కోన శ్రీనివాస్ గౌడ్ తో కలిసి శ్రీ చిత్తారమ్మ తల్లిని దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పార్టీ నాయకులు,ప్రముఖులు, శ్రీశైలం గౌడ్ కు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వావసు నామ ఉగాది నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, యువజన నాయకులు,అభిమానులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పచ్చడి వితరణలో పాల్గొన్న కేపి విశాల్ గౌడ్



**కుత్బుల్లాపూర్, మార్చి 30 (నినాదం న్యూస్):** ఉగాది పండుగ సందర్భంగా, కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తాలో,హిందూ వాహిని కుత్బుల్లాపూర్ బాగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమానికి యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ హాజరై బాటసారులకు ఉగాది పచ్చడిని అందజేశారు.ఈ సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు విశ్వావసు నూతన తెలుగు సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్ చారి, నార్ల కంటి శ్యాము కురుమ, కుంట వేణు ముదిరాజ్, నరేష్ ముదిరాజ్, ఉల్ఫీ వెంకటేష్ కుర్మ, లక్ష్మణ్ చారి, రత్నం కిరణ్ కుమార్ గౌడ్, నార్ల కంటి విష్ణు కురుమ, ఊరడి మల్లికార్జున్,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగ శ్రవణంలో పాల్గొన్న.. బాలయ్యనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**కుత్బుల్లాపూర్, మార్చి 30 (నినాదం న్యూస్):** విశ్వావసు నామ నూతన తెలుగు సంవత్సర వేడుకలను కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం సమయంలో దేవాలయంలో పంచాంగ కర్త ఆలయ పూజారి చంద్రశేఖర్ పంతులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఈ నగేష్ ఇతర సభ్యులందరూ పాల్గొని ఈ సంవత్సరము జరగనున్న పంచాంగం లోని ముఖ్య విశేషాలను పంచాంగ కర్తచే వివరంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్, చిన్న, రాజు, బాలు, ఆంజనేయులు, సునీల్ కుమార్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీని ప్రారంభించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, మార్చి 30 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం చౌరస్తాలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం గాజులరామారం రిజిస్టర్ నెంబర్ : 169/2023 వారి ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా గాజులరామారం చౌరస్తా లో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్య అతిథి గా పాల్గొని మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దాతలు సామాజిక సేవా దృక్పథంతో సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. విశ్వావసునామ తెలుగు నూతన సంవత్సరం ఉగాది వేడుకల సందర్భంగా శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం వారి సేవా తత్పరతకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మధుకర్, యాదిరెడ్డి, భరత్ కుమార్, రాధాకృషన్, నాగభూషణం, ధనుంజయ, నాగేశ్వర్ రావు, కూరెళ్ళ శ్రీనివాస్, కందికొండ శ్రీనివాస్, నాళ్ళం కిషోర్, అభిషేక్ గుప్త, ప్రసాద్, సురేంద్ర, కృష్ణ కుమారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సహకరించి పాల్గొన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి ఆశీస్సులకు పాత్రులు కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జవహర్‌నగర్‌లో.. వైభవంగా ఉగాది వేడుకలు



**జవహర్‌నగర్, మార్చి 30 (నినాదం న్యూస్):** జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉగాది వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్పొరేషన్ పరిధిలోని బీరప్ప దేవాలయంలో ఆదివారం కురుమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి ఉగాది పచ్చడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ మేకల కావ్య హాజరై మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని జవహర్ నగర్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉగాది పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్ రామ్, బీరప్ప దేవాలయం కమిటీ సభ్యులు చిట్కుల్ రమేష్, బాలస్వామి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తి తీర్చడమే లక్ష్యం





• శ్రీకాంత్ జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు

**జవహర్‌నగర్, మార్చి 30 (నినాదం న్యూస్):** బాటసారుల దాహార్తిని తీర్చడమే మా లక్ష్యమని అదే నా కుమారుని జ్ఞాపకార్థానికి గుర్తుగా మీరు ఇచ్చే నివాళి అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మదర్ తెరిసా కాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్ తెలిపారు. ఆదివారం రోజు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ మదర్ తెరిసా వికలాంగుల కాలనీ చౌరస్తాలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బూడిద శ్రీకాంత్ జ్ఞాపకార్థం కాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని మాజీ కార్పొరేటర్ కారింగులనిహారిక గౌడ్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం నిహారిక గౌడ్ మాట్లాడుతూ వేసవికాలంలో దారిన వెళ్లే ప్రజల దాహార్తిని తీర్చేందుకు బూడిద వెంకటేష్ తో పాటు ఇంకా కొందరు దాతలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఈ వేసవిలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్లలో డివిజన్కు ఒకటి చొప్పున చలివేంద్రాలుఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్ మాట్లాడుతూ వికలాంగులు వృద్ధులు దారిన వెళ్లే బాటసారులు ఎండాకాలంలో మంచినీటి కోసం ఎవ్వరు ఇబ్బంది పడకూడదని నా కుమారుడు బూడిద శ్రీకాంత్ జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నానని వారానికి ఒకరోజు మజ్జిగ మిగతా రోజుల్లో చల్లని మంచినీటిని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కారింగుల శంకర్ గౌడ్, జెఎంసి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొయ్యాడ వెంకటేష్, కార్మిక సంఘం అధ్యక్షులు చెన్నాపురం యాదయ్య, మహేందర్ యాదవ్, మంజుల, రవి, మీనాక్షి , వెంకటేష్, బాలమురళి, శ్రీను, వీరస్వామి, బాబు, కృష్ణ, సంతోష్ గౌడ్, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివక్షత లేని వనరుల పంపిణీయే సామాజిక న్యాయం

• కాంగ్రెస్ ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ గడ్డం శ్రీనివాస్





**జవహర్‌నగర్, మార్చి 30 (నినాదం న్యూస్):** వివక్షత లేని వనరుల పంపిణీయే సామాజిక న్యాయమని సామాజిక న్యాయం ద్వారా బడుగులకు మేలు జరిగితేనే సమ సమాజ స్థాపన చేయవచ్చునని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ గడ్డం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం నాడు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ చౌరస్తాలో అంబేద్కర్ మహనీయులకు 33వ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మహనీయులకు వందనం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాల కోసం అహర్నిశలు కృషి చేయాలని అంబేద్కర్ సమ సమాజ నిర్మాణ స్థాపన కోసం పాటుపడిన మహా గొప్ప వ్యక్తి అని అంబేద్కర్ అందరివాడు అని కొందరువాడు కాదని తెలిపారు. లౌకిక సమాజం కోసం భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల పదకొండు నెలల 18 రోజులు నిద్ర హారాలు మాని తన ఆరోగ్యం క్షీణిస్తున్నప్పటికీ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా మన భారత దేశ ప్రజల అందరి కోసం తన కుటుంబాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి అని కొనియాడారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి బిక్షపతి చేస్తున్న జ్ఞానమాల కార్యక్రమం విజయవంతంగా 33 వారాలు నడుస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ జ్ఞానమాల కార్యక్రమం ద్వారా మహనీయులను తలుచుకోవడంతోపాటు వారి ఆశయాలను ఆకాంక్షలను నెరవేర్చినప్పుడే మనం ఆ మహానుభావులకు గొప్ప నివాళులు అర్పించడం అవుతుందని తెలిపారు. భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి బిక్షపతి చేస్తున్న సేవలు స్లాఘనీయమని అతను మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి జవహర్ నగర్ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహంకాళి బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా కన్వీనర్ మిగిలిపాక వెంకటేష్, రామగిరి విజయ శంకర్, గాద రమేష్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మేడే స్వామి, ఓబీసీ కన్వీనర్ డి .యాదగిరి, శ్రీనివాస్, రమేష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


## ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ గౌడ్



**మహేశ్వరం, మార్చి 30 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ టిపిసిసి కార్యవర్గ సభ్యులు ఐ. శ్రీనివాస్ గౌడ్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. మొదట కుటుంబసభ్యులతో కలిసి అనంతరం మైసిగండి మైసమ్మకు దర్శించుకుని కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలతో ఆయన మాట్లాడుతూ.. 'ఎన్నో ఆశలతో, మరెన్నో ఆకాంక్షలతో తెలుగు వారి నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంలో ఈ నూతన సంవత్సరం మీ అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు తీసుకురావాలని మైసిగండి మైసమ్మ అమ్మవారిని, వేడుకున్నానన్నారు.

## విశ్వావసు నామ సంవత్సరం.. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి





• ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
• పటాన్‌చెరులో ఘనంగా పంచాంగ శ్రవణం
• హాజరైన ప్రజా ప్రతినిధులు, పట్టణ పురప్రముఖులు

**జిన్నారం/పటాన్‌చెరు, మార్చి 30 (నినాదం న్యూస్):** శ్రీ విశ్వవసు నామ సంవత్సరం ప్రజల జీవితాల్లో నూతన కాంతి వెలుగులు నింపాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అభిలాషించారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని చైతన్య నగర్ హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు రాశి ఫలాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, మాజీ జడ్పీటీసీ జైపాల్, మాజీ సర్పంచ్ దేవేందర్ రాజు, ప్రతాప్ గౌడ్, ప్రకాష్ రావు, మాజీ ఎంపిటిసి రామచంద్ర రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, పట్టణ పుర ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

**దేవాలయాల సందర్శన..**

ఉగాది పర్వదినం పురస్కరించుకొని పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయం, పటాన్చెరు పట్టణ పరిధిలోని చైతన్యనగర్ హనుమాన్ దేవాలయాలను ఎమ్మెల్యే జిఎంఆర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు సిఐ వినాయక్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, రుద్రారం సొసైటీ చైర్మన్ పాండు, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, వెంకన్న, రాజు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా భారీగా భద్రత ఏర్పాట్లు

• రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి30(నినాదం న్యూస్):** తెలుగు వారి నూతన సంవత్సరాది ప్రారంభం,ఉగాది పండుగ పురస్కరించుకొని ప్రజలకు కమిషనర్ సుధీర్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కమిషనరేట్ పరిధిలో మతసామరస్యం కోసం అధికారులు పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నేడు జరగనున్న రంజాన్ పండుగ సందర్భంగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముస్లింలు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక ప్రార్థనల వంటి కార్యక్రమాల బందోబస్తు సమయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అన్ని ప్రముఖ మసీదుల ప్రాంగణాల్లో వాహనాల నంబర్ ప్లేట్ల చెకింగ్, పత్రాల చెకింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రదేశాల్లో బాంబు తనిఖీ బృందాల ద్వారా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. వారి ఆదేశాల మేరకు భువనగిరి స్టేషన్ పరిధిలో, యాదగిరిగుట్ట పై వివిధ రద్దీ ప్రదేశాలలో భువనగిరి బృందం సరూర్ నగర్ దర్గా, ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్, బాలాపూర్ దర్గా వంటి పలు ప్రాంతాల్లో ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా యాంటీ సబోటేజ్ చెక్ టీమ్ డాగ్‌తో అధికారులు తనిఖీలు చేయడం జరిగింది.

## ఘనంగా ఉగాది వేడుకలు..

• ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మార్చి 30 (నినాదం న్యూస్):** విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల డివిజన్ రామరాజు నగర్‌లో నిర్వహించిన ఉగాది వేడుకలకు" బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతి కాలానుగుణంగా తనను తాను మార్చుకుంటూ, జీవితంలో మనకు ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ నూతన ఉత్తేజంతో మనం ముందుకు సాగాలని సూచించేదే ఉగాది పండుగ అని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి నన్ను మూడుసార్లు గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందుకోవడంలో కీలక పాత్ర పోషించిన రామరాజు నగర్ కాలనీవాసులకు ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు కుంట సిద్ది రాములు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే గణేష్, బాల మల్లేష్, రామరాజు నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నర్సింహా రెడ్డి, ఉపాధ్యక్షులు దయానంద్ రెడ్డి, కార్యదర్శి అమ్మి రెడ్డి, అలాగే ఎమ్మెల్యే గారితో పాటుగా మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, వేణు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకతీతంగా సోదరభావంతో.. పండుగ నిర్వహించుకోవాలి

• మాజీ డిసిసి అధ్యక్షులు కేఎం ప్రతాప్



**కుత్బుల్లాపూర్, మార్చి 30 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఎమ్.ఎన్. రెడ్డి. నగర్ లో గల నూరే మహమ్మదీయ మస్జిద్ కమిటీ సభ్యులు, ఉగాది, రంజాన్ పండుగ సందర్భంగా, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ తన నివాసంలో కలిసి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా కెఎం ప్రతాప్ మాట్లాడుతూ, కుల మతాలకు అతీతంగా సోదర భావంతో పండుగలను జరుపుకోవడం ఎంతో శుభదాయకమన్నారు, ప్రజలందరూ ఐక్యమత్యంగా కలిసి మెలిసి ఉండాలని ఆయన సూచించారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు, నూరే మహమ్మదీయ మస్జిద్ కమిటీ సభ్యులకు ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జుబేర్, హుస్సేన్, ఇస్మాయిల్, సయ్యద్, ఇబ్రహీం, హుస్సేన్, అమినుద్దీన్, మన్సూర్, మెహమూద్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో వర్గాలు లేవు విభేదాలు లేవు

- అధిష్టానం ఆదేశాలతో అందరం కలిసికట్టుగా పని చేద్దాం
- నియోజకవర్గం ఇన్‌చార్జ్ నేనే
- మీ సహకారంతో స్థానిక సంస్థల్లో జెండా ఎగురవేస్తా
- కార్యకర్తల సమావేశంలో స్పష్టం చేసిన ప్రణవ్




**జమ్మికుంట, మార్చి 30 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజక వర్గం లో గత నాలుగు రోజులుగా నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ కార్యకర్తలకు స్పష్టమైన హామీ ఇచ్చారు. గత నాలుగు రోజులుగా కమలాపూర్ ఇల్లంతకుంట వీణవంక జమ్మికుంట మండలాల్లో నిర్వహించిన కార్యకర్తల సన్నాహాక సమావేశంలో ప్రణవ్ ఘాటుగా స్పందించారు. ఈ సమావేశంలో ప్రణవ్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో కొంతమంది గ్రూపు రాజకీయాలకు పాల్పడుతున్నారని వాస్తవానికి హుజురాబాద్ నియోజక వర్గం లో వర్గాలు విభేదాలు లేవని కేవలం కొంతమంది స్వార్థం తో కార్య కర్తలను గందర కొరకు సృష్టిస్తు న్నారని అదంతా అధిష్టానం చూసుకుంటుందని ఆయన వారికి తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గం పై పార్టీ అధిష్టానం కు మంచి అభిప్రాయం ఉందని గతంలో జరిగిన పార్లమెంటు ఎన్నికల తో పాటు మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం మిగతా నియోజకవర్గాలతో పోల్చుకుంటే మీ అందరి సహకారంతో మనమందరం ముందంజలో ఉన్నామని అదంతా మీ అందరి కృషి వల్లే జరిగిందని ప్రణవ్ పేర్కొన్నారు. రాష్ట్రానికి ఒకటే ముఖ్య మంత్రి ఉంటాడని నియోజకవర్గానికి ఒకరే ఇన్చార్జి ఉంటారని ఆ ఇంచార్జి నేనే అని ఆయన స్పష్టం చేశారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారని అనుకుంటే అది మీ పొరపాటు అవుతుందని ఇక్కడ ఎవరికీ ఎలాంటి అపోహలు అవసరం లేదని అందరం పార్టీ ఆదేశాల అనుసారం పని చేయాల్సిందే అని ఆయన ఈ సందర్భంగా కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సరైన సమయంలో గుర్తింపు లభిస్తుందని తొందరపాటు నిర్ణయాలకు పార్టీకి దూరం కావద్దని అందరం కలిసి మెలిసి పనిచేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత నాదే అని ఆయన మరోసారి స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేయొద్దని ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. పార్టీకి అంగం కలిగే విధంగా ఎవరు ప్రయత్నించిన క్రమ శిక్షణ చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే నన్ను హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించారని నేను మీతో పాటే ప్రజల మధ్య ఉంటూ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని అందులో ఎలాంటి సందేహం ఎవరికి అవసరం లేదని ఇక్కడికి ఎవరో వస్తారు ఏదో చేస్తారని అనుకోవడం పొరపాటున ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి హుజురాబాద్ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగిరేద్దాం అని ఆయన అన్నారు. ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా నేను అండగా ఉంటానని సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని అందరికీ సరైన సమయంలో పార్టీ పదవులు అందుతాయని ఆయన మరో మారు కార్యకర్తలకు నాయకులకు స్పష్టం చేశారు.

## నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఉగాది పంచాంగ శ్రవణం

- ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, మార్చి 30(నినాదం న్యూస్) :** కరీంనగర్ నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు.సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పూజలు నిర్వహించిన అనంతరం వేద బ్రాహ్మణుడు రామకృష్ణాచార్యులు పంచాంగ శ్రవణం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు వారి వారి గోత్ర నామాలతో పంచాంగం చెప్పించుకున్నారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, నూతన శ్రీ విశ్వా వసు నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## గ్రామాల్లో ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు



**జమ్మికుంట, మార్చి 30 (నినాదం న్యూస్) :** స్వస్తిశ్రీ విశ్వవసు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వీణవంక మండలం మామిడాల పల్లి గ్రామంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు అడిచెర్ల రాజు ఆధ్వర్యంలో గ్రామ దేవత పోచమ్మ తల్లి బోనాల వేడుక ను ఘనంగా నిర్వహిం చారు. డప్పు చప్పులతో, ఆటపాటల, నృత్యాలతోమహిళలు పోచమ్మకు బోనాలు సమ ర్పించారు. సకాలంలో వర్షాలు పడి పాడిపంటలతో అందరూ ఆయురారో గ్యాలతో సిరిసంపదలు వెల్లువిరిచి , గ్రామం సుభిక్షంగా ఉండాలని, ఐక్యమ త్యంతో కలిసి మెలిసి ఉండేలా , గ్రామ అభివృద్ధి మరింత జరిగేలా పోచమ్మ చల్లని చూపు గ్రామం పై ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. మండలం లోని పలు గ్రామాల్లో పోచమ్మ తల్లి బోనాలను గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు



**కరీంనగర్, మార్చి 30(నినాదం న్యూస్) :** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్,సేవా భారతి కరీంనగర్ పట్టణం సీతారాంపూర్ శాఖ ఆధ్వర్యంలో ఆరేపల్లి ఉప బస్తి లో శ్రీ రాజరాజేశ్వర కాలనీ లో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీలో పంచాంగ శ్రవణం , కాషాయ ధ్వజాలు , ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం లో బస్తీ పెద్దమనిషి కోట బుజ్జన్న, విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ్ దవులూరి మురళీధర్ జీ,నగర వ్యవస్థ ప్రముఖ్, పాదం రమేష్ జీ , నగర సేవా ప్రముఖ్, మీయపురం రామకృష్ణ జీ, మండల తిన్ సేవ ప్రముఖ్, గుర్రం వెంకటేష్ జీ, మండల తిన్ శరీరక్ ప్రముఖ్, అది సందీప్ జీ, బారి జితేందర్ జీ, తదితరులుపాల్గొన్నారు.

## మన్ కీ బాత్ గొప్ప కార్యక్రమం


- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు




**జమ్మికుంట, మార్చి 30 (నినాదం న్యూస్) :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనే లిమన్ కి బాత్‌లి గొప్ప కార్యక్రమం అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని 165 వ బూత్ (హౌసింగ్ బోర్డ్ కాలనీ)లో సంపత్ రావు బూత్ శ్రేణులతో కలసి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశ ప్రధాని అయిన తర్వాత దేశంలో ఉండే అనేక రకాల విషయాలను ప్రజలకు తెలియజేయడం కోసం మన్ కీ బాత్ కార్యక్రమాన్ని 2014 అక్టోబర్ 3 వ తేదీన ప్రారంభించారని గుర్తు చేశారు. ఈరోజు వరకు 120 ఎపిసోడ్ లల్లో అనేక రకాల కొత్త కొత్త విషయాలను, దేశ ప్రజల జీవన విధానంతో ముడిపడి వుండే అనేక విషయాలను మన్ కి బాత్ కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేయడం జరుగుతున్నదని తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా దేశంలోని కోట్లాది మందిని మన్ కీ బాత్ ద్వారా చైతన్యపరిచి, వారి జీవన విధానంలో సమూలమైన మార్పులు తీసుకువచ్చి వ్యక్తిగత నిర్మాణం, దేశాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ప్రజలను తయారు చేస్తున్నాడని సంపత్ రావు కితాబిచ్చాడు. ప్రతినెల చివరి ఆదివారం వచ్చే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించడం కోసం దేశ ప్రజలు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తారని, తెలిపారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ చూసి నిత్య జీవితంలో ఉపయోగపడే అనేక విషయాలు తెలుసుకోవాలన్నారు. ప్రతి బిజెపి కార్యకర్త మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించి నరేంద్ర మోడీ చెప్పే విషయాలను ప్రజలకు తెలియజేయాలని సంపత్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు తోపాటు బిజెపి సీనియర్ నాయకుడు జీడి మల్లేష్, పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మేదరి సంఘం జిల్లా అధ్యక్షుడు మదిరే రవీందర్, బిజెపి నాయకులు మోడం రాజు, బూరుగుపల్లి రాము, ఉడుగుల మహేందర్, 165వ బూత్ నాయకులు కొలను సంతోష్ రెడ్డి, భాష బోయిన కొమురయ్య, పసునూటి శివ, ముంజల సాయి, సతీష్,మంగ పురుషోత్తం, తోడేటి వంశీ,శ్రివర్ధి ప్రవీణ్,మేడిపల్లి రమేష్, మసాడి లింగారావు,గోనె రమేష్, గంద్ర రాజు,లింగంపల్లి దేవేందర్, న్యాత రాజు,రేనుకుంట్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన ప్రణవ్ కృషి

- నీటి విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన రైతులు
- కర్షకులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- రైతుల విషయంలో రాజకీయం చేయం.ప్రణవ్



**జమ్మికుంట, మార్చి 30 (నినాదం న్యూస్) :** రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. కమలాపూర్ మండలం వంగపల్లి, నేరెళ్ళ,శనిగరం,గోపాల్ పూర్ గ్రామాల్లో ఉన్న రైతులు సాగునీరుకు ఇబ్బంది పడుతున్నారని ప్రణవ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ప్రణవ్ అక్కడికి స్వయంగా వెళ్లి వాటిని పరిశీలించారు.చేతికొచ్చిన పంట నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేసిన రైతులు ఆ విషయాన్ని ప్రణవ్ దృష్టికి తీసుకువెళ్ళగా వెంటనే స్పందించి సంభందిత ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి నీటి విడుదలకు కృషి చేసిన ప్రణవ్ కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఆయకట్టు పరిధిలో ఉన్న గ్రామాలతో పాటు చెక్ డ్యాం నింపడం వల్ల బావుల్లో సమృద్ధిగా నీరు ఉంటుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని భవిష్యత్తులో కూడా రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మోత్కులగూడెంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాల జాతర



**జమ్మికుంట, మార్చి 30 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం శివారులో గల పోచమ్మ తల్లికి ఉగాది పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే పోచమ్మ తల్లి బోనాలలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు తమ సొంత గ్రామంలో ఉన్న పోచమ్మ తల్లికి ప్రతి ఇంటి నుండి తప్పు చప్పుళ్ళు మేళతాళాల మధ్య నెత్తిన బోనాలు పెట్టుకుని పోచమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రదక్షిణాలు నిర్వహించి బోనాలను సమర్పించారు. అనంతరం పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకుని గ్రామంలోని ప్రజలందరూ పాడిపంటలతో పిల్లాపాపాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పొన్నగంటి సంపత్, కౌన్సిలర్ పొనగంటి రాము, పొన్నగంటి విజయలక్ష్మి మల్లయ్య, పొన్నగంటి శ్రీలత లు ఉగాది పర్వదినం సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం



**కరీంనగర్, మార్చి 30 (నినాదం న్యూస్) :** ఉగాది పర్వదినాన్ని పురస్క రించుకొని స్థానిక విద్యానగర్లోని రెడ్డి సంక్షేమ సంఘం నూతన భవనంలో పంచాంగ శ్రవణ కార్యక్రమానికి విఎన్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.వి. నరేందర్ రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో పాల్గొని ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసి సుభిక్షంగా ఉండి సమాజ శ్రేయస్సు కై అను నిత్యం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉగాది నాడు లక్ష్యాలను ఏర్పాటు చేసు కొని ఆ లక్ష్యాలను సాధించే విధంగా ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు మన అందరికి ప్రసాదించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో రజిత రెడ్డి వెన్నం, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,చెప్పాల రాజిరెడ్డి, గన్ను మహేశ్వర్ రెడ్డి, విద్యానగర్ రెడ్డి సంఘం అధ్యక్షుడు సంజీవరెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా విశ్వ వసు నామ సంవత్సర వేడుకలు



**కరీంనగర్, మార్చి 30(నినాదం న్యూస్) :** తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగకు చాలా ప్రత్యేకత ఉన్నదని ఈ పండుగను చాలా శోభయమానంగా, వేడుకగా కుటుంబ సభ్యులతో జరుపుకోవడం ఒక గొప్ప సాంప్రదాయమని అని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో గల హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు భగవంతుని ప్రార్థించారు. ముఖ్యంగా వారు ఏర్పరచుకున్నటువంటి లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. గొప్ప విశిష్టత, ప్రత్యేకత కలిగినటువంటి ఈ పండుగ జీవితాల్లో నూతన వెలుగు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిబ్బంది, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## యజ్ఞ వరహాస్వామి ఆలయం పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కరీంనగర్, మార్చి 30(నినాదం న్యూస్) :** విశ్వావసు నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ పట్టణంలోని 6వ డివిజన్లోని యజ్ఞ వరహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పంచాంగ శ్రవణం లో పాల్గొన్న మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్. ఈ వేడుకలల్లో ఎమ్మెల్యే గంగుల కుటుంబ సభ్యులతో పాటు శ్రీ యజ్ఞ వరహాస్వామి ఆలయ కులపతి బాస్యం వరప్రసాద్, మాజీ ఎమ్మెల్యే వుచ్చిడి మోహన్ రెడ్డి, నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ కోల మాలతి -సంపత్ రెడ్డి, బిఆర్ ఎస్ నాయకులు గందె మహేష్, బోనాల శ్రీకాంత్, ఒంటెల సత్యనారాయణరెడ్డి,ఐజేందర్ యాదవ్, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్,కలర్ సత్తన్న, ఆలయ కమిటీ బాద్యులు సాయిని నరేందర్, రాణి-వెంకటేశ్వర్ రెడ్డి, లు పాల్గొన్నారు. ఉస్మానియా, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జ్యోతిష విభాగం అధ్యక్షురాలు డాక్టర్ ప్రతిభ పంచాంగ పటనం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్పందనలో ఘనంగా సామూహిక జన్మదిన వేడుకలు

- అనాథ పిల్లల పుట్టినరోజు జరపడం సంతోషంగా ఉంది
- సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్




**జమ్మికుంట, మార్చి 30 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో గల స్పందన అనాథాశ్రమంలో అనాథ పిల్లల కు పుట్టినరోజు వేడుకలు జరిపిన సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్. ఉగాది పండుగను పురస్కరించుకొని ఫర్టిలైజర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు, అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో, తన మిత్ర బృందం సభ్యులతో కలిసి ఆదివారం స్పందన పిల్లల అనాథాశ్రమంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి పిల్లలందరికీ కలిపి సామూహిక జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, పండ్లు బ్రెడ్ అందజేశారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి ఉగాది పండుగ రోజున స్పందన అనాథాశ్రమంలో పిల్లలకు పుట్టినరోజు వేడుకలు చేయడం జరుగుతుందని పండుగ పూట వారి కళ్ళల్లో ఆనందం చూడడం తనకు సంతోషమని ఆయన అభం శుభం తెలియని అనాథ పిల్లల కు వారి పుట్టినరోజు వేడుకలు గొప్ప సంతృప్తిని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. నేను చేస్తున్న ఈ కార్యక్రమానికి నాకు అండగా నిలుస్తున్న నా మిత్ర బృందానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపాల్ రావు , జక్కే బాలరాజు , జూపాక సందీప్, రా%శీ% రమేష్, పుల్లూరి సమ్మయ్య, రఘు,వోల్లలా శ్రీకాంత్,దొడ్డె రాజు, ,అనిల్ , మిడిదొడ్డి సాయిరాం, కళ్ళేపెల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం పండిత సన్మానం



**జమ్మికుంట, మార్చి 30 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని గీతా మందిర్ లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం పండిత సన్మానం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉగాది పండుగను పురస్కరించుకొని వేద పండితుల ఆధ్వర్యంలో భగవద్గీత జ్ఞాన మందిరంలో భక్తులకు పంచాంగ శ్రవణం వినిపించి భక్తులకు ప్రజలకు వారి వారి రాశులపై ఉన్న పరిస్థితులను వివరిస్తూ రాబోయే రోజుల్లో అంతా మంచే జరుగుతుందని ప్రజలు సనాతన ధర్మాన్ని కాపాడుతూ నిబద్ధతతో పనులు చేస్తే కార్యసిద్ధి లభిస్తుందని వారు పేర్కొన్నారు. కష్టపడి పని చేస్తే ఫలితాలు ఉంటాయని ఈసారి రాశి ఫలాల్లో మిశ్రమ ఫలితాలు ఉన్నాయని రాష్ట్రం సుభిక్షంగా ఉం టుందని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వారు తెలి పారు. అనంతరం వేద పండితులను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనం గా సత్కరించి సన్మానించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షు డు అయితు రమేష్ ప్రధానకార్యదర్శి గుడివాడ వెంకట సతీష్ కోశాధికారి రేణికుంట రాజు జిల్లా బాధ్యులు ఆకినపల్లి శ్రీనివాస్ వ్యాసాని రమేష్ వాసవి క్లబ్ సభ్యులు ఆహోపా జమ్మికుంట సభ్యులు పాల్గొన్నారు.

## ప్రముఖ కవి రావుల పుల్లాచారికి సన్మానం



**జమ్మికుంట, మార్చి 30 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి, నాటక రచయిత, నంది అవార్డు గ్రహీత రావుల పుల్లాచారి నాటక రంగంలో విశేష కృషి చేసినందుకు గాను తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య తరఫున నాటక రంగ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన ప్రపంచ నాటక రంగస్థలం వేడుకలు జరిగిన సందర్భంగా ఈ పురస్కారాన్ని తెలంగాణ నాటక సమాచార సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ళ రామచందర్ రావు, అధ్యక్షుడు ఆకుల సదానందం, ప్రధాన కార్యదర్శి సాదు శ్యాం ప్రసాద్ తదితరులు అందించారు. ఈ సందర్భంగా ఉగాది పండుగ రోజున హుజురాబాద్ హైస్కూల్ మైదానంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాకర్స్ మిత్రులు రావుల పుల్లచారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బండ శ్రీనివాస్ మాట్లాడుతూ రావుల పుల్లాచారి హుజురాబాద్ ప్రాంతానికి చెందిన సీనియర్ రంగస్థల కళాకారులు, నాటక రచయిత అయిన వీరు కళారంగ అభివృద్ధికి విశేష కృషిని అందిస్తు హుజురాబాద్ ప్రాంతానికి వన్నెతెస్తున్నారని, ఎన్నో అవార్డులు అందుకున్నప్పటికీ సాధారణ వ్యక్తిగా అందరితో కలిసిమెలిసి ఉండటం ఆయన ఔన్నత్యానికి నిదర్శనమని ప్రశ%శీ%సించారు. వాకర్స్ మిత్రులు మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, సాదుల రవీంద్ర బాబు, వేల్పుల రత్నం, బండ కిషన్ , బొడిగ మల్లయ్య, కుడి కాల ప్రభాకర్ తదితరులు సన్మానించారు . ఈ కార్యక్రమంలో రామ్ శంకర్ గౌడ్, తిరునగరి రమేష్ , రతన్ సింగ్, భాస్కర్, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, సారయ్య , కొత్తూరి రమేష్ , మక్కపల్లి రమేష్, వాచ్ రవి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# బ్లాక్ టీ సేవిస్తే.. ఆరోగ్య పరంగా ఎలాంటి ఢోకా ఉండదు..

రోజూ ఉదయం నిద్ర లేచిన దగ్గర నుంచి రాత్రి వరకు చాలా మంది టీ, కాఫీలను అదే పనిగా సేవిస్తుంటారు. ఇక కొందరు టీ ప్రియులు అయితే రాత్రి పూట కూడా టీ సేవిస్తారు. టీని ఇలా అతిగా సేవించడం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సాధారణ టీకి బదులుగా బ్లాక్ టీని ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వారు అంటున్నారు. అయితే ఆరోగ్యకరమే అయినప్పటికీ బ్లాక్ టీని కూడా మోతాదులోనే తాగాలని వారు సూచిస్తున్నారు. బ్లాక్ టీ అంటే కేవలం టీ డికాషన్ మాత్రమే. రుచి కోసం అందులో కాస్త నిమ్మరసం, తేనె కలిపి తాగవచ్చు. అప్పుడు అది లెమన్ టీ అవుతుంది. ఈ విధంగా రెండు రకాలుగా బ్లాక్ టీని సేవించవచ్చు. బ్లాక్ టీని రోజూ కనీసం 2 కప్పులు తాగితే అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.



**హార్ట్ ఎటాక్ రాకుండా..**

బ్లాక్ టీని సేవించడం వల్ల శరీరంలో పొటాషియం స్థాయిలు పెరుగుతాయి. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీని వల్ల హైబీపీ తగ్గుతుంది. బీపీ పేషెంట్లు బ్లాక్ టీని సేవిస్తుంటే ఎంతో మేలు జరుగుతుంది. రోజూ కనీసం 2 కప్పుల బ్లాక్ టీని సేవిస్తే బీపీ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా పరిశోధకులు వెల్లడిస్తున్నారు. బ్లాక్ టీలో ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. రక్తనాళాల్లో ఏర్పడే అడ్డంకులను తొలగిస్తాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. చాలా మంది ఒత్తిడి, ఆందోళన సమస్యలతో బాధపడుతుంటారు. అలాంటి వారు రోజూ సాయంత్రం బ్లాక్ టీని సేవించాలి. దీని వల్ల ఆయా సమస్యలు తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభించి రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

**ఇన్‌ఫెక్షన్లు ఉంటే..**

బ్లాక్ టీని తరచూ సేవిస్తుంటే గుండె జబ్బులు వచ్చే అవకాశాలు కూడా చాలా వరకు తగ్గుతాయని సైంటిస్టులు తమ పరిశోధనల ద్వారా వెల్లడించారు. ఈ మరకు ఫ్రీలాన్స్ డైటిషియన్ డాక్టర్ క్యారీ రక్స్‌టన్ మాట్లాడుతూ గ్రీన్ టీ కన్నా బ్లాక్ టీని సేవించడం వల్లే స్ట్రోక్స్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు. క్యాన్సర్, డయాబెటిస్, నోటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చని తెలిపారు. బ్లాక్ టీని తరచూ సేవిస్తుంటే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీంతో దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. తరచూ ఈ సమస్యలు వచ్చే వారు రోజూ బ్లాక్ టీని సేవిస్తుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ ఇన్‌ఫెక్షన్లు ఉన్నవారు బ్లాక్ టీని సేవిస్తుంటే ఆయా ఇన్‌ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు.

**క్యాన్సర్లు రాకుండా..**

బ్లాక్ టీని సేవిస్తే క్యాన్సర్ వచ్చే ప్రమాదం చాలా వరకు తగ్గుతుందని సైంటిస్టులు తెలియజేస్తున్నారు. ముఖ్యంగా ఆహార నాళం, జీర్ణాశయం, పేగుల క్యాన్సర్ రాకుండా చూసే గుణాలు బ్లాక్ టీలో ఉంటాయని చెబుతున్నారు. బ్లాక్ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి. దీని వల్ల రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా ఉంటుంది. ఇది గుండె పోటు రాకుండా నివారిస్తుంది. బ్లాక్ టీని సేవిస్తే దంతాలపై ఎనామిల్ కూడా దృఢంగా మారుతుంది.

# షుగర్, కొలెస్ట్రాల్‌కు చెక్ పెట్టే బెండకాయలు

నినాదం అవని 10

బెండకాయలు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. బెండకాయల్లో మ్యూకస్ వంటి జిగురు పదార్థం ఉంటుంది. కనుక కొందరు ఈ కాయలను తినేందుకు ఇష్టపడరు. బెండకాయలతో వేపుడు, పులుసు తయారు చేసి తినవచ్చు. కొందరు టమాటాలు వేసి కూడా వండి తింటుంటారు. బెండకాయలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా వీటిల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది అసిడిటీ సమస్యను తగ్గిస్తుంది. బెండకాయల్లో విటమిన్ సి కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది గ్యాస్ సమస్యలను తగ్గిస్తుంది. బెండకాయల్లో డైయురెటిక్ లక్షణాలు ఉంటాయి. అందువల్ల ఈ కాయలను తింటే మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. మూత్రం ధారాళంగా వస్తుంది. మూత్రం సాఫీగా జారీ అవుతుంది.

**షుగర్, కొలెస్ట్రాల్‌కు చెక్..**

బెండకాయలను నీటిలో వేసి మరిగించి తాగుతుంటే జ్వరం తగ్గుతుంది. శరీరంలోని వేడి పోతుంది. చల్లగా మారుతుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. డయాబెటిస్ ఉన్నవారు బెండకాయల నీళ్లను తాగుతుంటే ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. బెండకాయలను కట్ చేసి ఒక గ్లాస్ నీటిలో వేసి రాత్రంతా ఆ కాయలను నీటిలో అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఉదయం పరగడుపునే ఆ నీళ్లను తాగాలి. ఇలా రోజూ తాగితే షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. దీని వల్ల



కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా తగ్గుతాయి. రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**పోషకాలు అధికం..**

బెండకాయల్లో విటమిన్లు ఎ, సి, బి అధికంగా ఉంటాయి. ఈ కాయల్లో అధికంగా ఉండే అయోడిన్ థైరాయిడ్ ఉన్నవారికి మేలు చేస్తుంది. థైరాయిడ్ గ్రంథి పనితీరు మెరుగు పడుతుంది. బెండకాయలను కొందరు ఎండబెట్టి కూడా వాడుతుంటారు. ఒక బెండకాయలో 90 శాతం మేర నీరు ఉంటుంది. 6.4 శాతం పిండి పదార్థాలు, 1.9 శాతం ప్రోటీన్లు, 0.2 శాతం కొవ్వులు, 1.2 శాతం ఫైబర్, 0.7 శాతం మినరల్స్ ఉంటాయి. 100 గ్రాముల బెండకాయలను తింటే 33 క్యాలరీల శక్తి లభిస్తుంది. 66 మిల్లీగ్రాముల క్యాల్షియం, 56 మిల్లీగ్రాముల ఫాస్ఫరస్, 0.3 మిల్లీగ్రాముల ఐరన్, 52 మైక్రోగ్రాముల కెరాటిన్ అలాగే స్వల్ప మోతాదులో థయామిన్, రైబో ఫ్లేవిన్, నియాసిన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ సి, మెగ్నిషియం, సోడియం, పొటాషియం, కాపర్, మాంగనీస్, జింక్ లభిస్తాయి. కనుక బెండకాయలను పోషకాలకు గనిగా చెప్పవచ్చు. ఈ కాయలను తినడం మిస్ చేశారంటే అనేక పోషకాలను కోల్పోయినట్లే.

**ఎముకలకు బలం..**

బెండకాయల్లో ఉండే క్యాల్షియం ఎముకలను బలంగా మారుస్తుంది. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు నాన్ వెజ్ తినలేకపోతే బెండకాయలను తినాలి. దీంతో క్యాల్షియం సమృద్ధిగా లభించి ఎముకలు త్వరగా నిర్మాణమవుతాయి. బెండకాయల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. వీటిల్లో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. గర్భంతో ఉన్న మహిళలు బెండకాయలను తింటే ఫోలిక్ యాసిడ్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది శిశువు ఎదుగుదలకు తోడ్పడుతుంది. బెండకాయల్లో ఉండే ఐరన్ రక్తహీనతను తగ్గిస్తుంది. ఇలా ఈ కాయలను తింటే అనేక లాభాలను పొందవచ్చు.

# ఈ ఆహారాలను తింటే గుండె పోటు అసలు రాదు..

ప్రస్తుతం చిన్న వయస్సులో ఉన్నవారు కూడా హార్ట్ ఎటాక్ బారిన పడి ప్రాణాలు విడుస్తున్న విషయం తెలిసిందే. కోవిడ్ మహమ్మారి వచ్చి వెళ్లిన తరువాత చాలా మంది హార్ట్ ఎటాక్‌ల బారిన పడుతుండడం అందరినీ కలవర పెడుతోంది. అప్పటి వరకు యాక్టివ్‌గా, చురుగ్గా, ఆరోగ్యంగా ఉన్నవారు కూడా సడెన్‌గా గుండె పోటుతో ప్రాణాలు విడుస్తున్నారు. అయితే ఇలా సడెన్ హార్ట్ ఎటాక్ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. కానీ కొన్ని రకాల ఆహారాలను తింటుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుందని, హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చని వారు సూచిస్తున్నారు. గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో టమాటాలు ఎంతో అద్భుతంగా పనిచేస్తాయి. టమాటాల్లో అనేక పోషకాలు ఉంటాయి.

**టమాటా..**

టమాటాల్లో లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ అధికంగా ఉంటుంది. ఇది గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. టమాటాలను ఏ రకంగా తరచూ తీసుకున్నా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. టమాటాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. వీటిల్లో ఉండే విటమిన్ సి, ఇ, ఫ్లేవనాయిడ్స్, పొటాషియం గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా నివారిస్తాయి. మీకు బ్రొకలీ తెలిసే ఉంటుంది. ఇది చూసేందుకు కాలిఫ్లవర్ మాదిరిగా ఉంటుంది. కానీ ఆకుపచ్చని గుత్తుల పువ్వులు ఉంటాయి. ఇది మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీన్ని గ్రీన్ కాలిఫ్లవర్ అని కూడా పిలుస్తారు. ఇందులో కెరోటినాయిడ్స్, ఇండోల్స్ తదితర సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాలు ఉత్పత్తి కాకుండా




చూస్తాయి.

**దానిమ్మ పండ్లు..**

బ్రొకలీలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ, క్యాల్షియం, విటమిన్ బి2, ఐరన్ గుండెను సంరక్షిస్తాయి. రక్తసరఫరా మెరుగు పడేలా చూస్తాయి. బ్రొకలిని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. దీని వల్ల రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఇక గుండె ఆరోగ్యానికి దానిమ్మ పండ్లు కూడా ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లను తింటే కొలెస్ట్రాల్ తగ్గుతుంది. వీటిల్లో ఉండే విటమిన్ బి12 ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయం చేస్తుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. తరచూ దానిమ్మ పండ్లను తింటున్నా, దాని జ్యూస్‌ను సేవిస్తున్నా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. బీపీ తగ్గుతుంది.

**గుమ్మడికాయలు..**

గుమ్మడికాయల్లో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇది కంటి చూపును మెరుగు పరచడంతోపాటు కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే చేపలను తింటున్నా కూడా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. వీటిల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు రక్తనాళాల్లో ఏర్పడే అడ్డంకులను తొలగిస్తాయి. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. అదేవిధంగా బెర్రీలను కూడా తినాలి. చెర్రీలు, రాస్ప బెర్రీలు, స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీ వంటి బెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. గుండె పోటు రాకుండా నివారిస్తాయి. అంజీర్ పండ్లను ఆహారంలో భాగం చేసుకున్నా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఈ పండ్లలో ఉండే పోషకాలు గుండె పోటు రాకుండా అడ్డుకుంటాయి. ఇలా పలు రకాల ఆహారాలను తరచూ తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నిరోధించవచ్చు.



నినాదం మార్కెట్

NINADAM MARKET

# వినియోగదారులకు అలర్ట్..

**- ఏప్రిల్ 1 ఇలాంటి ఫోన్ నంబర్లకు యూపీఐ సేవలు బంద్!**



మీ మొబైల్ నంబర్ ఇన్‌యాక్టివ్‌గా ఉండి అది మీ బ్యాంక్ ఖాతాకు లింక్ చేయబడి ఉంటే, మీరు ఇకపై సేవను ఉపయోగించలేరు. దీని అర్థం వంటి యాప్‌లను ఉపయోగించలేరు. ప్రతి వారం ఇన్‌యాక్టివ్ సంఖ్యల జాబితాను అప్‌డేట్ చేయాలని ఎన్‌పీసీఐ.. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు యూపీఐ సేవలు ఉపయోగిస్తున్నారు. ఏప్రిల్ 1 నుంచి యూపీఐ సర్వీసుల విషయంలో కీలక మార్పులు జరగనున్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త నియమాన్ని అమలు చేసింది. దీని ప్రకారం, ఈ కస్టమర్లు ఏప్రిల్ 1, 2025 నుండి యూపీఐ చెల్లింపులు చేయలేరు. వివిధ మోసాలు, మోసపూరిత సంఘటనలను అరికట్టడానికి చర్యలు తీసుకుంటోంది. అందించిన సమాచారం ప్రకారం.. ఒక మొబైల్ నంబర్ 90 రోజుల పాటు డియాక్టివేట్ చేయబడితే, ఇకపై దాని నుండి యూపీఐ చెల్లింపులు చేయలేరు. ఈ మొబైల్ నంబర్ యూపీఐ అనుబంధ బ్యాంక్ ఖాతా నుండి డీలింక్ అవుతుంది. ఇది యూపీఐ వ్యవస్థను మరింత సురక్షితంగా ఉంచడంలో, అలాగే మోసాల నుంచి రక్షించడంలో ఉపయోగపడనుంది.

**భద్రత లోపం:**

లింక్ చేసిన ఇన్‌యాక్టివ్ మొబైల్ నంబర్‌ల వల్ల భద్రత లోపిస్తుంది. సాధారణంగా, ప్రజలు తమ మొబైల్ నంబర్‌లను మార్చినప్పుడు లేదా పాత నంబర్‌ను ఉపయోగించకుండా వదిలేస్తుంటారు. కానీ ఆ నంబర్‌లు లింక్ చేసిన ఖాతాలు యాక్టివ్‌గానే ఉంటాయి. అలాంటి నంబర్‌లు దుర్వినియోగానికి గురయ్యే అవకాశం ఉంది. మీరు ఉపయోగించని మొబైల్ నంబర్‌ను సదరు టెలికాం కంపెనీ వేరే కొత్త వినియోగదారుకు కేటాయించినట్లయితే, లావాదేవీలు ఆ నంబర్ ద్వారా జరుగుతాయి. అంటే, యూపీఐ లావాదేవీ డబ్బులు కొత్త వ్యక్తి ఖాతాలోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఇలాంటి నంబర్‌ల వల్ల మోసాలు పెరుగుతాయి.

**90 రోజుల వ్యవధి:**

టెలికాం కంపెనీలు కొత్త వినియోగదారులకు డీయాక్టివేట్ అయిన నంబర్లను అందిస్తుంటాయి. పాత కస్టమర్ యూపీఐ నంబర్ అదే మొబైల్ నంబర్‌కు లింక్ చేయబడినప్పుడు, కొత్త వినియోగదారు దానిపై అనధికార లావాదేవీలు చేయవచ్చు. ఇది చాలా పెద్ద ప్రమాదం. ఇటువంటి మార్గాల ద్వారా కొన్ని మోసాలు గుర్తించిన తర్వాత ఎన్‌పీసీఐ ఇప్పుడు 90 రోజుల కాలపరిమితి పరిష్కారాన్ని తీసుకువచ్చింది.

మీ మొబైల్ ఇన్‌యాక్టివ్‌గా ఉంటే ఏం చేయాలి?:

మీ మొబైల్ నంబర్ ఇన్‌యాక్టివ్‌గా ఉండి అది మీ బ్యాంక్ ఖాతాకు లింక్ చేయబడి ఉంటే, మీరు ఇకపై సేవను ఉపయోగించలేరు. దీని అర్థం వంటి యాప్‌లను ఉపయోగించలేరు. ప్రతి వారం ఇన్‌యాక్టివ్ సంఖ్యల జాబితాను అప్‌డేట్ చేయాలని ఎన్‌పీసీఐ అన్ని బ్యాంకులు, యూపీఐ ప్లాట్‌ఫామ్‌లను ఆదేశించింది. నియమాలు పాటిస్తున్నారా లేదా అనేది ఇది నిర్ణయిస్తుంది. దీనివల్ల మోసం, మోసాలు నిరోధించవచ్చు. భవిష్యత్తులో వినియోగదారులు తమ మొబైల్ నంబర్‌ను వారి యూపీఐ ఐడీతో లింక్ చేయడానికి ముందస్తు అనుమతి ఇవ్వాలి.

# యూజర్లకు గుడ్‌న్యూస్ చెప్పిన ఫేస్‌బుక్..

**- కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చిన మెటా కంపెనీ..!**



ఫేస్‌బుక్ యూజర్లకు శుభవార్త చెప్పింది. కొత్తగా 'ఫ్రెండ్స్' ట్యాబ్ పేరుతో కొత్త ఫీచర్‌ను తీసుకువచ్చింది. ఇందులో ఫ్రెండ్స్ పోస్టులు, స్టోరీస్, రీల్స్, పుట్టిన రోజు సమాచారం, ఫ్రెండ్స్ రిక్వెస్ట్స్ కనిపిస్తాయి. ఈ ఫీచర్ ఇన్‌స్టాగ్రామ్లో 'ఫాలోయింగ్', క్లోజ్‌ఫ్రెండ్స్' ఫీచ్ తరహాలోనే పని చేయనున్నది. ఇందులో రెఫర్ చేసిన పోస్టులు మాత్రం కనపడవు. ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ ఫీచర్ వచ్చిన తర్వాత ప్రకటనలు మాత్రం చాలా తక్కువగా కనిపించనున్నాయి. ప్రస్తుతం 'ఫ్రెండ్స్' ట్యాబ్ ఫీచర్‌ను తొలుత అమెరికా, కెనడాలో ప్రారంభించినట్లు మెటా కంపెనీ పేర్కొంది. భారత్‌తో సహా ఇతర దేశాల్లో ఎప్పుడు అందుబాటులోకి తీసుకువస్తుందో మాత్రం వెల్లడించలేదు. ఫీచర్ అందుబాటులోకి వస్తే మీ ఫేస్‌బుక్ ఫ్రెండ్స్‌గా ఉన్న వ్యక్తుల పోస్టులు మాత్రమే చూడగలుగుతారు. స్టోరీస్, రీల్స్, బర్త్‌డే రిమైండర్స్ కూడా ఈ ఫీడ్‌లో జోడిస్తారు. అయితే, సజెస్టెడ్ పోస్టులు మాత్రం కనిపించవు. 'ఫ్రెండ్స్ రిక్వెస్ట్', 'పీపుల్ యూ మే నో' వేర్వేరుగా కనిపిస్తాయి. ఇంతకుముందు ఈ ట్యాబ్ ఫ్రెండ్ రిక్వెస్ట్, సజెస్టెడ్ కనెక్షన్‌లను మాత్రమే చూపించేది. కానీ, ఇప్పుడు ఇది ఫీడ్ కొత్త వర్టికల్ స్క్రోలింగ్ ఇంటర్‌ఫేస్‌ను కలిగి ఉంటుంది. యూజర్లు వారి స్నేహితుల పోస్ట్‌లను మాత్రమే చూడటానికి అనుమతి ఇస్తుంది. మెటా ఇంతకు ముందు ఇన్‌స్టాగ్రామ్‌లో 'ఫాలోయింగ్', 'క్లోజ్ ఫ్రెండ్స్' అనే ఫీచర్‌లను ప్రారంభించింది. ఇందులో యూజర్లు వారిని ఫాలయ్యే వ్యక్తులు, లేదంటే సన్నిహిత స్నేహితుల పోస్టులను మాత్రమే చూడగలుగుతారు. ఫేస్‌బుక్ కొత్త 'ఫ్రెండ్స్' ట్యాబ్ కూడా ఇలాంటి ఫీచరే. ఈ కొత్త ఫీడ్‌లోని పోస్ట్‌లు క్రోనోలాజికల్.. లేదంటే అల్గారిథం ప్రకారం కనిపిస్తాయా? అన్న విషయంలో మెటా క్లారిటీ ఇవ్వలేదు.

# భారతీయ రైల్వే సింగిల్ డేలో ఎన్ని వందల కోట్లు సంపాదిస్తుందో తెలుసా..?



భారతీయ రైల్వే నిత్యం కోట్లాది మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నది. ప్రయాణికుల సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకొని భారతీయ రైల్వేలు వేలాది రైళ్లను నడుపుతున్నాయి. ఈ రైళ్లు దేశంలోని దాదాపు ప్రతి ప్రధాన భూభాగాన్ని ఒకదానితో మరొకదాన్ని కలుపుతున్నాయి. ఈ క్రమంలోనే భారతీయ రైల్వే దేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థగా నిలిచింది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థను వేగవంతం చేయడంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నది. భారతీయ రైల్వేలు ప్రజా రవాణాకు, సరుకు రవాణాలో ముఖ్య భూమిక పోషిస్తున్నది. దాంతో వ్యాపారులు ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి తక్కువ ఖర్చుతోనే వస్తువులను పంపడం పంపొచ్చు. రవాణా కోసం చాలామంది ఎక్కువ రైళ్లనే ఆశ్రయిస్తుంటారు. ఈ క్రమంలో భారతీయ రైల్వేకు ఒక రోజు ఎంత ఆదాయం వస్తుందో చాలామందికి తెలియదు. మీడియా నివేదికల ప్రకారం.. భారతీయ రైల్వేలు ప్రతిరోజూ రూ.400కోట్లు సంపాదిస్తున్నాయి. సరుకు రవాణాతో భారీగా ఆదాయం సమకూరుతున్నది. భారతీయ రైల్వేల నెలవారీ ఆదాయం దాదాపు రూ.12వేలకోట్లు. భారతీయ రైల్వేలు దేశవ్యాప్తంగా వేల సరుకు రవాణా రైళ్లను నడుపుతున్నాయి. లక్షల టన్నుల వస్తువులను ఒకటి నుంచి మరొకటి చేరవేస్తున్నాయి. గూడ్స్ రైళ్లతో పాటు, ప్యాసింజర్ రైళ్లు కూడా భారతీయ రైల్వేలకు చాలా ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయి. గూడ్స్ రైళ్లు, ప్యాసింజర్ రైళ్లతో పాటు, రైల్వేలు జారీ చేసే స్క్రాప్ టెండర్ల నుంచి రైల్వేలు ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నాయి. భారతీయ రైల్వేలు దేశంలో ఉపాధి వనరు. దేశంలో లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నది. ఇందులో రైల్వే ఉద్యోగులతో పాటు తయారీ రంగం, ప్లాట్‌ఫామ్‌లపై, రైల్వే స్టేషన్లలో పలువురు వ్యాపారాలు చేస్తుండగా.. మరికొందరు ఆహార పదార్థాలు, ఇతర వస్తువులు అమ్ముకుంటూ జీవనోపాధి పొందుతున్నారు.

# నిండా ముంచిన డేటింగ్ యాప్..

**- వ్యాపారవేత్తను బుట్టలో వేసుకున్న మహిళ.. రూ.6.5 కోట్ల మోసం!**



ఈ రోజుల్లో రకరకాల మోసాలు జరుగుతున్నాయి. ఆన్‌లైన్ యాప్స్ ద్వారా బురిడి కొట్టిస్తున్నారు. డేటింగ్ యాప్‌లో పరిచయం అయిన ఓ మహిళ ఓ వ్యక్తిని నిండా ముంచేసేలా చేసింది. ఏకంగా రూ.6.5 కోట్లకుపైగా మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాలు తెలుసుకుందాం.. నిండా ముంచిన డేటింగ్ యాప్.. వ్యాపారవేత్తను బుట్టలో వేసుకున్న మహిళ.. రూ.6.5 కోట్ల మోసం! ఈ రోజుల్లో చాలా మంది ప్రేమను వెతుక్కుంటూ డేటింగ్ యాప్‌ల వైపు మొగ్గు చూపుతున్నారు. కానీ వారు చెప్పినట్లుగా, "ప్రేమించడం అంత సులభం కాదు. దీనిని అర్థం చేసుకోలేక నిండా మునగాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పుడు కూడా అలాంటిదే జరుగుతోంది. నోయిడాకు చెందిన ఒక వ్యక్తి తీవ్ర నష్టాల్లో కూరుకుపోయాడు. అతను డేటింగ్ యాప్ కారణంగా కోట్ల రూపాయలు పోగొట్టుకున్నాడు.

**రూ.6.5 కోట్ల మోసం:**

మోసగాళ్ళు నోయిడా నివాసిని రూ.6.5 కోట్లు మోసం చేశారు. అతనికి ఒక డేటింగ్ యాప్ ద్వారా ఒక మహిళ పరిచయమైంది. ఆ మహిళ అతన్ని ఆన్‌లైన్ ట్రేడింగ్ యాప్‌లో పెట్టుబడి పెట్టమని ప్రలోభపెట్టి వలలో వేసింది. నోయిడాలోని సెక్టార్-36లో నివసిస్తున్న వ్యాపారవేత్త, ఢిల్లీకి చెందిన ఒక కంపెనీ యజమాని దల్జీత్ సింగ్ బుధవారం సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుభవం లేకపోయినా భారీ లాభాలు ఆర్జించవచ్చని చెప్పి ఆ మహిళ తనను ఆకర్షించిందని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. దల్జిత్ ఫిర్యాదు ప్రకారం.. డిసెంబర్ 2024లో అతనికి డేటింగ్ యాప్‌లో అనితా చౌహాన్ అనే మహిళ పరిచయం ఏర్పడింది. దీని తరువాత ఆ మహిళ అతన్ని ఒక ట్రేడింగ్ వెబ్‌సైట్‌లో పెట్టుబడి పెట్టమని ఒప్పించింది. రూ. 3.2 లక్షల ప్రారంభ పెట్టుబడితో దల్జీత్ రూ. 24,000 లాభం పొందాడు. ఇది అతని విశ్వాసాన్ని పెంచింది. దీని తరువాత అతను వివిధ బ్యాంకు ఖాతాలకు రూ. 6.52 కోట్లను బదిలీ చేశాడు. అంతేకాదు మరింత పెట్టుబడి కోసం రూ.2 కోట్ల రుణం తీసుకోవాలని ఒప్పించింది ఆ మహిళ. 30కి పైగా లావాదేవీలు, మొత్తం రూ.6.5 కోట్లు 25 వేర్వేరు ఖాతాలకు బదిలీ జరిగింది.

**ఇక్కడే సమస్య మొదలైంది:**

అతను %ాజూతీమ్ఖునవీఖు, ాజూజూతీవఎనవఇ.ఎఎ% ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌ల నుండి తన డబ్బును ఉపసంహరించుకోవడానికి ప్రయత్నించినప్పుడు సమస్య ప్రారంభమైంది. ఆ ప్లాట్‌ఫామ్ 30 శాతం సెక్యూరిటీ ఫీజు, అదనంగా రూ. 61 లక్షల ఎక్స్ఛేంజ్ సర్వీస్ ఫీజు డిమాండ్ చేసినప్పుడు దల్జీత్‌కు అనుమానం వచ్చింది. ఇప్పుడు అతను పోలీసులను సంప్రదించి అన్ని లావాదేవీల వివరాలను, నిందితురాలు సంప్రదింపు వివరాలను పోలీసులకు ఇచ్చాడు.


**పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది:**

ఈ కేసును అన్ని కోణాల నుండి దర్యాప్తు జరుపుతున్నట్లు డీసీపీ సైబర్ క్రైమ్ ప్రీతి యాదవ్ తెలిపారు. మోసగాళ్ళు దొంగిలించిన డబ్బును ఏయే ఖాతాలకు బదిలీ చేశారో ఆరా తీస్తున్నట్లు చెప్పారు. లావాదేవీలను ట్రాక్ చేయడానికి సంబంధిత బ్యాంకుల నుండి అధికారులు సమాచారాన్ని అభ్యర్థించారు.

## విశ్వావసు నామ సంవత్సరంలో

# అన్నింటా విజయాలే వరించాలి

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్
- రాజగృహలో సర్వమతస్తులతో ఉగాది వేడుకలు



**మంథని టౌన్ మార్చి 30 (నినాదం న్యూస్):** విశ్వావసు నామ నూతన తెలుగు సంవత్సరంలో ప్రజలందరికి అన్నింటా విజయాలే వరించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆకాంక్షించారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం మంథని పట్టణంలోని రాజగృహాలో హిందు, ముస్లిం, క్రైస్తవ సోదరులతో ఉగాది వేడుకలను జరుపుకున్నారు. పుట్ట మధూకర్ ,పుట్ట శైలజ షడ్రుచుల ఉగాది పచ్చడిని అందరికి అందజేశారు.ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఉగాది షడ్రుచుల పచ్చడి మాదిరిగా అన్ని కులాలు, మతాల ప్రజలు కలిసిమెలసి జీవిస్తూ కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని ఆయన కోరారు. మంథనినియోజకవర్గంలోని ప్రజలందరికీ మంచి జరగాలని ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో, పాడిపంటలతో ,సుఖ సంతోషాలతో సంతోషంగా ఉండాలని దేవుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని రైతులకు సరిపడా సాగునీరు అంది పంటలు సంవృద్ధిగా పండేలా భగవంతుడి సాకారం అందాలన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ముస్లిం సోదరులు రంజాన్ పండుగను

# శాంతియుతంగా జరుపుకోవాలి

### -డివి శ్రీనివాస రావు, జిల్లా ఎస్పీ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 30 (నినాదం న్యూస్):** రంజాన్ పండుగ సందర్భంగా కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ ఆదివారం ఎస్పీ కార్యాలయం నుండి విడుదల చేసిన ఒక ప్రకటన ద్వారా జిల్లాలోని ముస్లిం సోదరి, సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని ఈద్గలు, మసీద్ ల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుందని, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్థామని తెలిపారు. ప్రధాన చౌరస్తాలో పోలీసు పికెట్స్ ఏర్పాటు చేశామని ప్రజలందరు సోదర భావంతో తమ పండగలు సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయినా ఫేస్బుక్, వాట్సప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ మొదలగు వాటిలో ఒకరిని కించపరిచే విధంగా పోస్టులు చేయరాదని ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా పోస్టులు పెట్టరాదని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియా పై పోలీసు వారి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా అనుచిత పోస్టులు పెడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. సమాజంలో శాంతి స్థాపన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని శాంతి భద్రతలు పరిరక్షించడంలో పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ఉగాది వేడుకలు



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 30(నినాదం న్యూస్):** జిల్లాలో ఉగాది పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉగాది పండుగ పురస్కరించుకొని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కుమార్ దీపక్, డిఎఫ్ ఓ ఆశీస్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## కొత్త ఆశలతో తెలుగు సంవత్సరాదికి స్వాగతం

### - పంచాంగ శ్రవణాలతో ఘనంగా ఉగాది వేడుకలు


### - నాగర్లు దున్ని సాగుబడిలో అన్నదాతలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** ఉగాది అంటే ముఖ్యంగా తెలుగు వాళ్లకు కొత్త సంవత్సరం ప్రారంభంగా బావిస్తారు. చైత్రమాసంలో శుద్ధ పాడ్యమిన ఉగాది జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. కొత్త యుగం ఆరంభమనే సంకేతానిచ్చే ఉగాది పండుగకు స్వాగతంపలుకుతూ ఘనంగా జరుపుకున్నారను. ఈ సందర్భంగా ప్రజలు తమ ఇంటిని అలంకరించి మామిడి ఆకులతో తోరణాలు కట్టి ఉగాది పచ్చడి తయారు చేసి ఆరు రుచులను సమన్వయంతో సేవిస్తారు. ఇది జీవితంలోని వివిధ అనుభవాలను స్వీకరించడానికి సంకేతంగా బావస్తారు. అలాగే సాయంత్రం వేళలో పంచాంగ శ్రవణం, దేవాలయ దర్శనం, కొత్త పనులు ప్రారంభించడం ఉగాది పండుగ విశిష్టతలుగా చెప్పచ్చు. ఆదివారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ఆయా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం వేళలో ఆలయాల ఆవరణలో అర్చకులు, వేద పండితులు పంచాగ శ్రవణాలను వినిపించారు. తెలుగు సంవత్సరంలో తమ జాతకాలు ఎలా ఉంటాయని, భవిష్యత్‌లో జరిగే శుభ పరిణామాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో రైతులు దైవంగా బావించే ఎద్దులను శుభ్రంగా కడిగి పూజలు చేసి నాగర్లు దున్ని సాగుబడిని ప్రారంభించారు. ఇలా అన్ని వర్గాల ప్రజలు ఉగాది పండుగను అత్యంత భక్తిశ్రద్దలతో ఆనందోత్సహాలతో జరుపుకున్నారు.

## బుద్ధారంలో పండగ వేళ రెండు కుటుంబాల్లో విషాదం

### -మృతుల కుటుంబాలకు బీఆర్ఎస్వీ రాష్ట్ర నేత ఆర్థిక సాయం



**వనపర్తి ప్రతినిధి, మార్చి 30 (నినాదం న్యూస్) :** గోపాల్ పేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన ఏషమోని ఆంజనేయులు ఇటీవల మృతి చెందాడు. తన కొడుకు మరణాన్ని తట్టుకోలేక ఆంజనేయులు తండ్రి కోదండ రాములు ఆదివారం ఉదయం మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు యస్.శ్రావణ్ కుమార్ వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి భరోసానిచ్చారు. మానవతా దృక్పథంతో రూ.2 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి వడ్డె పసుపుల వల్లెమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు యస్.శ్రావణ్ కుమార్ వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి రూ.2వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పానుగంటి ఓంకార్, ఎండి.గౌస్, శేఖర్, బింగి సహదేవుడు, తోళ్ళ రవి, తోళ్ల మద్దిలేటి, శ్రీను, నందిమల్ల యాదయ్య, మాసయ్య, హనుమంతు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# సత్వర, నమ్మకమైన బ్యాంకింగ్ సేవలే తమ లక్ష్యం



**కరీంనగర్, మార్చి 29 (నినాదం న్యూస్):** సత్వర, నమ్మకమైన బ్యాంకింగ్ సేవలే తమ లక్ష్యమని గాయత్రి బ్యాంక్ సిఈఓ వనమాల శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఈవో వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో మరో 15 నూతన బ్రాంచీలను ఏర్పాటు చేయబోతున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నామని తెలిపారు. అందరి ఆదరాభిమానాలతో, 11-09-2000 రోజున జగిత్యాల కేంద్రంగా ప్రారంభించబడిన ది గాయత్రి కో ఆపరేటివ్ బ్యాంకు, నేటికి రూ.1779. 15 కోట్ల డిపాజిట్లు, రూ. 1339.55 కోట్ల ఋణనిలువ కలిగి రూ. 3118.70 కోట్ల వ్యాపారాన్ని సాధించి 7,88,304 మంది ఖతాదారుల మన్ననలతో, మల్టిస్టేట్ కో ఆపరేటివ్ బ్యాంకుగా, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 62 బ్రాంచీలతో సేవలందిస్తున్నామన్నారు.గత 24 సంవత్సరాలుగా, గాయత్రి బ్యాంకు సత్వర, నమ్మకమైన బ్యాంకింగ్ సేవలు అందించడమే లక్ష్యంగా, ప్రజల ఆదరాభిమానాలతో దినదినాభివృద్ధిచెందుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానానికి చేరుకోగలిగామన్నారు. ఈ ఆర్థికసంవత్సరంలో ఇప్పటి వరకు 26 నూతన బ్రాంచీలను ప్రారంభించుకొని, మరో 6 బ్రాంచీలను కలిగియున్న యాదగిరి లక్ష్మి నరసింహస్వామి బ్యాంకును విలీనం చేసుకోవడం ద్వారా మొత్తం 62 బ్రాంచీలను కలిగి ఉండగా మరో 4 బ్రాంచీలు ఎప్రిల్, మే మాసంలలో ప్రారంభించుటకు ఏర్పాట్లు చేస్తున్నామని, తద్వారా 66 బ్రాంచీలతో, సమగ్ర పర్యవేక్షణ కోసం 5 రీజియన్లుగా విభజించి వాటికి అనుభవం గల అధికారులను రీజియన్ మేనేజర్ లుగా నియమించడం జరిగిందన్నారు. రాబోవు ఆర్థిక సంవత్సరం అనగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను భారతీయ రిజర్వ్ బ్యాంకు వారు నూతనంగా మరో 15 బ్రాంచీలను ఏర్పాటుచేయుటకు అనుమతించడం జరిగిందని, ఈ 15 బ్రాంచీలను 2026 మొదటి అర్థవార్షికంలోగా ప్రారంభించుటకు మేనేజ్మెంట్ కృతనిశ్చయంతో ఉందని, తద్వారా రెండు తెలుగు రాష్ట్రాలలో కలిపి మొత్తం 81 బ్రాంచీలతో బ్యాంకింగ్ సేవలను అందించబోతున్నందుకు సంతోషిస్తున్నామన్నారు. ఈ బ్రాంచీల నెట్వర్క్ దక్షిణ భారతదేశంలోని కో-ఆపరేటివ్ బ్యాంకులలో అత్యధిక బ్రాంచీల నెట్వర్క్ మొదటి స్థానంలో నిలిచామని, 2025-26 ఆర్థిక సంవత్సరానికి అనుమతించబడిన నూతన బ్రాంచీల వివరాలు తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో కొడిమ్యాల, నిజామాబాద్ జిల్లాలో బోధన్, మోర్తాడ్, హన్మకొండ జిల్లా లోపరకాల, వరంగల్ జిల్లాలో నర్సంపేట్, ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి, మధిర, వైరా, నల్గొండ జిల్లాలో నల్గొండ, మిర్యాలగూడ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాలో మంగళగిరి, తెనాలి, పొన్నూరు, పల్నాడు జిల్లాలో సత్తెనపల్లి, పిడుగురాళ్ళమొత్తం 15 బ్రాంచీలలో 10 బ్రాంచీలు తెలంగాణాలో, 5 బ్రాంచీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలలో ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఈ 81 బ్రాంచీలను క్షేత్రస్థాయిలో సమన్వయం చేయడానికిగాను మరో రెండు రీజియన్లను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నామని, అలాగే సూక్ష్మ పర్యవేక్షణ కోసం హెడ్ ఆఫీస్ యందు అయిదు డిపార్ట్మెంట్లను ఏర్పాటుచేసుకొని, అనుభవం గల అధికారులను నియమించుకోవడం జరిగిందన్నారు. అలాగే ఎప్పటికప్పుడు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ రాష్ట్రంలోని సహకార అర్బన్ బ్యాంకింగ్ వ్యవస్థలోనే ప్రప్రథమంగా పూర్తిస్థాయిలో ఏఈపిఎస్, మొబైల్ బ్యాకింగ్, ఐఎంపిఎస్, యూపీఐ సేవలను, ఆర్టీజిఎస్ /నెఫ్ట్ , ఎటిఎం , ఏపీబిఎస్, సీటిఎస్, క్లియరింగ్ , ఏసిహెచ్,డెబిట్ , ఏసిహెచ్ క్రెడిట్ , ఈబీటీ , ఈసిఎస్, మైక్రో ఎటిఎం , సేవలను వినియోగ దారులకు అందిస్తున్నామన్నారు.2000 ఏడాదిలో ప్రారంబించబడిన గాయత్రి బ్యాంకు 2025 వ సంవత్సరంతో 25 సంవత్సరాలతో సిల్వర్ జూబ్లీ సంవత్సరాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని, ఈ సందర్భంగా 444 రోజులకు 8.80శాతం వడ్డీతో, సిల్వర్ జూబ్లీ ప్రత్యేక డిపాజిట్ పథకమును తేదీ: 17-09-2024 న ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఈ పథకం క్రింద రూ. 143 కోట్ల 78 లక్షల డిపాజిట్లను సేకరించడం జరిగిందన్నారు.అన్ని శాఖల క్రింద 338 బ్యాంకింగ్ కరస్పాండెంట్ లను నియమించి ఏఈపిఎస్, మైక్రో ఎటిఎం , ఐఎంపిఎస్ , వంటి సేవలను వినియోగదారుల చెంతకు అందిస్తున్నామని, అలాగే త్వరలో ఇంటర్నెట్ బ్యాంకింగ్, డైరెక్ట్ ఆర్.టి.జి.ఎస్ వంటి సేవలను ప్రారంబించబోతున్నామన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యమే అసలైన సంపద

- వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కుమార్



**మంథని టౌన్ మార్చి 30 (నినాదం న్యూస్) :** సంపూర్ణ ఆరోగ్యమే అసలైన సంపదఅని అందుకే మన పూర్వీకులు ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారని సంపూర్ణఆరోగ్యం నడకతోనే లభిస్తుందని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు. ఆదివారం తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రస్తుత దైనందిన జీవితంలో ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చూపిస్తూ అనేకమంది అనారోగ్యానికి లోనవుతున్నారని ఆరోగ్యంగా ఉంటేనే మనిషి జీవితం సజావుగా సాగుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకొని ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించా లని సూచించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి, బూరెలు సబ్యులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాకార్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాంపెల్లి రమేష్, గౌరవ అధ్యక్షులు రావికంటి మనోహర్, కొమురోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఇసంపల్లి కొమురయ్య, వేల్పుల గట్టయ్య, సహాయ కార్యదర్శులు కుక్కడపు రామ్మూర్తి, చిట్టిమెల్ల సంతోష్, కోశాధికారి చిలువేరి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంధం ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సహాయ కార్యదర్శి విష్ణు భక్తుల రఘు, తాటి సమ్మయ్య గౌడ్, క్రీడా కార్యదర్శి మూడెత్తుల సమ్మయ్య, సాంస్కృతిక కార్యదర్శి లక్కాకుల నాగరాజు, గౌరవ సలహాదారు కర్రు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్, ఎం ఎస్ రెడ్డి, మల్లారెడ్డి, జర్నలిస్ట్ లు పోతరాజు సమ్మయ్య, బర్ల సంపత్, దాసరి సదానందం తో పాటు ఓపెన్ జిమ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# విశ్వావసు నామ సంవత్సరంలో విజయాలే వరించాలి

### -మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**మంథని మార్చి 30(నినాదం న్యూస్):** శ్రీ విశ్వావసు నామ నూతన తెలుగు సంవత్సరంలో ప్రజలందరికి విజయాలే వరించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆకాంక్షించారు. ఉగాది పర్వదినం సందర్భంగా మంథని పట్టణంలోని రాజగృహాలో హిందు, ముస్లిం, క్రైస్తవ సోదరులతో ఉగాది వేడుకలను జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ దంపతులు షడ్రుచుల ఉగాది పచ్చడిని అందరికి అందజేశారు. ఆనంతరం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడుతూ ఉగాది షడ్రుచుల పచ్చడి మాదిరిగా అన్ని కులాలు, మతాల ప్రజలకు కలిసిమెలసి జీవిస్తూ కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని ఆయన కోరారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో మంథని నియోజకవర్గం ప్రజలందరికీ మంచే జరగాలని దేవుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

**ఆదివరహ స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే...**

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ క్షేత్రమైన శ్రీ ఆదివరహా స్వామి వారిని ఆదివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ గారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వెన్నెల శ్రావ్య - దినేష్ ఏర్పాటు చేసిన అన్నప్రసాదం వితరణ కార్యక్రమాన్ని పుట్ట మధూకర్ గారి చేతులమీదుగా ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, పాడిపంటలతో, సుఖసంతోషాలతో, సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ స్వామివారిని వేడుకున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పుట్ట మధూకర్ గారి వెంట మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రచ్చపల్లి గ్రామానికి బిఆర్ఎస్ చేసింది ఏమి లేదు




**మంథని మార్చి 30( నినాదం న్యూస్):** మంథని మండలం రచ్చపల్లి గ్రామానికి బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని గెజిట్ నోటిఫికేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిందని నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మంథని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ జనగామ నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాంపల్లి నాగరాజు లు మాట్లాడుతూ 2024 జూన్ లోనే కాంగ్రెస్ ప్రభుత్వం రచ్చపల్లి గ్రామపంచాయతీ తోపాటు రాష్ట్రంలోని వివిధ పంచాయతీలకు నోటిఫికేషన్ జారీ చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో చేసిన పనిని తాము చేసామంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలు చెప్పుకుంటూ సన్మానాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. 2020 సంవత్సరంలో పునరావాస కాలనీ లో ఇల్లు నిర్మించుకుంటే ఇప్పటివరకు ఇంటికి నెంబర్లు ఇవ్వకపోవడం బారాస ప్రభుత్వం వైఫల్యమే అని వారు వాపోయారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద సిరిసిల్ల రాజన్న జిల్లాలో అనంతగిరి గ్రామానికి పునరావాసం క్రింద ఒక్కొక్క ప్లాటుకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తే రచ్చపల్లి గ్రామంలో మాత్రం 242 గజాలు మాత్రమే ఇచ్చి ప్రజలకు అన్యాయం చేసింది బారాస ప్రభుత్వమేనని వారు ఆరోపించారు. ఇల్లు నిర్మించుకొని నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఇంటి నెంబర్ రాకపోవడంతో టాక్సీ చెల్లింపులు జరగక పంచాయతీ అభివృద్ధి కుంటుపడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రచ్చపల్లి గ్రామపంచాయతీ గత 40 సంవత్సరాలుగా కొనసాగుతుందని కేవలం పునరావాస కాలనీలో 77 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనిని బారాస చేసిందని పేర్కొనడం అధికారంలో లేనప్పటికీ తామే చేశామంటూ ప్రచారాలు చేసుకోవడం ప్రజలను మోసం చేయడమేనని వారు పేర్కొన్నారు. సల్వాల మల్లేష్, కనవేన రమేష్, సాదుల రాజేందర్, తిరుపతి, కనవేన మల్లయ్య, గుర్రాల రాములు, మల్యాల శంకర్, కొల్లూరి శ్రీనివాస్, వాంకుడోత్ సాయి, నామాని రాజు, ఉప్పుల శ్రీనివాస్, పంజాల మొగిలి, వాంకుడోత్ రాజు, దాసరి ప్రసాద్ లతోపాటు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా ఉగాది వేడుకలు




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 30(నినాదం న్యూస్):** జిల్లా కేంద్రంతో సహా వివిధ మండలాలలో ప్రజలు ఉగాది పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ఆలయాలకు వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. ఉగాది పచ్చడి చేసి ఆరగించారు. ఉగాది సందర్భంగా సిర్పూర్ (టీ) మండలంలోని టోంకిని సిద్ధి హనుమాన్ ఆలయంలో సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని స్వామి వారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సీసీ రోడ్డుకు కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా బెజ్జూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. బెజ్జూరు మండలంలోని ఎలకపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పూర్తయిన సిసి రోడ్డును గ్రామ పెద్దలు గిరెల్లి బాపుతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సిర్పూర్ భాజపా మండల అధ్యక్షురాలు లావణ్య, మాజీ ఎంపిపి మనోహర్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు మారుతి, మాజీ సర్పంచ్ గురుదాస్, బెజ్జూరు మండల భాజపా అధ్యక్షుడు జాడి తిరుపతి, మాజీ సర్పంచులు బిక్షపతి, రాకేష్, వశీవుల్లా ఖాన్ భాస్కరాజు, రాజారాం, దిగంబర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా చీరలు పంపిణీ చేసిన పోతరవేని క్రాంతి



**మంథని టౌన్ మార్చి 30 (నినాదం న్యూస్)** విశ్వావసు నామ తెలుగు నూతన సంవత్సరం అయిన ఉగాది పండుగ ను పురస్కరించు కొని బోయిన్ పేట కు చెందిన పోతరవేని క్రాంతి కుమార్ ఆదివారం బోయిన్ పేటలోని మహిళలను తమ ఇంటి ఆడబిడ్డలుగా భావించి దాదాపు 800 వందల చీరలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా బోయిన్ పేట కి చెందిన నాఆడబిడ్డ లందరికి ఈ నూతన సంవత్సరం రోజు నుండి ప్రతి ఇంట్లో మంచి జరగాలని ఈరోజు చీరలు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమానికి వచ్చిన వారందరూ క్రాంతి కుమార్ చేస్తున్న నిస్వార్థ సేవలను కొనియాడుతూ అందరూ ఆశీర్వదించి అభినందించారు.

## ఒగ్గు కళాకారుడికి ఉగాది పురస్కారం



**మంథని మార్చి 30(నినాదం న్యూస్):** మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుడు కావటి భూమయ్య యాదవ్ కు ఉగాది పురస్కారం లభించింది. ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా అఖిలభారత యాదవ మహాసభ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉగాది పురస్కారం అందించారు. ఒగ్గు కళాకారుడిగా విశిష్ట సేవలు అందించినందుకు గాను సాంస్కృతిక కళ రంగంలో ఉగాది పురస్కారం అందజేసినట్లు వారు పేర్కొన్నారు. కావటి భూమయ్యకు ఉగాది పురస్కారం రావడం పట్ల మంథని మండలంలో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## వడదెబ్బకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన



**మంథని టౌన్ మార్చి 30 (నినాదం న్యూస్):** ఎండాకాలంలో వచ్చే వడదెబ్బ ,వడగాలుల బారిన పడకుండా ఏప్రిల్ ,మే నెలలో ఎండ నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంథని 3 పల్లె దవఖా న ఏఎం వైద్య సిబ్బంది ఎం ఎల్ హెచ్ పి కృప, ఏ ఎన్ ఎం ఎస్ లలిత ,సుజాత శనివారం బోయినిపేటలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలో ఎటువంటి రక్షణ లేకుండా తిరిగితే వడదెబ్బ తగులుతుందని, శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే ఒక వ్యవస్థ సహజంగానే మన శరీరంలో ఉంటుందని ఈ వ్యవస్థ బలహీన పడినప్పుడు ఉష్ణోగ్రత అదుపుతప్పి వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంటుందని వీలైనంత వరకు ఎండలో బయటకు వెళ్ళకపోవడం చల్లని నీళ్లను తాగుతూ శరీరాన్ని సమతూలంగా ఉంచుకోవడం వంటి సాధారణ జాగ్రత్తలతో వడదెబ్బనుండి రక్షించు కోవచ్చు అని తెలిపారు.ప్రజలు తప్పనిసరిగా ప్రయా ణించాల్సి వస్తే ప్రొద్దున,సాయంత్రం ప్రయాణించాలని బయటకు వెళ్లే ముందు తలకు రుమాలు ,గొడుగు ఉపయోగించాలి నీళ్లు వెంట ఉంచుకోవాలి వేసవిలో ఓఆర్ఎస్ గాని ఉప్పు, చక్కెర కలిపినటు వంటి నిమ్మరసం తాగాలని సూచించారు. సొమ్మసిల్లిపోవడం, తలనొప్పి ,జ్వరం ,వేగంగా గుండె కొట్టుకోవడం లాంటి లక్షణాలు ఉన్నప్పుడు డాక్టర్ సలహా, సూచనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నక్కనాగేంద్ర-శంకర్, కాయితి సమ్మయ్య ,గుండా రాజు , ఆశ వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## ఉగాదిరోజు పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్‌కి..

# కిక్కిచ్చే న్యూస్..





శ్రీరామ నవమి కానుకగా రామ్‌చరణ్

# 'పెద్ది' గ్లింప్స్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం పెద్ది. ఈ సినిమాకు 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తుండగా.. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. బాలీవుడ్ నటుడు 'మీర్జాపూర్' వెబ్ సిరీస్‌లో మున్నాభాయ్యగా నటించిన దివ్యేందు శర్మ ఇందులో విలన్ పాత్రలో నటిస్తున్నాడు. ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా మరో సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ నుంచి తాజాగా ఫస్ట్ గ్లింప్స్ అప్‌డేట్‌ను పంచుకుంది. శ్రీరామ నవమి కానుకగా.. పెద్ది ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేయబోతున్నట్లు దర్శకుడు బుచ్చిబాబు ఎక్స్ వేదికగా ప్రకటించాడు. ఉత్తరాంధ్ర స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. మైత్రీమూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో, వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ పాన్‌ఇండియా ప్రాజెక్ట్‌లో కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందించబోతున్నాడు.




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌ని వెండితెర మీద చూడక చాలా రోజులు అవుతుంది. రాజకీయాలలోకి వచ్చాక పవన్ అసలు సినిమాలపై దృష్టి పెట్టడం లేదు.ఇక డిప్యూటీ సీఎం అయ్యాక ఇతర కార్యక్రమాలతో చాలా బిజీగా ఉంటున్నారు పవన్. దీంతో తాను కమిటైన సినిమాలు పూర్తి చేసేందుకు సమయం కుదరడం లేదు. పవన్ నటించి హరిహర వీరమల్లు చిత్రం ఈ నెలలో విడుదల కావల్సి ఉండగా, కొన్ని కారణాల వలన వాయిదా పడింది. మేలో రిలీజ్ అవుతుందని అన్నారు. అయితే ఉగాది రోజు పవన్ కళ్యాణ్‌కి సంబంధించి ప్రత్యేక పోస్టర్ విడుదల చేస్తూ మే 9న హరి హర వీరమల్లు రిలీజ్ కాబోతుందని కన్‌ఫాం చేశారు. దీంతో పవన్ ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పవన్‌కల్యాణ్ కెరీర్‌లో తొలి ఫోక్‌లర్ మూవీ 'హరిహర వీరమల్లు' కాగా,ఈ చిత్రంలో పవన్ రాబిన్‌హుడ్ తరహా పాత్ర పోషిస్తున్నారు. ఉన్నవాళ్లను కొట్టి.. లేనివాళ్లకు పెట్టే ధీరోదాత్తుడిగా ఇందులో పవన్‌కల్యాణ్ కనిపించి అలరించనున్నారు. రెండు భాగాలుగా రూపొందుతోన్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లోని కొంత భాగాన్ని క్రిష్ జాగర్లమూడి తెరకెక్కించగా, మిగతా భాగానికి దర్శకుడు జ్యోతికృష్ణ. ఏళ్ల తరబడి చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్రం ఎప్పుడెప్పుడు పూర్తవుతుందా? ఎప్పుడు విడుదల అవుతుందా? అని పవన్ అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. నిజానికి ఈ సినిమా ఈ నెల 28నే విడుదల కావాలి. కానీ షూటింగ్ ఆలస్యం వల్ల రిలీజ్ డేట్‌ని మే 9కి వాయిదా వేశారు. ప్రస్తుతం మూవీ చివరి షెడ్యూల్ ఖమ్మంలో ప్రారంభమైనట్టు చిత్రవర్గాలు చెబుతున్నాయి. అయితే.. ఈ షూటింగ్‌లో పవన్ పాల్గొంటారా లేదా అనేది తెలియాల్సివుంది. ఈ షెడ్యూల్‌తోనే షూటింగ్ పూర్తి కానుందని, ఆ తర్వాత పోస్ట్‌ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసి మేలో మూవీని రిలీజ్ చేయనున్నట్టు తెలుస్తుంది. ఇక నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో బాబీడియోల్, నోరా ఫతేహి, అనసూయ భరద్వాజ్ ఇతర పాత్రధారులు. 17వ శతాబ్దంలో మొఘల్ సామ్రాజ్యపు బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీ తెరకెక్కుతోంది.

# రౌడీతో జోడీగా..

'మహానటి' సినిమాతో జాతీయ ఉత్తమనటిగా అవతరించింది కీర్తి సురేశ్. తను ఎన్ని భాషల్లో నటించినా.. ఆమె కెరీర్‌కి మేలి మలుపు మాత్రం తెలుగు సినిమానే . 'దసరా' తర్వాత తెలుగులో ఆమె హీరోయిన్‌గా నటించలేదు. రెండేళ్ల విరామం తర్వాత మళ్లీ తెలుగు సినిమాలకు వరుసపెట్టి సైన్ చేస్తున్నారు కీర్తి సురేశ్. 'బలగం'ఫేం వేణు యెల్దండి దర్శకత్వంలో దిల్‌రాజు నిర్మించనున్న 'ఎల్లమ్మ' సినిమాలో కథానాయికగా ముందు సాయిపల్లవిని అనుకున్నారు. కానీ డేట్స్ అడ్జెస్ట్ కాకపోవడంతో సాయిపల్లవి 'ఎల్లమ్మ'కు ఓకే చెప్పలేకపోయింది. దాంతో ఈ ప్రెస్టేజియస్ ప్రాజెక్ట్‌లోకి కీర్తి సురేశ్ ఎంటరయ్యారన్న వార్త ప్రస్తుతం విస్తృతంగా వినిపిస్తున్నది. దీనితోపాటు మరో ప్రతిష్టాత్మక చిత్రంలో కూడా కీర్తి కథానాయికగా ఎంపికైందట. అది కూడా దిల్‌రాజు నిర్మిస్తున్న సినిమానే కావడం విశేషం. అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ హీరోగా 'రాజావారు రాణీవారు'ఫేం రవికిరణ్ కోలా ఈ సినిమా తెరకెక్కించనున్నారు. సినిమా పేరు 'రౌడీ జనార్ధన్'. ఏదేమైనా.. పెళ్లయ్యాక తెలుగు తెరకి దూరమైన కీర్తి.. మళ్లీ నిదానంగా టాలీవుడ్‌కి చేరువ కానున్నదన్నమాట.

# రిస్క్‌చేసి బాక్సాఫీస్ బరిలో..

ప్రతి ఏడాది ఐపీఎల్ క్రికెట్ ప్రేమికులకి ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం. ప్రతి రోజు కూడా ఏదో ఒక మ్యాచ్ జరుగుతూనే ఉంటుంది. కొన్ని మ్యాచ్‌లపై అయితే ప్రత్యేక దృష్టి ఉంటుంది. మూడు నెలల పాటు జరగనున్న ఈ ఐపీఎల్ మంచి మజా అందిస్తునడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఐపీఎల్ సీజన్ ప్రారంభం అయినప్పటి నుంచి బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్‌లో సినిమాల రిలీజ్ కాస్త తక్కువగానే ఉంటాయి. ఎందుకంటే ఆ సమయంలో చాలా మంది క్రికెట్ చూసేందుకే ఎక్కువగా ఆసక్తి చూపుతుంటారు. రిస్క్ చేసి తమ సినిమాలని రిలీజ్ చేస్తే లేని పోని సమస్యలు వస్తాయని కాస్త ఆలోచిస్తుంటారు. కాని ఇప్పుడు ముగ్గురు బాలీవుడ్ హీరోలు ఐపీఎల్‌కి ధీటుగా తమ మూవీస్‌ని రిలీజ్ చేసేందుకు సిద్ధమయ్యారు. రంజాన్ సందర్భంగా సల్మాన్ ఖాన్ తన 'సికందర్' సినిమాను విడుదల చేయబోతున్నాడు. మార్చి 30వ తారీకున విడుదల



కాబోతున్న ఈ సినిమాకు తమిళ్ దర్శకుడు మురుగదాస్ దర్శకత్వం వహించాడు. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. కాకపోతే ఐపీఎల్ నడుస్తున్న సమయంలో మూవీని తీసుకు రావడం అనేది కచ్చితంగా పెద్ద రిస్క్ అనే అభిప్రాయం కొందరిలో వ్యక్తం అవుతుంది. ఇక సల్మాన్ మాత్రమే కాకుండా అక్షయ్ కుమార్, సన్నీ డియోల్ సైతం ఐపీఎల్‌ను ఢీ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. అక్షయ్ కుమార్ హీరోగా నటించిన కేసరి చాప్టర్ 2 సినిమాను ఏప్రిల్ 18న విడుదల చేయబోతున్నారు. సూపర్ హిట్ కేసరి ప్రాంచైజీలో రాబోతున్న ఈ సినిమాకి పాజిటివ్ బజ్ అయితే ఉంది కాని ఈ మూవీ ఐపీఎల్‌తో పోటీ పడుతుందా అనే సందేహం అందరిలో ఉంది. జలియన్ వాలాబాగ్ నేపథ్యంలో రూపొందిన సినిమా అని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ మూవీపై అంచనాలు పెరిగాయి. ఇక గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ సన్నీ డియోల్ హీరోగా జాట్ సినిమా రూపొందింది. ఈ సినిమాను ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఆ సినిమాకి సైతం ఐపీఎల్ రిస్క్ ఫ్యాక్టర్ ఉందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సౌత్ భాషల్లోనూ కొన్ని క్రేజీ సినిమాలు ఐపీఎల్ సీజన్‌లో రానున్నాయి. వాటిపై కూడా ఐపీఎల్ ప్రభావం ఉండే అవకాశాలు ఉన్నాయి. మరి వాటిని ఎలా తట్టుకుంటారో చూడాలి.

# చిరంజీవి- అనిల్ రావిపూడి మూవీ షురూ




అగ్ర కథానాయకుడు చిరంజీవి కొత్త సినిమాను షురూ చేశాడు. ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడితో తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాడు. మెగా157 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం ఉదయం పూజా కార్యక్రమాలతో ఆ చిత్రం ప్రారంభమైంది. కథనాయకుడు విక్టరీ వెంకటేశ్ క్లాప్‌ను ఇవ్వగా.. రాఘవేంద్రరావు దర్శకత్వం వహించాడు. ఇక ఈ వేడుకలో నిర్మాతలు అశ్వనీదత్, అల్లు అరవింద్, దగ్గుబాటి సురేశ్‌బాబు, దిల్ రాజు, నాగవంశీ, దర్శకులు వశిష్ఠ, వంశీ పైడిపల్లి, శివ నిర్వాణ, బాబీ, శ్రీకాంత్ ఓదెల, రచయిత విజయేంద్ర ప్రసాద్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా ఈ సినిమాను నిర్మింస్తుండగా.. చిరంజీవి ఈ చిత్రంలో తన నిజ పేరైన శంకర్ వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నారు. భీమ్స్ సంగీతం అందించబోతున్నాడు.

## కామాక్షి భాస్కర్ల

# చాలాబిజీ..



పొలిమేర ప్రాంఛైజీతో నటిగా సూపర్ క్రేజ్ సంపాదించుకుంది హైదరాబాదీ భామ కామాక్షి భాస్కర్ల. విరూపాక్ష, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఓం భీమ్ బుష్ సినిమాలతో మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న ఈ బ్యూటీ.. 'సైతాన్' వెబ్‌సిరీస్‌లో బోల్డ్ యాక్టింగ్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. గ్లామరస్ పాత్రలతోపాటు నటనకు ఆస్కారమున్న రోల్స్ చేసేందుకు రెడీ అంటోన్న ఈ భామ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంది. ఈ బ్యూటీ ఖాతాలో మూడు సినిమాలున్నాయి. వీటిలో ఒకటి అల్లరి నరేశ్‌తో కలిసి 12A రైల్వే కాలనీ సినిమాలో నటిస్తోంది. ఈ మూవీ హార్రర్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోంది.కాగా నవీన్ చంద్రతో కూడా సినిమా చేస్తుండగా.. ఇటీవలే సినిమా పూర్తయింది. కాగా ఈ బ్యూటీ మరోసారి ప్రేక్షకులను థ్రిల్ కలిగించే పొలిమేర మూడో పార్ట్‌లో కూడా నటిస్తోంది. ఈ మూవీ త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది. ఒకేసారి వరుస సినిమాలకు షూటింగ్ చేయడం కష్టమైనప్పటికీ, ఆ పని పట్ల ఉన్న మక్కువే నన్ను ముందుకు నడిపిస్తుంది. ఎందుకంటే సినిమా సెట్స్‌లో సమయం గడపడం ఎవరికి ఇష్టం ఉండదు.. అంటూ చెప్పుకొచ్చింది కామాక్షి భాస్కర్ల. నేను మూడు సినిమాల్లో నటిస్తున్నా.. మూడు కూడా విభిన్న పాత్రలే. చాలెంజింగ్‌గా అనిపించే పాత్రలను ఎంచుకోవడం, కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి నటించే పాత్రలనే సెలెక్ట్ చేసుకుంటూ వస్తున్నా. ప్రతీ పాత్ర ఒక కొత్త ప్రయాణం.. అని నేను నమ్ముతానంటూ చెప్పుకొచ్చింది కామాక్షి భాస్కర్ల.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741